# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా


RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 150 | గురువారం 29-05 -2025 | పేజీలు : 12 | వెల - 3

# రాష్ట్రంలో మరో కొవిడ్ కేసు

ఏలూరు జిల్లాలో మరొకరికి కరోనా సోకింది. దీంతో ఈ జిల్లాలో బాధితుల సంఖ్య మూడుకి చేరింది. మరొకరికి అనుమానంతో చికిత్స చేస్తున్నా నిర్ధారణ కావాల్సి ఉంది. ముసునూరు మండలం ఎల్లాపురం గ్రామానికి చెందిన వ్యక్తి(52) కొవిడ్ లక్షణాలతో ప్రభుత్వాసుపత్రికి వచ్చారు. పరీక్షలో పాజిటివ్ అని తేలింది.



టిడిపి జాతీయ అధ్యక్షుడిగా నారా చంద్రబాబు నాయుడు ఏకగ్రీవ ఎన్నిక


## 30 ఏళ్ల నుండి టిడిపి అధ్యక్షుడిగా చంద్రబాబు నాయుడు 12వసారి టిడిపి అధినేతగా మహానాడులో ఎన్నుకున్నారు టిడిపి జాతీయ పార్టీ అధ్యక్షుడిగా చంద్రబాబుతో వర్ల రామయ్య ప్రమాణ చేయించారు

కడప చీఫ్ బ్యూరో మే 28 పల్లె వెలుగు

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు టిడిపి నాయకులు అంతా ఆయన్ను ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. 30 ఏళ్ల నుంచి అధ్యక్షుడిగా చంద్రబాబు నాయుడు ఉన్నారు. 1995లో చంద్రబాబు నాయుడు తొలిసారి తెలుగుదేశం పార్టీ పగ్గాలు చేపట్టారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఆయన ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నికవుతున్నారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి టిడిపి అధ్యక్షుని ఎన్నుకుంటారు ఇందులో భాగంగా మహానాడులో చంద్రబాబును మరోసారి పార్టీ జాతీయ అధ్యక్షుడిగా పార్టీ నాయకులు ఎన్నుకున్నారు. మహానాడు రెండో రోజున పార్టీ అధ్యక్ష పదవికి సంబంధించి చంద్రబాబు నాయుడు నామినేషన్లను పలువురు నేతలు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలకు పార్టీ నేతనంత మద్దతు తెలిపారు.



# చంద్రబాబు అనే నేను





# చరిత్ర సృష్టించేలా యోగా డే

- 26 జిల్లాల్లో 26 థీమ్‌లతో నిర్వహిస్తాం
- యోగాంధ్ర తీర్మానంపై చంద్రబాబు
- రాష్ట్రవ్యాప్తంగా లక్ష ప్రదేశాల్లో కార్యక్రమాలు
- 2 కోట్ల మందికిపైగా భాగస్వామ్యం లక్ష్యం
- గ్రామ స్థాయి వరకు కమిటీల ఏర్పాటు

రాష్ట్రాన్ని యోగాంధ్రగా మార్చాల్సిన బాధ్యత అందరిపై ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. మహానాడు రెండో రోజున యోగాంధ్ర తీర్మానంపై ఆయన మాట్లాడారు. 'రోజువారీ పనుల కారణంగా ప్రతి ఒక్కరూ ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. గత ఐదేళ్లు రాష్ట్ర ప్రజలంతా అనునిత్యం భయం, ఒత్తిడిలో ఉన్నారు. ఎవరిపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తారో తెలియక ఇబ్బందులు పడ్డాం. యోగాను ప్రతి ఒక్కరూ సాధన చేయాలి.

# టీడీపీ మహానాడుపై జగన్ కామెంట్స్

మహానాడు పెద్ద డ్రామా, చంద్రబాబు ఫోటోలకు ఫోజులు ఇస్తున్నారు: వైఎస్ జగన్

కడపలో మహానాడు నిర్వహించడం, తనను తిట్టడం హీరోయిజం కాదన్న జగన్

హీరోయిజం అంటే ఎన్నికల హామీలను నెరవేర్చడం, అది చంద్రబాబు వల్ల కాదన్న జగన్





## టీడీపీ జెండాలు ఫ్లెక్సీల తొలగింపు..

పోలీసుల అదుపులో పులివెందుల మున్సిపల్ చైర్మన్ వైస్‌చైర్మన్ సహా మరో 11 మంది కూడా..

# డబ్బులిస్తే.. సిఫారసు!



- బదిలీల నుంచి తప్పించుకునేందుకు కొందరు ఉద్యోగుల యత్నం
- అసోసియేషన్ నుంచే నకిలీ లేఖలు
- ఏళ్లతరబడిగా ఒకేచోట పాతుకుపోయేందుకు కుయుక్తులు
- వైద్యఆరోగ్యశాఖలోనే అత్యధికం
- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు సన్నద్ధం

బదిలీల ప్రక్రియవేళ.. కొంతమంది ఉద్యోగులు అక్రమాలకు తెర తీస్తున్నారు. సిఫారసు లేఖలతో బదిలీల నుంచి తప్పించుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నారు. జూన్ 2వ తేదీలోగా బదిలీల ప్రకియ ముగించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అయితే కొంతమంది ఉద్యోగులు.. ఏళ్లతరబడిగా ఒకే ప్రాంతంలో పాతుకుపోయిన వారికి బదిలీల అంశం కాస్త ఇబ్బందికరంగా

# టీడీపీ మహానాడుపై జగన్ కామెంట్స్

మహానాడు ఒక పెద్ద డ్రామా అని, చంద్రబాబు నాయుడు ఫోటోలకు ఫోజులిస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అంటే తెలుగు డ్రామాల పార్టీ అని ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ పథకాలు ఏమయ్యాయని ప్రజలు అడుగుతున్నారని, రాష్ట్రంలో ఏ ఇంటికైనా ఆ పార్టీ నేతలు వెళ్లి తాము ఈ పని చేశామని ధైర్యంగా చెప్పుకోగలరా అని జగన్ ప్రశ్నించారు. తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన పార్టీ స్థానిక సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. కడపలో మహానాడు నిర్వహించడం హీరోయిజం కాదని, తనను తిట్టడం అంతకన్నా హీరోయిజం కాదని అన్నారు. హీరోయిజం అంటే ఇచ్చిన హామీలను నెరవేర్చడమేనని, వాటిని చంద్రబాబు నెరవేర్చలేదని విమర్శించారు. సూపర్ సిక్స్, సెవెన్ పథకాలను గాలికి వదిలివేశారని, 143 హామీలను పూర్తిగా పక్కన పెట్టారని విమర్శించారు. ఉచిత బస్సు ప్రయాణం కోసం మహిళలు ఎదురుచూస్తున్నారని అన్నారు. గ్యాస్ సిలెండర్లను సరిగా ఇవ్వలేకపోతున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువులు అటకెక్కాయని, సీబీఎస్ఈ, టోఫెల్, నాడు-నేడు, పిల్లల ట్యాబ్‌లు అన్నీ ఆగిపోయాయని మండిపడ్డారు. తమ హయాంలో ప్రతి మూడు నెలలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వగా, ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన సరిగ్గా లేవని, చదివించుకోలేక పిల్లలను పనులకు పంపే పరిస్థితులున్నాయని తెలిపారు. అమ్మఒడి పథకానికి మంగళం పాడారని అన్నారు. ఆరోగ్యశ్రీని పూర్తిగా నిర్వీర్యం చేశారని, రోగులకు ఆరోగ్యశ్రీ అందని పరిస్థితి నెలకొందని విమర్శించారు. ధాన్యానికి కనీస మద్దతు ధర లేదని, రైతుల బతుకులు దళారుల పాలయ్యాయని దుయ్యబట్టారు. వైఎస్సార్సీపీ హయాంలో తాము రూ.2.73 కోట్లు డీబీటీ చేశామని, ఇప్పుడు చంద్రబాబు ఎందుకు చేయలేకపోతున్నారని జగన్ ప్రశ్నించారు.

# చంద్రబాబు అనే నేను



దీంతో చంద్రబాబు నాయుడు టిడిపి జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చంద్రబాబును జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల కమిటీ చైర్మన్ వర్ల రామయ్య మహానాడు వేదికపై ప్రకటించారు. చంద్రబాబు నాయుడు పార్టీ పగ్గాలు చేపట్టాక కడపతో కలుపుకొని ఇప్పటివరకు 25 మహానాడు నిర్వహించారు. కరోనా నేపథ్యంలో రెండేళ్లు జూమ్ ద్వారా మహానాడు నిర్వహించారు. ఇకపోతే ప్రతి రెండేళ్లకు ఒకసారి పార్టీ అధినేతగా చంద్రబాబును 12వసారి టిడిపి అధినేతగా మహానాడు ఎన్నుకుంది జాతీయ పార్టీ అధ్యక్షుడిగా చంద్రబాబుతో వర్ల రామయ్య ప్రమాణం చేయించారు.



# డబ్బులిస్తే.. సిఫారసు!

మారింది. ఉపాధ్యాయుల బదిలీ మాదిరి.. ఇతర ఉద్యోగులకు కూడా 'జనరల్ అడ్మినిస్ట్రేషన్' డిపార్ట్‌మెంట్ కొన్ని నిబంధనలను జారీచేసింది. ప్రతీ ప్రభుత్వ శాఖ జిల్లాల వారీగా సిబ్బంది బదిలీ అంశాలకు సంబంధించి ఎటువంటి నియమాలు పాటించాలన్నదీ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఉద్యోగ సంఘాల్లో ఆఫీస్ బేరర్స్‌కి కొన్ని మినహాయింపులు ఇచ్చింది. కానీ, యూనియన్లలో కీలక స్థానాల్లో ఉంటున్నవారు.. సభ్యత్వం.. వారి ఎన్నిక.. ఇతరత్రా వివరాలను స్పష్టంగా కలెక్టర్‌కు సమర్పించాలి. ఈ రీతిన జిల్లా వైద్యఆరోగ్యశాఖ, రెవెన్యూ, పంచాయతీరాజ్, ట్రెజరీ.. అన్ని ప్రభుత్వ శాఖల్లో బదిలీల సందడి మొదలైంది.

**పాత తేదీలతో సిఫారసు లేఖలు** ఏళ్ల తరబడి ఒకేచోట విధులు నిర్వహిస్తున్న కొంతమంది ఉద్యోగులు ఈ బదిలీల్లోనూ కదలకుండా ఉండేందుకు, లేదా అదే ప్రాంతంలో కొనసాగేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. గతేడాది అక్టోబర్‌తో కాలపరిమితి ముగిసినా.. జిల్లా యూనియన్‌కు ఎన్నిక నిర్వహించలేదు. కొత్త కార్యవర్గం లేదు. కానీ.. ఉద్యోగుల బదిలీల సందడి ఆరంభం కావడంతో.. ఆ యూనియన్‌కు మొన్నటివరకు ప్రాతినిధ్యం వహించిన.. ఓ రిటైర్డ్ ఉద్యోగి అన్నీతానై చక్రం తిప్పేస్తున్నారు. పాత తేదీలతో యూనియన్ తరపున సిఫారసు లేఖలు ఇచ్చేస్తున్నారు. ఫలానా సంవత్సరం నుంచి యూనియన్‌లో కొనసాగుతూ.. ఫలానా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారంటూ.. సిఫారసు లేఖలో పేర్కొన్నారు. తద్వారా ఆ ఉద్యోగికి బదిలీ నుంచి మరో మూడేళ్లు మినహాయింపు కలిగేలా లేఖలు ఇచ్చేశారు. ఈ లేఖలు.. అదే యూనియన్‌లో ఇతర ఉద్యోగులకు చిక్కాయి. ఎన్నిక జరపకపోగా.. కాలం చెల్లిన యూనియన్‌లో పాత తేదీలతో ఓ రిటైర్డ్ ఉద్యోగి ముడుపులు తీసుకుంటూ ఆఫీస్ బేరర్‌లుగా సిఫారసు లేఖలు ఇస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలో ఉద్యోగ సంఘాల పరిధిలో14 తాలూకాలు ఉండగా.. వీటన్నింటిలో భారీగా డబ్బులు వసూలు చేసి వారికి లేఖలు ఇచ్చేశారు. ఓ మహిళా ఉద్యోగి 13 ఏళ్ల నుంచి ఒకే స్థానంలో కొనసాగుతుండగా.. ఆమెను ఆఫీస్ బేరర్ కింద పరిగణించి.. యూనియన్ ద్వారా ప్రాధాన్యమిచ్చి బదిలీ చేయవద్దని లేఖ సిద్ధం చేశారు. ఈ విషయం ఇటీవల వెలుగులోకి వచ్చింది. మిగిలిన ఉద్యోగులు, ఇప్పటికే సంఘ పూర్వప్రతినిధులపై మండిపడుతున్న సిబ్బంది.. ఆధారాలతో బదిలీల ప్రక్రియలో తెరవెనుక జరుగుతున్న తతంగంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతానికి వైద్యఆరోగ్యశాఖ పరిధిలో ఎక్కువ మంది ఇటువంటి సిఫారసులు యూనియన్ నుంచి పొందినట్లు విశ్వసనీయ సమాచారం.

**కలెక్టర్ ద ృష్టి సారిస్తేనే..** ఈసారి ఉద్యోగ సంఘాల నుంచి అందే లేఖలు కలెక్టర్‌కు ఇవ్వాల్సి ఉన్నాయి. జిల్లావైద్య ఆరోగ్యశాఖతోపాటు.. ఇతర ఉద్యోగుల బదిలీలకు సంబంధించి ప్రత్యేకంగా యూనియన్ల బేరర్లుగా మినహాయింపు ఇవ్వాలనే లేఖలపై కలెక్టర్ మరింత ద ృష్టి సారించాలని కొంతమంది ఉద్యోగులు కోరుతున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేసేవారు.. అలాగే ఇతర ప్రాంతాల నుంచి పదోన్నతిపై వచ్చినవారికి, యూనియన్‌లో లేకపోయినా.. పాత తేదీలతో సిఫారసు లేఖలు సంపాదించడం వల్ల.. అర్హులైన ఉద్యోగులు బదిలీ విషయంలో అన్యాయానికి గురువుతున్నారని కొందరు వాపోతున్నారు. రెండేళ్ల కిందట వైద్యఆరోగ్యశాఖకు సంబంధించి బదిలీ అంశంలో ఇటువంటి లేఖలే సిద్ధమయ్యాయి. ఇప్పుడు కూడా బదిలీ అంశం పారదర్శకంగా జరగాలంటే మొత్తం శాఖల వారీగా సిఫారసు లేఖలను కలెక్టర్ పరిశీలించాలని, అక్రమాలకు పాల్పడినవారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# చరిత్ర స ృష్టించేలా యోగా డే

దీంతో శక్తి, ఏకాగ్రత పెరుగుతుంది. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిద్దామని ప్రధాని మోదీ కోరారు. మీ అందరిపై నమ్మకంతో చరిత్ర స ృష్టించేలా యోగాడే నిర్వహిస్తామని ఆయనకు మాట ఇచ్చా. యోగా డేని ఘనంగా నిర్వహించి ఏపీని ప్రపంచ పటంలో నిలబెడదాం. యోగా దినోత్సవాన్ని ఆర్కే బీచ్ నుంచి భీమిలి బీచ్ వరకు 5 లక్షల మందితో నిర్వహించబోతున్నాం. ఇలా ఒకే చోట 5 లక్షల మందితో యోగాడే నిర్వహించడం ఎక్కడా జరగలేదు. యోగా డే రోజు రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది యోగాలో పాల్గొనేలా లక్ష్యం పెట్టుకున్నాం. ఇంతకు ముందు గుజరాత్‌లో 1.53 లక్షల మందితో యోగా నిర్వహించారు. ఆ రికార్డును తిరగరాసేలా యోగా డే నిర్వహించబోతున్నాం. 20 లక్షల మందికి యోగా సర్టిఫికెట్లు అందిస్తాం. 26 జిల్లాల్లో 26 థీమ్‌లతో యోగా డే నిర్వహిస్తున్నాం' అని చంద్రబాబు తెలిపారు.

**యోగాంధ్ర అమలుకు మార్గదర్శకాలు విడుదల** వచ్చే నెల 21న ప్రధాని మోదీ విశాఖపట్నంలో పాల్గొననున్న యోగాంధ్ర సభ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తోంది. దీనికి సంబంధించిన మార్గదర్శకాలను తాజాగా విడుదల చేసింది. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు వివిధ స్థాయిలో పోటీలు నిర్వహించి విజేతలు జూన్ 21న విశాఖపట్నంలో ప్రధాని పాల్గొనే కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా స్థాయిల్లో ప్రతిభ చూపిన వారికి అవార్డులు ప్రకటిస్తారు. రాష్ట్రస్థాయిలో అమరావతిలో గ్రాండ్ ఫైనల్ కూడా నిర్వహించి బహుమతులు ప్రదానం చేస్తారు. జూన్ 21న రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మందికిపైగా యోగా కార్యక్రమాల్లో పాల్గొనేలా చేయాలని ప్రణాళికలు రూపొందించారు. గ్రామ, వార్డు సచివాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, పరిశ్రమలు, పలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు సుమారు లక్ష చోట్ల యోగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ చైర్మన్‌గా, ఎస్పీ వైస్‌చైర్మన్‌గా, జాయింట్ కలెక్టర్ నోడల్ అధికారిగా, మండలస్థాయిలో ఎంపీడీవో/మున్సిపల్ కమిషనర్ చైర్మన్‌గా గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి/వార్డ్ సెక్రటరీ చైర్మన్‌గా కమిటీలు ఏర్పాటు చేశారు.

# ఎన్టీఆర్ కు ఘన నీరాజనం అర్పించిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్


**ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నివాళి**

**తెలుగు సంస్కృతి, సినిమా, సామాజిక సేవల్లో ఎన్టీఆర్ ది చెరగని ముద్ర అని కితాబు**

**ఎన్టీఆర్ స్ఫూర్తితో తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలని పిలుపు**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 102వ జయంతి సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆయనకు ఘన నివాళి అర్పించారు. తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడిగా ఎన్టీఆర్‌ను అభివర?ించిన పవన్ కల్యాణ్, ఆయన సేవలను స్మరించుకున్నారు.

ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. "తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారి 102వ జయంతి సందర్భంగా ఆయనకు నా హ ృదయపూర్వక నీరాజనం. ఎన్టీఆర్ గారు తెలుగు సంస్కృతి, సినిమా, సమాజ సేవల్లో తనదైన ముద్ర వేశారు. మాయాబజార్, మిస్సమ్మ, సంపూర? రామాయణం వంటి అనేక చిత్రాలలో అజరామర నటనతో చిరస్థాయిగా నిలిచిపోయారు. "సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు" అనే అక్షర సత్య ఆలోచన, రాజకీయాల పట్ల ఎన్టీఆర్ గారి ద ృక్కోణాన్ని తెలియచేస్తుంది. రెండు రూపాయలకు కిలో బియ్యం, మహిళలకు ఆస్తి హక్కులో వాటా, విద్యావకాశాల విస్తరణలో భాగంగా ఎంసెట్ ప్రవేశ పరీక్షను ప్రారంభించడం, ఈ రోజు మహానాడు జరిగే కడప ప్రాంతానికి నీళ్లు అందించే తెలుగుగంగ ప్రాజెక్ట్ వంటి అనేక చారిత్రక నిర?యాలతో ఎన్టీఆర్ గారు ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. ఆయన



స్థాపించిన ఎన్టీఆర్ ట్రస్ట్, బసవతారకం కాన్సర్ ఆసుపత్రి ప్రజా సేవలో ఆయన విజన్‌ను ఈ రోజుకీ కొనసాగిస్తోంది. ఈ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ గారి ఆదర్శాలను స్మరించుకుంటూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని, సంస్కృతిని, సమైక్యతను కాపాడుకుంటూ, ఆయన సూార్తితో ముందుకు సాగాలి అని ఆకాంక్షిస్తున్నాను" అంటూ పవన్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

# టీడీపీ జెండాలు ఫ్లెక్సీల తొలగింపు..

టీడీపీ జెండాలు, ఫ్లెక్సీల తొలగింపు వివాదంలో పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్‌చైర్మన్ హఫీజుల్లాతో పాటు మరో పదిమందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. టీడీపీ మహానాడు సందర్భంగా మంగళవారం పులివెందులలో పార్నపల్లె కూడలి నుంచి రింగురోడ్డు వెంబడి కడప కూడలి వరకు ఫ్లెక్సీలు, జెండాలు ఏర్పాటు చేశారు. వైఎస్ విగ్రహాల వద్ద కూడా జెండాలు, తోరణాలు ఏర్పాటు చేశారు. దీంతో వైసీపీ కార్యకర్తలు తోరణాలు, జెండాలు, ఫ్లెక్సీలను చించేశారు. ఈ ఘటనకు సంబంధించి బుధవారం రాత్రి పోలీసులు మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్ సహా 12 మందిని అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఇది తెలుసుకున్న వైసీపీ ఎంపీ అవినాశ్‌రెడ్డి మరికొందరు నాయకులు లాయర్‌తో కలిసి వెళ్లి డీఎస్పీ మురళి నాయక్‌తో చర్చించారు.

# ఎన్టీఆర్‌కు ఘన నివాళి

**ఒంగోలులో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ అన్సారియా, జేసీ గోపాలకృష్ణ టీడీపీ నేతలు**

**జిల్లావ్యాప్తంగా జయంతి వేడుకలు**

**ఈసారి ప్రభుత్వపరంగా కూడా నిర్వహణ**

**ఆయన సూార్తితో అభివ ృద్ధికి పాటుపడాలని పలువురు పిలుపు**

ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీరామారావుకు విభిన్న వర్గాల ప్రజలు ఘనంగా నివాళులర్పించారు. ఆయన సూార్తితో రాష్ట్ర, జిల్లా అభివ ృద్ధికి అన్నివర్గాల వారు క ృషిచేయాలని ఈ సందర్భంగా పలువురు పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జయంతి, వర్ధంతులను సాధారణంగా పెద్దఎత్తున టీడీపీ శ్రేణులు నిర్వహిస్తుంటాయి. ఈసారి జయంతి వేడుకలను ప్రభుత్వపరంగా కూడా నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని ఆదేశిస్తూ మంగళవారం రాత్రి ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో బుధవారం జిల్లావ్యాప్తంగా ఒకవైపు అధికార యంత్రాంగం, మరోవైపు టీడీపీ శ్రేణులు పెద్దఎత్తున ఈ వేడుకలను నిర్వహించి ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఒంగోలులోని అద్దంకి బస్టాండు సెంటర్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి కలెక్టర్ తమీమ్ అన్సారి యా, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక ృష?, ఇతర అధికారులు, ఇటీవల పీడీసీసీ బ్యాంకు చైర్మన్‌గా నియమితులైన డాక్టర్ కె.సీతారామయ్య, టీడీపీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ ఏఆర్ దామోదర్ నేత ృత్వంలో పోలీస్ అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లాలోని ఇతర ప్రాంతాల్లోనూ ప్రభుత్వ కార్యాలయాల్లో జయంతి కార్యక్రవలుఉ జరిగాయి. మరోవైపు టీడీపీ ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు కడపలో జరుగుతున్న పార్టీ మహానాడుకు హాజరు కాగా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోని పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు ఈ వేడుకలను నిర్వహించారు. ఒంగోలులోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ కామేపల్లి సీతారామయ్యతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఎర్రగొండపాలెంలో జడ్పీ మాజీ వైస్‌చైర్మన్ డాక్టర్ మన్నె రవీంద్ర ఆధ్వర్యంలో పార్టీశ్రేణులు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించాయి. అలాగే పలు పట్టణాలు, వందలాది గ్రామాల్లో ఎన్టీఆర్ జయంతి వేడుకలను తెలుగు తమ్ముళ్లు ఉత్సాహంగా నిర్వహించారు. తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతిక అయిన ఎన్టీఆర్ సూార్తితో రాష్ట్ర, జిల్లా అభివ ృద్ధికి ప్రతి ఒక్కరు క ృషిచేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు.



# ప్రజలు మళ్లీ మమ్మల్ని గెలిపిస్తారు

## అప్పుడు వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తాం

## మహానాడు పెద్ద డ్రామా: జగన్

ప్రజలు మళ్లీ తమను గెలిపిస్తారని, అప్పుడు వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామని వైసీపీ అధ్యక్షుడు జగన్ అన్నారు. కడపలో మహానాడు పెట్టి తనను తి ట్టడం సత్తా కాదని, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరిస్తే అది నిజమైన సత్తా అవుతుందని వ్యాఖ్యానించారు. గురువారం తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ స్థానిక సంస్థల ప్రతినిధులతో భేటీ అయ్యారు. 'టీడీపీ అంటే.. తెలుగు డ్రామా పార్టీ. మహానాడు పెద్ద డ్రామా. కడపలో చంద్రబాబు పోజులు ఇస్తున్నారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గాలికి వదిలేశారు. ఉచిత బస్సు కోసం మహిళలు ఎదురు చూస్తున్నారు. అమ్మఒడికి పంగనామాలు పెట్టారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన లేవు. ఆరోగ్య శ్రీని నిర్వీర్యం చేశారు. వైద్యం కోసం పేదలు అప్పులపాలవుతున్నారు. ఏడాదిగా రైతు భరోసా అందక చంద్రబాబు పాలనలో రైతులు బాధలు పడుతున్నారు. ధాన్యం సహా ఏ పంటకూ కనీస మద్దతు ధర లభించడం లేదు. ఏడాది పాలనలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేక పోయారు. ఉన్న 2.6 లక్షల మంది వలంటీర్లను తొలగించారు. మద్యం షాపుల్లో పనిచేసే 15 వేల మంది, రేషన్ బండ్లు నడుపుతూ జీవనోపాధి పొందే 20 వేల మందిని రోడ్డున పడేశారు. ఉద్యోగులకు ఐఆర్, పీఆర్సీ లేదు. డీఏ పెండింగ్‌లో పెట్టారు. చంద్రబాబు పాలనలో ఏ వర్గం కూడా సంతోషంగా లేదు. ఇసుక, మట్టి, సిలికా, క్వార్ట్జ్ లాంటి వనరులు దోచేస్తున్నారు.' అని జగన్ అన్నారు.



# గ్రామంలో నేటికీ అంటరానితనం ఉండటం చాలా బాధాకరం!

**అంటరానితనం, కుల వివక్షత పోలేదు రూపం మాత్రమే మార్చింది అనేదానికి నిలువెత్తు సాక్ష్యం రంగాపురం గ్రామం లో ఎస్సి లకు ఫ్లాట్లు అమ్మకపోవడమే! ఎస్సి,ఎస్టీ బడుగు బలహీన వర్గాల పై కుల వివక్షత చూపిస్తున్న వారిపై ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని కట్టినంగా శిక్షించాలి.: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎంఆర్పిఎస్ )డిమాండ్.**

బేతంచెర్ల మే 28 (పల్లె వెలుగు ). నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్ఎస్.రంగాపురం గ్రామంలో కుల వివక్షత బైట పడింది. రంగాపురం గ్రామ లో ఉన్న కొందరు అగ్రకులస్థులు ఫ్లాట్ లు వేశారు, ఆ ఫ్లాట్ లు కొనడానికి అదే గ్రామానికి చెందిన ఎస్సి లు పోతే, ఎస్సి లకు మేము ఫ్లాట్ లు అమ్మము అన్ని వారు చెప్పి వెనక్కు పంపారన్ని బాధితులు తెలిపారు. ఈ విషయం మీద ఎంఆర్పిఎస్ తీవ్ర స్థాయి తో స్పందించింది, స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్నా కూడా,ఇంకా గ్రామంలో కుల వివక్షత,అంటరానితనం ఉండటం చాలా బాధ కరం.ఎస్సి లకు ఫ్లాట్ లు అమ్మకుండా అవమానపరిచిన వారిపై,ఎస్సి,ఎస్టీ కేసు నమోదు చేసి, ఇలాంటివి మళ్ళీ పునరావ ృతం కాకుండా చట్టపరమైన చర్య లు తీసుకోవవాలి అని, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అనిల్ మాదిగ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఎంఎస్ఎఫ్ నాయకులు రామక ృష?, మధు, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.



# సంగీత సామ్రాజ్ఞి ఎమ్మెస్ సుబ్బలక్ష్మి



మంత్రాలయం మే28 (పల్లె వెలుగు ప్రతినిధి) సుప్రభాతంతో వేంకటేశ్వరుని నిదురలేపినా అన్న పేరు ఎమ్మెస్ సుబ్బులక్ష్మికే చెల్లుతుంది. ఆమె మధుర గాయనే కాదు, మానవత్వం మూర్తీభవించిన మనస్విని కూడా! ఎమ్మెస్ గారి పాట ఎంత లలితమో, ఆమె మనస్సు అంత కన్నా లలితమని నిరూపించే ఉదంతాలెన్నో! ఆసుమగాత్రి వద్ద రామజయం అనే తంబురా సహవాయిద్య కారుడు ఉండేవారు. ఆకుటుంబానికి ఆ తల్లే ఆధారం. కడు పేదరికం నుంచి వచ్చిన రామజయం అంటే ఆసంగీత సరస్వతికి ఎంతో అభిమానం. ఇది దాదాపు ముప్పై ఏళ్ళ క్రితం మాట!

ఒక రోజు ఎమ్మెస్ తన స్వగ ృహంలో సంగీతసాధన చేసుకుంటూ ఉన్నారు. ఇంతలోరామజయం పేరిట ఓ ఉత్తరం వచ్చింది. అది కేరళలోని ఓమారుమూల గ్రామం నుంచి ఆయన తండ్రి నాయర్ రాసిన ఉత్తరం. అది అందుకొని చదువు తుండగానే రామజయం ముఖకవళికలే మారి పోయాయి. కుటుంబ అవసరాల కోసం. ఆర్థిక బాధలు తట్టుకోలేక, రామజయం తండ్రి ఇంటిని తాకట్టుపెట్టి బ్యాంకులో మూడువేల అయిదు వందల రూపాయల రుణం తీసుకున్నాడు. ఆర్థికంగా నిలదొక్కుకున్నాక రుణం తీర్చవచ్చునుకున్నాడు ఆపెద్దాయన! కానీ అతని ఆశలు అడియాశలయ్యాయి. ఆ అప్పు కాస్త ఎనిమిదివేలు అయింది.ముప్పై ఏళ్ళ క్రితం అంత సొమ్మంటే సాధారణ విషయం కాదు. ఈదీనావస్థను తెలియజేస్తూ, బాధతో చెన్నైలో ఉంటున్న కొడుకు రామజయానికి తండ్రి ఉత్తరం రాశాడు. అఅప్పు తీర్చే మార్గం లేదుబీ బ్యాంకు అధికారులు కొన్ని రోజుల్లో ఇంటిని స్వాధీనంచేసుకుంటాం అన్నారు. మేమంతా రోడ్డున పడతాం. అది దైవేఛగా భావిస్తున్నాం' అని కొడుకుకు వివరిస్తూ లేఖ రాశాడు. ఆఆలోచనలతో రామజయం మనస్సు కలవరపడి, కన్నీరైంది. ఇంతలో ఎమ్మెస్ పిలిచినట్లు అనిపించింది. రామజయం పరుగు పరుగున వెళ్ళాడు. అతని వంక చూశారామె! కళ్ళు పత్తికాయల్లా ఎర్రగా ఉన్నాయి. రామూ ఏంటి సమస్య? ఆరోగ్యం బాగా లేదా అని అడిగారు అమ్మలా, ఆలయంలో అమ్మవారలా ఆప్యాయంగా అడిగేసరికి రామజయం కన్నీటి మేఘమై పోయాడు. అసలు విషయం చెప్పి భోరున విలపించాడు. ఆమనస్విని ఏదో ఆలోచిస్తున్నట్లు ఒక్క క్షణం కళ్ళు మూసుకున్నారు. ఆవిషయం ఏమీ మాట్లాడ కుండా, రాబోయే కచ్చేరీకి సిద్ధం కమ్మంటూ కొన్ని సూచనలిచ్చి వెళ్ళిపోయారు. ఎప్పటిలా తన గదిలో సంగీతసాధనలో నిమగ్నం అయ్యారు. కొన్నాళ్ళకు ఓసాంస్క ృతిక సంస్థ సుబ్బులక్ష్మిగారి సంగీత కచ్చేరీని ఘనంగా ఏర్పాటు చేసింది. ఆ కచ్చేరికి తన తండ్రినీ, ఆయన రుణం తీసుకున్న బ్యాంకు మేనేజరూ కూడా ఆహ్వానించమని రామజయానికి చెప్పారు ఎమ్మెస్ గారు. ఆరోజు సభాంగణమంతా ఎప్పటి ప్రేక్షకులతో క్రిక్కిరిసి పోయింది. సంగీత కచ్చేరీకి రామజయం తండ్రి, బ్యాంకు మేనేజర్ సహా ఇతర కుటుంబసభ్యులు కూడా హాజరయ్యారు. ఆ సంగీత సామ్రాజ్ఞి గానానికి ప్రేక్షకులు మంత్రముగ్ధులయ్యారు. కార్యక్రమం పూర్తవగానే కరతాళ ధ్వనులతో ప్రాంగణం మారుమోగిపోయింది. కొన్ని క్షణాలు కాగానే ఎమ్మెస్ గారు రామజయం కుటుంబ సభ్యులనూ, బ్యాంకు మేనేజరూ వేదికపైకి ఆహ్వానించారు. ఎందుకో ఎవరికీ అర్థం కాలేదు. ఇంతలో ఎమ్మెస్ గారు తనకు ఆకచ్చేరీలో పారితోషికంగా ఇచ్చిన ఎనిమిది వేల రూపాయలను బ్యాంకు మేనేజర్ చేతిలో పెడుతూ రామజయం తండ్రి నాయర్ రుణం తాలూకు సొమ్ము ఇది. దీంతో నాయర్ బాకీ తీరిపోయింది అన్నారు. నాయర్, రామజయాల ఆనందానికి అవధుల్లేవు. కన్నీళ్ళతో అమ్మా! మీరు మా ప్రత్యక్షదైవం అంటూ ఆ స్వరధాత్రి పాదాలపై పడిపోయారు. ఇన్నాళ్ళూ ఎందరో మహానుభావులు అందరికీ వందనాలు' అన్న త్యాగరాజస్వామి కీర్తనను ఆలపించి మైమరపించిన ఆమధురగాయని, ఆనాడు ఆమహానుభావుల్లో తానూ ఒకరైనందుకు సంగీత అభిమానులు పరవశంతో హర్ష ధ్వానాలు చేశారు.

# విప్లవాత్మక నిర్ణయాలతో సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టిన మహనీయుడు ఎన్టీఆర్







## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు పల్లె వెలుగు.....విప్లవాత్మక నిర?యాలతో సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టిన మహనీయుడు ఎన్టీఆర్ అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు..బుధవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ తెలుగుజాతి వైభవాన్ని ప్రపంచానికి చాటిన సుప్రసిద్ధ నటులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు జయంతి మహోత్సవ వేడుకలను నిర్వహించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1923 సంవత్సరం మే 28 వ తేదీన నిమ్మకూరు గ్రామంలో ఆయన జన్మించడం జరిగిందన్నారు.. గుడివాడ ఆర్డీఓ గా తాను పని చేసిన సమయంలో నిమ్మకూరు గ్రామాన్ని సందర్శించడం జరిగిందన్నారు.. నిమ్మకూరులో సాధారణ కుటుంబంలో జన్మించిన ఎన్టీఆర్ సినీ రంగంలో మహానటుడిగా ఎదిగారన్నారు.. విద్యార్థి దశలో, రాజకీయ రంగంలో ఎన్టీఆర్ గారి జీవితం ప్రతి ఒక్కరికి సూర్తిదాయకమన్నారు.. ప్రతిభ ఉంటే అవకాశాలు వస్తాయని చెప్పేందుకు ఎన్టీఆర్ గారి జీవితం మంచి ఉదాహరణ అన్నారు.. రాజకీయ ప్రవేశం చేసిన తొమ్మిది నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారన్నారు..అనేక సంస్కరణలతో సంక్షేమ పాలన అందించారన్నారు..రెండు రూపాయలకే కిలో బియ్యం ఇస్తూ దేశంలోనే విప్లవాత్మక నిర?యం తీసుకున్నారన్నారు.. క్రమ శిక్షణ, పట్టుదల తో ఆయన జీవితంలో అనేక విజయాలు సాధించారన్నారు. రాజకీయ జీవితంలో విజయం సాధించి దాదాపు 7 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా పని చేశారన్నారు.. 72 సంవత్సరాల జీవిత కాలంలో ప్రభుత్వం నుండి పద్మశ్రీ ,ఫిలింఫేర్ అవార్డులు చాలా తీసుకున్నారన్నారు.. సినిమా రంగంలో ఆయన చేసిన సినిమాలు, నటించిన పాత్రల ద్వారా జీవితంలో ఎన్నో పాఠాలు నేర్పించాయన్నారు.. పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాలు ఒక సందేశాన్ని ఇస్తాయన్నారు.. సర్దార్ పాపారాయుడు, బొబ్బిలి పులి లాంటి సినిమాలు దేశభక్తి ని రగిలిస్తాయన్నారు..

శ్రీరాముడు, శ్రీక ృష?డు లాంటి పాత్రల్లో ఆయనను చూసినప్పుడు దేవుడంటే ఇలాగే ఉంటాడని అనిపిస్తుందన్నారు.. దర్శకత్వం, నిర్మాతగా చేస్తూ, నటుడిగా మూడు, ఐదు పాత్రలు చేయగలుగుతున్నారంటే ఆయనలో ఉన్న ప్రతిభ, వ ృత్తి పట్ల ఉన్న మక్కువను తెలుసుకోవచ్చునని కలెక్టర్ ఎన్టీఆర్ గురించి కొనియాడారు..జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించడం జరిగిందన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు సామాన్య కుటుంబంలో జన్మించి అంచెల అంచెలుగా ఎదిగిన వ్యక్తి అన్నారు. తెలుగు ప్రజల హ ృదయాలలో ఎన్టీఆర్ స్థిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.. నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ పేద ప్రజల కోసం 2 రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని జాయింట్ కలెక్టర్ ప్రశంసించారు. కళాకారుడు మద్దయ్య ఎన్టీఆర్ సినిమాల్లో ని పాటలను పాడి అందరినీ ఉల్లాస పరిచారు....సాంస్క ృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.అంతకముందు కలెక్టరేట్ కార్యాలయం ముందు ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి కలెక్టర్ పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్, జిల్లా టూరిజం అధికారి విజయ, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, జిల్లా అధికారులు, నగర కార్పొరేటర్ పరమేష్, పొదుపు గ్రూపుల మహిళలు, స్వఛ్ఛరేద సంస్థల తదితరులు పాల్గొన్నారు.

## అది కదా తెలుగు వారి ఆత్మ గౌరవం అనిపించింది: టీడీపీ ఎంపీ భరత్

ఒకప్పుడు విమర్శించిన నేతలే ఇప్పుడు చంద్రబాబు పాలనను పొగుడుతున్నారని టీడీపీ ఎంపీ భరత్ అన్నారు. కడపలో జరుగుతున్న మహానాడు వేదికపై ఆయన ప్రసంగిస్తూ, రాష్ట్ర పర్యాటక రంగ అభివ ృద్ధికి చంద్రబాబు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కడప ఆతిథ్యం గురించి మాట్లాడుతూ, "మూడు రోజుల కడప ఆతిథ్యం ఎలా ఉంటుందో అనుకున్నాను. మా మిత్రుడి ఇంట్లో మూడు రోజులు ఉన్నాను. నన్నారీ షర్బత్ ఇచ్చారు, కారం దోశ తినిపించారు. ఈ ఆతిథ్యం మరువలేనిది" అని భరత్ పేర్కొన్నారు. కడప గండికోట వంటి ప్రాంతాలు దేశంలో పెద్దగా ఎవరికీ తెలియవని, ఇలాంటి చారిత్రక ప్రదేశాలను అభివ ృద్ధి చేయాలని చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారని, ప్రతి 10 ఉద్యోగాల్లో ఒక ఉద్యోగం పర్యాటక రంగంలోనే ఉంటుందని భరత్ వివరించారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించే ఒక సంఘటనను ఆయన గుర్తుచేసుకున్నారు. విశాఖ ఎయిర్‌పోర్ట్ వద్ద సిగ్నల్ దగ్గర జామకాయలు అమ్ముతున్న మహిళ వద్ద ఓ ప్రయాణికురాలు రూ.150 విలువైన జామకాయలు కొనుగోలు చేసి, రూ.200 ఇచ్చింది. అంటే రూ.50 ఎక్కువ ఇచ్చి ఉంచుకోమని చెప్పింది. అయితే జామకాయలు అమ్మే మహిళ రూ.50 తిరిగి ఇచ్చేయడమే కాకుండా, మరో రెండు జామకాయలు అదనంగా ప్రయాణికురాలికి ఇచ్చిందని, ఇది తెలుగువారి నిజాయతీకి నిదర్శనమని భరత్ కొనియాడారు. అమెరికాలో మా అబ్బాయితో టూర్ కి వెళ్లా... ఒక ట్యాక్సీ డ్రైవర్ హోటల్ కు తీసుకెళ్లారు. ఆ 15 నిమిషాల ప్రయాణంలో ఒక ఆఫ్రికా దేశం నుంచి బానిసగా వచ్చి వ్యక్తి ప్రధాని ఎలా అయ్యారో నాకు వివరించారు... పర్యాటకంలో కొన్ని విషయాలు జీవితాంతం మనల్ని తీసుకెళతాయని అన్నారు. చంద్రబాబు దార్శనికత వల్లే హైదరాబాద్ పర్యాటకంగా అభివ ృద్ధి చెందిందని, 'క్లీన్ హైదరాబాద్' కార్యక్రమం ఎంతో విజయవంతమైందని భరత్ గుర్తుచేశారు. ఇప్పుడు 'స్వఛ్ఛ మహానాడు' ద్వారా ఇక్కడ కూడా పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు.

# తెలుగు జాతి జీవన గతిని మార్చేసిన మహనీయుడు ఎన్టీఆర్.

**గ్రంధాలయంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాల వేసిన ఈ మధు శేఖర్.**



బేతంచెర్ల మే 28(పల్లె వెలుగు ). బేతంచెర్ల పట్టణం నందున్న బేతంచర్ల శాఖా గ్రంథాలయంలో సమ్మర్ ఒరింటేషన్ ప్రోగ్రాంలో భాగంలో బుధవారం కంప్యూటర్ శిక్షణ నేర్పించడం, కథలు చెప్పడం, చదివించడం జరిగింది.మరియు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడైన నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు గ్రంథాలయం లో నిర్వహించడం జరిగింది. ఇందులో గ్రంథాలయ అధికారి ఈ. మధు శేఖర్ మరియు 25 మంది విద్యార్థులు,పాఠకులు పాల్గొనడం జరిగింది.అనంతరం విద్యార్థులకు మజ్జిగ పంచడం జరిగింది.

# ఘనంగా నటసార్వభౌముడి 102 వ జయంతి వేడుకలు

**ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించిన టీడీపీ ముఖ్య నాయకులు**



మర్రిపాడు మే 28 పల్లె వెలుగు : మర్రిపాడు మండల కేంద్రంలోని సెంటర్లో ఆత్మకూరు ఏఎంసి చైర్మన్ అరికట్ల జనార్ధన్ నాయుడు ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 వ జయంతిని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జరుపుకున్నారు. ఈ సందర్భంగా జనార్ధన్ నాయుడు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అండగా నిరుపేదలకు కిలో బియ్యం రెండు రూపాయలకే అందించి పేదల ఆకలి తీర్చిన మహానుభావుడు రాష్ట్రంలో మండముల పరిపాలన తెచ్చి ప్రజలకు పరిపాలన విధానమును సులువుగా చేసిన మహా వ్యక్తి ఇలాంటి వ్యక్తి జయంతిలో జరుపుకోవడం ఆనందకరంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు శాఖమూరి నారాయణ నాయుడు,సీనియర్ తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు మహబూబ్ సాహెబ్,అరికట్ల పుల్లపునాయుడు, మాడుపూరు చంద్రబాబు, శాఖాపురం సురేష్,గుమ్మ రవీంద్రారెడ్డి, గంగినేని వెంకటేశ్వర్లు,యర్ర గంగు వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థ లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి.



తిరుపతి చీఫ్ బ్యూరోమే 8 పల్లె వెలుగు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో స్వర్గీయ రాష్ట్ర ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ చిత్ర పటానికి కమిషనర్ ఎన్.మౌర్య, స్టేట్ గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, అర్బన్ డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ విజయకుమార్, డిప్యూటీ మేయర్ ఆర్.సి.ముని క ృష? , కార్పొరేటర్ నారాయణ పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్, డి.ఈ.లు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై వర్షపు నీరు నిలవకుండా చర్యలు చేపట్టండి.

**కమిషనర్ ఎన్.మౌర్య**



తిరుపతి చీఫ్ బ్యూరో మే 28 పల్లె వెలుగు నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షపునీరు రోడ్లపై నిలిచిపోతున్నాయని, సజావుగా వెళ్లేలా తగు చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన వినతుల పరిష్కారంలో భాగంగా బుధవారం ఉదయం 12వ వార్డు లోని ఎస్ టీ వీ నగర్ , వెంకట రెడ్డి కాలనీ , గాంధీపురం, కెనడి నగర్, పాత తిరుచానూరు రోడ్డులో కార్పొరేటర్ ఎస్.కె.బాబు, వివిధ శాఖల అధికారులతో కలసి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షాలకు నీరు రోడ్లపై ఆగి పోతున్నాయని పిర్యాదులు వస్తున్నాయి అన్నారు. ఇంజినీరింగ్ అధికారులు ఆయా ప్రాంతాలను పరిశీలించి వర్షపునీరు నిలవకుండా సజావుగా వెళ్లేలా చర్యలు చేపట్టాలని అన్నారు. అలాగే పలు చోట్ల మరమ్మత్తులకు గురైన డ్రైనేజీ కాలువలను సరి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. వెంకటేశ్వర థియేటర్ వద్ద ఏర్పాటు చేయనున్న రైల్వే బ్రిడ్జి పనులు వేగంగా పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని, ఎప్పటికప్పుడు డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయించాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, ఏసీపీ బాలాజీ, డి.ఈ.లు మహేష్, రాజు, శిల్ప, శానిటరీ సూపర్ వైజర్ సుమతి ఉన్నారు.

# ఏలూరులో ఘనంగా స్వర్గీయ ఎన్.టి.ఆర్. జయంతి వేడుకలు..





## స్వర్గీయ డా.ఎన్.టి.రామారావు కు నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి

## డా. ఎన్.టి.ఆర్. కీర్తి అజరామరం..

**ఏలూరుచీఫ్ బ్యూరో,మే,28: పల్లె వెలుగు** పురాణపాత్రల్లో నటించి ప్రజల గుండెల్లో దేవుడిగా ఇప్పటికీ స్వర్గీయ డా. ఎన్.టి.రామారావు ఉన్నరంటే ఆయన ఖ్యాతి అజరామమని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి కొనియాడారు. స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 102 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా. ఎన్.టి.ఆర్. చిత్రపటానికి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, నగరపాలక సంస్థ కో-ఆప్షన్ మెంబర్ ఎస్.ఎం.ఆర్. పెదబాబు తదితరులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మాతెలుగు తల్లికి మల్లెపూదండ ప్రార్ధనా గీతంతో కార్యక్రమం ప్రారంభం కాగా అనంతరం స్వర్గీయ ఎన్.టి.ఆర్. జీవితచరిత్రను స్క్రీన్ పై ప్రదర్శించారు. తదుపరి గండికోట రాజేష్ శిష్యబ ృందం లవకుశ సినిమాలో శ్రీరామ కళ్యాణం, పట్టాభిషేకం అంశాలపై ప్రదర్శించిన కూచిపూడి న ృత్యప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనను ప్రత్యేకంగా తిలకించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి న ృత్యప్రదర్శన చేసిన చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ స్వర్గీయ ఎన్.టి.ఆర్. జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించడం జరిగిందన్నారు. తెలుగు సంస్క ృతి వైభవాన్ని చాటిచెప్పిన ఎన్.టి.ఆర్. తెలుగు ప్రజల హ ృదయాల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఎన్.టి.ఆర్. అంటే అందరూ ఒక కళాకారుడు అని అనుకుంటారని, నేనుకూడా మా తండ్రి ద్వారా ఎన్.టి.ఆర్. సినిమాలు చూసి చాలా స్ఫూర్తి పొందానన్నారు. కర? సినిమాలో క ృష్ణుడిపై కరు?డు పాడిన పాట మానాన్నకు చాలా ఇష్టమని ఆ పాటను మా తండ్రి ద్వారా చూసి నేను ఎంతో స్ఫూర్తి పొందానన్నారు. పురాణపాత్రల్లో నటించి ప్రజల గుండెల్లో దేవుడిగా ఇప్పటికీ ఉన్నారంటే ఆయన ఖ్యాతి అజరామమని కొనియాడారు. స్వర్గీయ డా. ఎన్.టి.రామారావు అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల గుండెల్లో నిలిచారని పేర్కొన్నారు. వారు ప్రవేశపెట్టిన పథకాలు ఇప్పటికీ పాటించడం జరుగుతుందన్నారు. భవిష్యత్ తరాలకు ఎన్.టి.ఆర్. ఒక అద్భుతమైన నాయకుడని పేర్కొన్నారు. ఆయన ఈనాడు మన మద్య లేకున్నా ప్రజల్లో ఎంత గొప్ప అభిమానం ఉందనే విషయం ఈ ప్రాంతానికి వచ్చిన తర్వాత చూస్తే ఎంతో ఆశ్చర్యానికి లోనైనాన్నారు. అటువంటి ఘనమైన నాయకునికి నివాళులు అర్పిస్తున్నానన్నారు. తాను 10 ఏళ్లుగా రాష్ట్రంలో పనిచేసిన సందర్భంలో ఎదో ఒక సందర్భంలో ఆయన పేరు వింటూ వారుచేసిన మంచిపనులు ప్రజలు చెప్పుకోవడం ద్వారా వారు చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచారన్నారు. స్వర్గీయ ఎన్.టి.ఆర్. మహిళా సాధికారతకు, మహిళలకు ఆస్థిలో సమానహక్కు, రెండు రూపాయలకే కిలో బియ్యం, పక్కాఇళ్లు , స్థానిక సంస్థలను బలోపేతం వంటి కార్యక్రమాలకు ఎన్.టి.ఆర్. శ్రీకారం చుట్టారన్నారు. తిరుమల వెంకటేశ్వరస్వామి సన్నిదిలో భక్తులకోసం అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మహోన్నత వ్యక్తి అన్నారు.

**విశ్రాంత రిజిస్ట్రార్ లంకా వెంకటేశ్వర్లు**

శ్రీ శ్రీ విద్యాసంస్థల అధినేత ఎం.బి.ఎస్. శర్మ వై. ఆనందనాయుడు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు తలచి సంక్షేమ రాజ్యం స ృష్టించి నిర్మాతగా లౌకిక వాదిగా నందమూరి తారకరావు పేరు ప్రఖ్యాతులు పొందారున్నారు. సామాన్య రైతు కుటుంబంలో జన్మించి సినీ వినీలాకాశంలో సాటిలై నిద్రపోతారుగా వెలుగొంది తన నటన కౌశల్యంతో 3 చిత్రాల పైగా నటించి దేశవ్యాప్తంగా ప్రజల మనసులను దోచుకున్నారన్నారు స్వర్గీయ ఎన్టీఆర్ గురించి చెప్పుకోవాలంటే ఈ జన్మ సరిపోదు అని వారు కొనియాడారు

**ఎన్.టి.ఆర్. చరిత్రపై ఫోటో ప్రదర్శన..**

స్వర్గీయ ఎన్.టి.ఆర్. జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను జిల్లా కలెక్టర్ తో పాటు కార్యక్రమానికి వచ్చిన ప్రజలు, అధికారులు తిలకించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, నగరపాలక సంస్థ కో-ఆప్షన్ మెంబర్ ఎస్ఎంఆర్ పెదబాబు, మాజీ కార్పోరేటర్ చోడే వెంకటరత్నం, సెట్ వెల్ మేనేజరు సత్యనారాయణ, పర్యాటక శాఖ జిల్లా మేనేజరు పట్టాభి, వివిధ శాఖలజిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. .

# రాయలసీమలో అభివృద్ధి, సంక్షేమానికి మహానాడులో తీర్మానాలు చేయాలి

**- రాయలసీమ ప్రాజెక్టుల పూర్తికి ప్రాధాన్యతనివ్వాలి**

**- ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీలను వెంటనే అమలు చేయాలి**

**- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్లనాగేశ్వరరావు**

**నంద్యాల ప్రతినిధి. మే 28 .పల్లె వెలుగు** ):రాయలసీమలో అభివ ృద్ధి, సంక్షేమానికి మహానాడులో తీర్మానాలు చేయాలని, రాయలసీమ ప్రాజెక్టుల పూర్తికి ప్రాధాన్యతనివ్వాలని, ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. నంద్యాల జిల్లా సిపిఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి. రామచంద్రయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు, నంద్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి ఎన్. రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబాఫక్రుద్దీన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్ లు పాల్గొన్నారు. ఈ సందరరేగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలని, రాష్ట్ర సమగ్ర అభివ ృద్ధికి ఒక కీలకమైన దశ, దిశను ఈ మహానాడులో ప్రకటించాలని, అలాగే మహానాడులో రాయలసీమకు నీటి వనరులు అందించే హంద్రీ - నీవా,గాలేరు - నగరి, సిద్ధేశ్వరం అలుగు, గుండ్రేవుల ప్రాజెక్టులను పూర్తి చేసేలా తీర్మానాలు చేయాలన్నారు. అలాగే సిపిఐ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందరరేగా శత జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, ప్రజలతో మమేకమయ్యేందుకు క ృషి చేస్తున్నట్లు తెలిపారు. సిపిఐ పార్టీ ప్రతి మూడు సంవత్సరాలకోసారి రాష్ట్ర మహాసభలను జరుపుకుంటుందని, అందులో భాగంగా ఆగస్టు 22 నుండి 25వ తేదీ వరకు ఒంగోలులో రాష్ట్ర మహాసభలు జరుగుతాయని, అలాగే జాతీయ మహాసభలు చండీగఢ్ లో సెప్టెంబర్ 25, 26 తేదీల్లో జరుగుతున్నట్లు ఆయన తెలిపారు.ముచ్చటగా మూడవసారి గెలిచి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రధాని నరేంద్ర మోడీ ప్రాంతీయ పార్టీలను భయపెట్టి లొంగదీసుకుంటున్నారని ఆరోపించారు. 2014 నుండి నేటి వరకు ప్రజలను మభ్యపెట్టి కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతుందని




ఆరోపించారు. గత వైకాపా ప్రభుత్వం అన్నమయ్య ప్రాజెక్టులో వారి నాయకులు విచ్చలవిడిగా ఇసుక దోపిడీ చేసి అన్నమయ్య ప్రాజెక్టు వరదల్లో కొట్టుకుపోయేలా చేశారని ఆరోపించారు. వాటి పునర్నిర్మాణానికి టిడిపి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. పహల్గాంలో తీవ్రవాదులు దాడి చేసి ఇన్ని రోజులైనా ఆ తీవ్రవాదులను పట్టుకోవడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పినందువల్లే యుద్ధం నిలిపివేశారని, ట్రంప్ కుమారులేమో పాకిస్తాన్ తో చేతులు కలిపి వేలకోట్ల రూపాయల వ్యాపారాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎన్నికల కోసం మోడీ ఎవరినైనా బలి తీసుకుంటారని ఆరోపించారు. మతసామరస్యం, లౌకికవాదం కోసం సిపిఐ రాష్ట్రంలో, దేశంలో అన్ని వర్గాల ప్రజలకు, వ ృత్తుల వారికి అండగా ఉంటుందని, వారి సంక్షేమం కోసం క ృషి చేస్తుందని ముప్పాళ్ళ నాగేశ్వరావు పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి. రామచంద్రయ్య మాట్లాడుతూ ప్రధాని మోడీ పాలన బయట పల్లకి మోత, ఇంట్లో ఈగల మోత అన్నట్లు ఉందన్నారు. మనదేశంలో 60 శాతం మంది రైతులు వ్యవసాయాధారిత పంటలు పండిఅంటున్నారని, మరి అటువంటి రైతులకు గిట్టుబాటు ధర కల్పించకుండా, స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫార్సులను అమలు చేయకుండా, రైతుల కోసం నల్ల చట్టాలను తెచ్చి వారి ఆత్మహత్యలకు కారణమయ్యారని ఆరోపించారు. గత పది సంవత్సరాలలో 3 లక్షల 50వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోని వజ్రాలవ్యాపారులు, బడా పారిశ్రామికవేత్తలు, అదానీ, అంబానీ లాంటి బడా బాబులకు 20 లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తనకు 40 సంవత్సరాల అనుభవం ఉందని అంటాడని, మరి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఎందుకు అమలు చేయాలని నిలదీశారు. తిరిగి ఖలీఫ్ సీజన్ వస్తుందని, ఇప్పటికీ విత్తనాలు పూర్తిగా లేవని ఆయన ఆరోపించారు. మహానాడులో జరుగుతున్న కడపలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని, కడపలో స్టీల్ ప్లాంట్ ను నిర్మించాలని, వలసల నివారణకు చర్యలు తీసుకోవాలని తీర్మానించాలని ఆయన కోరారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కరోనా సమయంలో నిలిపివేసిన రైళ్లను తిరిగి పునరుద్ధరించాలని, బెంగళూరు-హుబ్లీ, కర్నూల్ నుండి ప్రస్తుత రాజధాని విజయవాడకు రైళ్ళను నడపాలని, గతంలో రద్దు చేసిన రైళ్లను తిరిగి పునరుద్ధరించాలని ఆయన కోరారు. ఈ సందరరేగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులకు పలు వినతులు ఇచ్చామని, కేంద్రం రైల్వే శాఖ ద్వారా రైళ్లను పునరుద్ధరించే వరకు ఈ ఉద్యమం ఆగదన్నారు.

# జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా రూపుమాపాలి

**మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై పాఠశాలలు, కళాశాలల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి**

**మాదకద్రవ్యాల సరఫరా, వినియోగంపై 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చు- 'నాషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమం జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి**

**ఏలూరుచీఫ్ బ్యూరో, మే, 28 :పల్లె వెలుగు** యువత భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాల వినియోగాన్ని జిల్లాలో పూర్తిగా తగ్గించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లాలో 'నాషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో నిర్వహించే కార్యక్రమాలపై ఏర్పాటైన జిల్లా స్థాయి కమిటీ సమావేశం స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధ్యక్షతన జరిగింది. ఈ సందరరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు నేటి యువత బానిసలై తమ ఉజ్జ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, జిల్లాలో యువత మాధకద్రవ్యాల బారిన పడకుండా ఉండేలా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో మాదకద్రవ్యాల వినియోగం కారణంగా కలిగే దుష్ప్రభావాలపై విస్త ృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాలలో మాదకద్రవ్యాల బానిసలై విముక్తిపొందిన వారితో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను గురించి తెలియజేసినట్లైతే , యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా రక్షించవచ్చన్నారు. జూన్, 26వ తేదీన అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం నివారణ దినోత్సవం సందరరేగా జూన్, 1వ తేదీ నుండి జూన్, 26వ తేదీ వరకు మాదకద్రవ్యాల వినియోగం కారణంగా కలిగే దుష్ప్రభావాలపై విస్త ృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జూన్,1వ తేదీ న ప్రజలతో 'వాకథాన్' వంటి కార్యక్రమాలు నిర్వహించాలని, సమాజంలోని వివిధ వర్గాలవారితో క్రీడా పోటీలు నిర్వహించాలన్నారు. జూన్,26వ తేదీన అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం నివారణ దినోత్సవం సందర్భంగా పెద్దఎత్తున కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మాదకద్రవ్యాల సరఫరా, వినియోగంపై ఫిర్యాదు చేయదలుచుకున్నవారు 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. 1972 టోల్ ఫ్రీ నెంబర్ ను జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు, ప్రధాన సెంటర్లలో ప్రజలకు తెలిసే విధంగా ప్రదర్శించాలన్నారు. జిల్లాలోని అన్ని మెడికల్ షాపులలోనూ డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా నార్కోటిక్ మందులు అమ్మకాలు జరగకుండా చర్యలు




తీసుకోవాలన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలు రవాణా పై ప్రత్యేక నిఘా పెట్టాలని, గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలు రవాణా చేసే వారిపై కఠినమైన శిక్షలు పడేలా కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లాను మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమైనదని, ప్రజలను ప్రధాన భాగస్వాములను చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందరరేగా మాదకద్రవ్యాల వినియోగం కారణంగా కలిగే దుష్ప్రభావాలు, 1972 టోల్ ఫ్రీ నెంబర్ , తదితర ప్రచార స్టిక్కర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి. రామ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. మాలిని, ఎస్సీ కార్పొరేషన్ ఈడి ఎం. ముక్కంటి, డిఎస్డిఓ శ్రీనివాసరావు, పోలీస్, ఐసిడిఎస్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ 103 వ జయంతి.



**బేతంచెర్ల మే 28( పల్లె వెలుగు ).** పేద ప్రజల ఆశాజ్యోతి తెలుగు వారి గుండె చప్పుడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారక రామారావు 103వ జయంతి కార్యక్రమంను బేతంచర్ల నగర పంచాయతీ కార్యాలయం నందు నిర్వహించ డమైనది. ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమం నందు నగర పంచాయితి కమిషనర్ హరి ప్రసాద్, సువర? లక్ష్మి మేనేజర్ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక

**ఎన్టీఆర్ - హెల్త్ వర్సిటీ వీసీ డా.చంద్రశేఖర్**



**విజయవాడ, పల్లె వెలుగు...మే 28:** ప్రపంచవ్యాప్తంగా తెలుగువారి ఔన్నత్యాన్ని శిఖరాగ్రానికి చేర్చడంలో దివంగత నందమూరి తారక రామారావు పోషించిన పాత్ర అమోఘమని డా. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా.చంద్రశేఖర్ కొనియాడారు. స్వర్గీయ ఎన్టీరామారావు 102 వ జయంతి సందర్భంగా విజయవాడలోని యూనివర్సిటీ ఆవరణలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. తెలుగుజాతి కోసం ఎన్టీఆర్ చేసిన సేవలను ఎన్ని తరాలు గడిచినా మరిచిపోలేమని ఆయన అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విద్యారంగ అభివ ృద్ధికి ఎన్టీఆర్ పునాది వేశారని ఆయన అన్నారు. ఎన్టీఆర్ మానస పుత్రికగా డా. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైద్య విద్యలో అగ్రగామిగా నిలిచిందని డా. చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కోడుమూరులో రుతు క్రమం ఆరోగ్యం మరియు పరిశుభ్రత దినోత్సవం పై అవగాహన మరియు ర్యాలీ

**శుచి శుభ్రత పాటిస్తే ఆనందం అవుతుంది మన సొంతం**

**జిల్లా రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శిరీష**

**జిల్లా సంచార చికిత్స ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రఘు**




**కర్నూలు పల్లె వెలుగు.......**బుధవారం కోడుమూరు జంగాల పేటలోని 5వ హెల్త్ వెల్నెస్ సెంటర్ లో ఎళీళీతు క్రమం ఆరోగ్యం మరియు పరిశుభ్రత దినోత్సవం పై అవగాహన మరియు ర్యాలీ కో లోకేటెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మదన్ శేఖర్ ఆధ్వర్యంలో జరిగినది ఈ సందరరేగా డాక్టర్ శిరీషా మాట్లాడుతూ ప్రపంచ ఎళీళీతు క్రమం ఆరోగ్యం మరియు పరిశుభ్రత దినోత్సవం ప్రతి సంవత్సరం మే 28వ తేదీన ఎళీళీతు పరిశుభ్రత నిర్వహణ గురించి నిశ్శబ్దాన్ని విఛిన్నం చేయడానికి రూపొందించబడినదని స్నేహపూర్వక ప్రపంచం కోసం కలిసి పని చేద్దాం అను నినాదంతో అవగాహన కల్పిస్తున్నామని, రుతు స్రావం అనేది ఒక సాధారణ ప్రక్రియ అని,వ్యాధి కాదని ఈ విషయంలో కిషోర్ బాలికలు సిగ్గుపడవలసిన అవసరం లేదని ,ఈ సమయంలో సాధారణంగా ఏ పని అయినా చేసుకోవచ్చని బహిష్టు సమయంలో విశ్రాంతి పౌష్టికాహారం ఐరన్ ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవలెనని, యోగ మరియు వ్యాయామం చేయడం ద్వారా నెలసరి సమయంలో వచ్చే నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుందని రుతు సమయంలో అంటువ్యాధులు నివారించడానికి కిషోర్ బాలికలు శుభ్రత పాటించవలనని రోజువారి స్నానం మరియు జననేంద్రియాలు పరిశుభ్రత పాటించవలనని బట్టకు బదులు శానిటరీ నాప్కిన్స్ వాడవలెనని శానిటరీ నాప్కిన్సు ప్రతి నాలుగు నుండి ఆరు గంటలకు ఒకసారి మార్చుకోవలెనని వాడిన శానిటరీ నాప్కిన్స్ కాగితంలో చుట్టి జాగ్రత్తగా డస్ట్ బిన్లలో పారవేయవలెనని తెలుపుతూ ప్రతిసారి సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని తెలిపినారు.జిల్లా సంచార చికిత్స ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రఘు మాట్లాడుతూ సమాజంలో ఇప్పటికీ నెలసరి సమయంలో వంట చేయకూడదని,పూజ గదిలో వెళ్లకూడదని, నిల్వ పచ్చళ్ళజాడీలను ముట్టు కూడదని, శుభకార్యాలకు హాజరు కాకూడదని, పాఠశాలలకు వెళ్లకూడదని అను అపోహలు ఉన్నాయని వీటిని ప్రజలు పారద్రోవ వలయునని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా రాష్ట్రీయ కిషోర్ స్వస్థ కార్యక్రమ కన్సల్టెంట్ మల్లికార్జున, ఆరోగ్య విస్తరణ అధికారి నరసప్ప హెల్త్ సూపర్వైజర్స్ ఉమాబాయి, కమాల్ సాహెబ్, కోడుమూరు సిహెచ్ సి- ఆర్ కే ఎస్ కే కౌన్సిలర్ శ్వేత, ప్రాజెక్టనీస్ట్ ఖలీల్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు కిశోర బాలికలు మరియు మహిళలు పాల్గొన్నారు.






# నందమూరి తారక రామారావు ఆదర్శ ప్రాయం, స్ఫూర్తి దాయకం







### క్రమశిక్షణ కు మారుపేరు ఎన్టీఆర్.
### మనకు రాముడు,శ్రీకృష్ణుడు అంటే ఎన్టీఆరే.
### - జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

**కడప-చీఫ్ బ్యూరో మే, 28:-పల్లె వెలుగు** నందమూరి తారక రామారావు ప్రతి ఒక్కరికి ఆదర్శ ప్రాయం, స్పూర్తి దాయకం అని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశ హాల్ నందు జిల్లా యంత్రాంగం ఆద్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102 జయంతి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, జిల్లా అధికారులు లతో కలసి జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102 జయంతి సందరరేగా జ్యోతి ప్రజ్వలన గావించి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతిని ప్రతి ఏటా మే, 28 న ప్రభుత్వ పరంగా నిర్వహించుకోవడం, ఆ మహానుభావుని స్మరించుకోవడం ఎంతో సంతోషం కరమైన విషయమని అన్నారు. నందమూరి తారక రామారావు జీవితం తెలుగు ప్రజలతో ముడిపడి ఉందన్నారు. ఆయన సినిమా యాక్టర్ గానే కాకుండా అన్ని రంగాలలో, అన్ని అంశాలలో రాణించారన్నారు. ఆయన క్రమశిక్షణ తో ఉండేవారని, ఆయన క్రమశిక్షణ అందరికి ఆదర్శం కావాలని అన్నారు. ఆయన విధివిధానాలను ఖచ్చితంగా పాటించే వారని రాబోయే తరాల వారికి సూర్తీదాయకం అన్నారు. ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో పరిపాలనలో అనేక సంస్కరణలు అమలు చేసారని అన్నారు. ప్రజల వద్దకు పాలన, గ్రామ రెవెన్యూ వ్యవస్థ, మహిళలకు 33 శాతం రిజర్వేషన్, పేదలు పేదరికం నుండి బయట పడే విధంగా రూ. 2/- లకే కే.జి. బియ్యం పథకం అమలు చేయడం జరిగిందన్నారు. తెలుగు జాతి ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలుస్తారని అన్నారు. అనుక్షణం తెలుగువారి ఆత్మగౌరవం కోసం తపించిన వ్యక్తి ఎన్టీఆర్. ఎన్టీఆర్ అంటే తెలుగువారి ఆత్మగౌరవం, పేదవారి గుండెల్లో చెరగని జ్ఞాపకం, బడుగువర్గాల ధైర్యం అని అన్నారు. రాజకీయాలకు కొత్త నిర్వచనం తెచ్చింది ఎన్టీఆరే. రాజకీయం అంటే పెత్తందారీ విధానం కాదు.. పేదల జీవితాలను మార్చి చూపడమని ఆయన ఆచరణలో చూపించారన్నారు. అనతి కాలంలోనే ప్రభుత్వాన్ని స్థాపించి, అధికారంలోకి తీసుకురావడం ప్రపంచంలో ఒక్క ఎన్టీఆర్ కే సాధ్యమైందని చెప్పారు. ఒకప్పుడు మనల్ని మదరాసీ అనేవారు. తెలుగువారికి ఒక గుర్తింపు తెచ్చింది ఎన్టీఆర్ అని అన్నారు. సంక్షేమానికి కొత్త అర్థం చెప్పారన్నారు. అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించారన్నారు. సంస్కరణలకు నాంది పలికారు. ప్రభుత్వం అంటే పాలకులు కాదు సేవకులని చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. దేశ చరిత్రల్లో రాజకీయాలకు కొత్తరూపు ఇచ్చారన్నారు. రాజకీయాల్లోకి చదువుకున్న వారిని తీసుకొచ్చారు. మనలానే ఎన్టీఆర్ కూడా సామాన్య రైతు కుటుంబంలో పుట్టి కష్టపడి పనిచేసి అంచెలంచెలుగా ఎదిగారన్నారు. క్రమశిక్షణతో జీవించారని, ఒక రైతు కుటుంబంలో పుట్టిన వ్యక్తి సినీ వినీలాకాశంలో వెలుగొందారని, రాముడు ఎలా ఉంటాడో మనకు తెలీదు మనకు రాముడు, శ్రీకృష?డు అంటే ఎన్టీఆరే అని అన్నారు.

ఎన్టీఆర్ మగవారితో సమానంగా మహిళలకు ఆస్తిహక్కు కల్పించారు. రాజకీయాల్లో రాణించాలని మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ప్రవేశపెట్టారు. దేశంలో మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లకు పునాది వేసింది ఎన్టీఆరే అన్నారు . ఆడబిడ్డలు చదువుకోవాలని మహిళా విశ్వవిద్యాలయం పెట్టారు. కర్షక, కార్మిక, మైనారిటీ సోదరులకు సంక్షేమం అందించారు. పేదరికం పూర్తిగా నిర్మూలించాలనేది ఎన్టీఆర్ కల అన్నారు. ఆయన నిబద్ధతతో కూడిన జీవితాన్ని జీవించారని అన్నారు. ఇందులో మనం కొన్ని అయిన ఆచరించాలని అన్నారు. జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం జరుగుతోందని అన్నారు. ఆయన ఒక సక్సెస్ ఫుల్ వ్యక్తి అని అన్నారు. సినిమా యాక్టర్ గానే కాకుండా మంచి ముఖ్యమంత్రి గా, పరిపాలన దక్షకుడిగా అనేక సంస్కరణలు తెచ్చారని అన్నారు. సాధారణ కుటుంబం నుండి వచ్చి ఎంతో ఎత్తుకు ఎడిగారని అన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, వ్యవసాయ శాఖ జెడి నాగేశ్వరరావు, డిసిఎంహెచ్ హిమదేవి, అగ్నిమాపక శాఖ అధికారి ధర్మారావు, మెప్మా పిడి కిరణ్, స్టెప్ సీఈవో సాయి గ్రేస్ తదితర శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## టెక్కె నందు ఆర్టీసీ పార్సెల్ బుకింగ్ కౌంటర్ ప్రారంభం



**నంద్యాల ప్రతినిధి. మే 28 . పల్లె వెలుగు ):**నంద్యాల పట్టణ ప్రజల సౌకర్యార్థం టెక్కె నందు మార్కెట్ యార్డు ఎదురుగా ఆర్టీసీ పార్సెల్ బుకింగ్ కౌంటర్ ఏర్పాటు చేయడం అయినది. ఈ కౌంటర్ నీ డిపో మేనేజర్ ఎ. గంగాధర రావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. నంద్యాల పట్టణ ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాల్సిందిగా డిపో మేనేజర్ కోరారు. ఇక్కడ పార్సెల్ బుకింగ్ తో పాటు, బస్సుల ఆన్ లైన్ రిజర్వేషన్ కూడా చేయడం జరుగుతుంది. అంతేకాక వివాహాది కార్యక్రమాలకు బస్సు లను అద్దె కి ఇచ్చే సౌలభ్యం కూడా కల్పించడమైనది. పైన సంబంధించిన వివరాలకు సంప్రదించవలసిన:ఫోన్ నెంబర్లు 6281892299 , 9392850152.

# ఆదర్శప్రాయుడు ఎన్టీఆర్

## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



**కర్నూలు పల్లె వెలుగు** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి క్రీ.శే. నందమూరి తారక రామారావు నేటి తరానికి ఆదర్శప్రాయుడని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. బుధవారం ఎన్టీఆర్ జయంతి పురస్కరించుకుని నగరపాలక కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం గూడు, కూడు, గుడ్డ అందించిన మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. పేదలకు 2 రూపాయలకే బియ్యం, తాలుకా వ్యవస్థ నుండి మండల వ్యవస్థ రూపకల్పన, మహిళలకు సమాన ఆస్తి వాటా హక్కు వంటి గొప్ప సంస్కరణలకు నాంది పలికారని కొనియాడారు. చిన్న గ్రామంలో జన్మించి, దేశంలో ఎంతో ప్రఖ్యాతి పొందారని, చరిత్రలో నిలిచిపోయేలా అనేక సాహసోపేతమైన నిర?యాలు తీసుకున్నారన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నీరంతా మద్రాసు వెళ్ళకుండా స్థానిక ఆంధ్ర ప్రాంతానికి తాగునీటి అందించేందుకు కృషి చేసిన మహనీయులు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. రాజకీయ, సినిమా రంగాల్లో తన నైపుణ్యాన్ని ప్రదర్శించారని, క్రమంతప్పకుండా సమయపాలన పాటించేవారని, నేటి సమాజం ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష?, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, సూపరింటెండెంట్లు రామక్రిష?, స్వర?లత, మంజూర్ బాష, సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారి ఖ్యాతిని చాటి చెప్పిన గొప్ప మహనీయులు నందమూరి తారకరామారావు






### -రాయలసీమ జిల్లాలను సస్యశ్యామలం చేసిన మహోన్నత వ్యక్తి
### -కలెక్టరేట్ లో ఘనంగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు
### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. మే 28 . (పల్లె వెలుగు ):**తెలుగువారి ఖ్యాతిని దేశ నలుమూల చాటి చెప్పిన గొప్ప మహనీయ వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కానారేన్స్ హాలులో నందమూరి తారకరామారావు 102వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విష? చరణ్, డిఆర్ఓ రాము నాయక్, పర్యాటక శాఖ అధికారి సత్యనారాయణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ తెలుగు ఖ్యాతిని దేశ నలుమూల వ్యాప్తి చేయడానికి నందమూరి తారక రామారావు గారు ఎంతో కృషి చేశారన్నారు. ఎన్టీఆర్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. ఎన్టీఆర్ గారు గొప్ప నటుడిగా ఎన్నో చిత్రాల్లో నటించారని ఇప్పటికీ కూడా మేజర్ చంద్రకాంత్, మిస్సమ్మ, గుండమ్మ కథ చిత్రాలు అందరి మనస్సుల్లో చిరస్థాయిగా గుర్తు ఉండిపోయాన్నారు. ముఖ్యంగా ఎన్టీఆర్ నుండి సమయపాలన, మంచితనం, ఇచ్చిన మాటను తప్పకపోవడం లాంటి సుగుణాలు వారిలో ఎన్నో ఉన్నాయని...వాటిని యువత సూర్తీగా తీసుకొని వారి జీవితాలకు అన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అదే విధంగా ప్రజల శ్రేయస్సు కోసం పార్టీని స్థాపించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి విశిష్ట సేవలు అందించారని కొనియాడారు.కోస్తా జిల్లాలకు ధీటుగా రాయలసీమ జిల్లాలు ముందుండాలన్న ఆలోచనతో జిల్లాలో పోతిరెడ్డిపాడు, బనకచర్ల ప్రాజెక్టులను నిర్మించి రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు అవిరళ కృషి చేశారని కలెక్టర్ తెలిపారు.జిల్లా సస్యశ్యామలంగా ఉండే విధంగా అప్పట్లో వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దేశ స్థూల దేశీయోత్పత్తి పెంచడానికి ఎంతో దోహద పడిందన్న విషయాలను రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి వారల నుండి తెలుసుకోవడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేసుకున్నారు. జిల్లాకు కలెక్టర్ గా వచ్చినప్పటి నుండి ఎన్టీఆర్ గారి గురించి ఎన్నో విషయాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉదయాన్నే అధికారులకు ల్యాండ్ లైన్ ద్వారా ఫోన్ చేసి పలు అంశాలపై ఆరా తీసేవారని, ప్రతి వారం సంబంధిత మంత్రిని, ప్రిన్సిపల్ సెక్రటరీలను ఇంటికి ఆహ్వానించి రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించేవారని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా ఎన్టీఆర్ నాయకత్వాన్ని కొనసాగిస్తూ వారి సంతతి రాజకీయ, నటన పరంగా ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. నందమూరి తారక రామారావు గారు పిల్లల నుండి పెద్దల వరకు ఆప్యాయంగా, ఆత్మీయతతో పలకరించేవారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న పద్మశ్రీ నందమూరి తారక రామారావు గారికి జయంతి వేడుకలకు విచ్చేసిన వారందరికీ కలెక్టర్ ఈ సందరరేగా ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు సురవ శరణ్యత సంఘం అధ్యక్షుడు గెలివి సహదేవుడు, శ్రీనివాసరెడ్డి, జిల్లా అధికారులు తదితరులు నందమూరి తారకరామారావు గారి గురించి పలు అంశాలను ప్రస్తావించారు.అనంతరం బాల్ భవన్ విద్యార్థినిలు చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. విద్యార్థినిలకు జాయింట్ కలెక్టర్ బహుమతి ప్రధానం చేశారు.







# ఆకలి రహిత ప్రపంచ దినోత్సవ మెగా సేవా కార్యక్రమం ప్రారంభం




**నంద్యాల ప్రతినిధి. మే 28 . పల్లె వెలుగు ):**మే 28వ తేదీ ప్రపంచ ఆకలి రహిత దినోత్సవం సందరరేగా మలబార్ గోల్డ్ గ్రూప్ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆకలి రహిత ప్రపంచ సేవా కార్యక్రమం లో భాగంగా,బుధవారం నంద్యాలలో శ్రీనివాస్ నగర్ మెయిన్ రోడ్ లో ఉన్న మలబార్ గోల్డ్ షోరూం దగ్గర అన్నదాన సేవలను ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవికృష? ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి, ఈ సేవా పథకం పోస్టర్ ను ఆవిష్కరించారు. మలబార్ గోల్డ్ నంద్యాల డైరెక్టర్ మైఈజ్ మాట్లాడుతూ మలబార్ గోల్డ్ గ్రూప్ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా తమ లాభాలలో 5 శాతం నిధులు సేవా కార్యక్రమాలకు కేటాయించి అందులో ఆకలి రహిత ప్రపంచ లక్ష్యం తో 160 కోట్లు ఖర్చు పెట్టి ప్రతిరోజు దేశవ్యాప్తంగా 70 వేల భోజనాలు అందజేస్తున్నారని, గత మూడు సంవత్సరాల కాలంలో రెండు కోట్ల 40 లక్షల భోజనాల అందజేయగా,ఈ ఒక్క సంవత్సరమే అంత మందికి భోజనాలు అందజేయాలని మలబార్ గ్రూప్ చైర్మన్ అహ్మద్ నిర?యిం తీసుకున్నారని తెలిపారు. అంతేకాకుండా మలబార్ ట్రస్టు ద్వారా విద్యార్థులకు ఉపకార వేతనాలు,మహిళా సాధికారత, ఉచిత ఆరోగ్య సేవలు, పర్యావరణ పరిరక్షణ తదితర కార్యక్రమాల కోసం మరో 150 కోట్లు వెచ్చించనున్నట్లు తెలిపారు.డాక్టర్ రవి కృష? ఈ సందరరేగా మాట్లాడుతూ మలబార్ గ్రూప్ పేదల ఆకలి తీర్చడానికి భారీ సేవా కార్యక్రమం చేపట్టడంఅభినందనీయమన్నారు. నంద్యాలలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ప్రశంసనీయమన్నారు. ఈ సందరరేగా డాక్టర్ రవి కృష?ను మలబార్ సంస్థ ప్రతినిధులు సత్కరించారు.ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ నంద్యాల డైరెక్టర్ మైఈజ్ , ప్రత్యేక ఆహ్వానితుడిగా వల్లంకొండ జగన్, నంద్యాల షోరూం మేనేజర్లు సుధాకర్, గోపి, ప్రతినిధులు మన్సూర్, కిషోర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా స్వర్ణాత్సవ మహా కుంభాభిషేకము



**నంద్యాల ప్రతినిధి. మే 28. పల్లె వెలుగు** :నంద్యాల కోదండ రామాలయం నందు 50 సంవత్సరములు పూర్తి అయిన సందరమేులో మహా కుంభాభిషేకం కార్యక్రమము జగద్గురు పుష్పగిరి శంకరాచార్య ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 200 మంది మహిళలకు వడి బియ్యం కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం అగ్ని ప్రతిష్ట, దీక్షాహెూమ ము, గణపతి హెూమము, ప్రదోష పూజ, హారతి, మంత్రపుష్పము వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. భగవత్ సేవా సమాజ్ సభ్యులు భక్తులకు ప్రసాద వితరణ చేశారు.



# మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తాం

**కిలో రెండు రూపాయలకే బియ్యం పథకం ఎన్టీఆర్ ఘనతే**
**సామాన్యుడిగా పుట్టి ఎంతోమందికి ఎన్టీఆర్ ఆదర్శం**
**కాపులకు అన్నివిధాలా రుణాలు అందిస్తాం**
**పేద వాడికి న్యాయం అందించేందుకు ఎన్టీఆర్ నిరంతరం కృషి చేశారు**
**కొత్తపల్లి సుబ్బారాయుడు, ఛైర్మన్, ఏపీ రాష్ట్ర కాపు సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్**

విజయవాడ చీఫ్ బ్యూరో మే 28 పల్లె వెలుగు
సామాన్య కుటుంబంలో పుట్టి ఎంతో ఎత్తుకు ఎదిగిన మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్.టీ.రామారావు నేడు ఎంతో మందికి ఆదర్శప్రాయుడని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్.టీ.రామారావు జయంతి సందర్భంగా బుధవారం కాపు కార్పొరేషన్ కార్యాలయంలో ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఛైర్మన్ మాట్లాడుతూ దేశ, విదేశాల్లో ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు.



పేదవర్గాలకు అండగా ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్.టీ.రామారావుకు దక్కుతుందన్నారు. ఆయన పార్టీని స్థాపించిన 9 నెలల కాలంలోనే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించారన్నారు. ఎన్.టీ.రామారావు ముఖ్యమంత్రి అయ్యాకే ప్రజాప్రతినిధులు గురించి అందరికీ తెలిసిందన్నారు. కిలో రెండు రూపాయలు, ఆడపిల్లకు ఆస్తి హక్కు ఇచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చి, రాష్ట్రంలో రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఎంతోమంది యువతకు రాజకీయ అవకాశాలు కల్పించారన్నారు. సినీ, రాజకీయాల్లో ఎంతో ఎత్తుకు ఎదిగిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్.టీ.రామారావు అని అన్నారు. ఆయనతో పనిచేయడం ఎంతో గర్వకారణం అన్నారు. సినిమాల్లో శ్రీకృష?డిగా, వెంకటేశ్వరస్వామిగా, ఆయన చేసిన పౌరాణిక, సాంఘిక సినిమాలు ఎంతోమందికి ఆదర్శమన్నారు. మేమంతా ఆయన ఆశయాలకు అనుగుణంగా పని చేస్తామన్నారు. ఆయన బాటలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లు పయనిస్తున్నారన్నారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ ఆశయాల అమలుకు ముందుకు సాగుతోందన్నారు. కాపు కార్పొరేషన్ 2014 కు ముందు లేదని ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాకే 2015 సంవత్సరంలో ఏర్పాటు చేశారన్నారు. కాపులను సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందిన వర్గాలతో సమానంగా తీసుకొచ్చే లక్ష్యంగా కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ భరోసా, చంద్రన్న విదేశీ విద్యా దీవెన, దీపం, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్స్ లు అందిస్తున్నామన్నారు.. కాపు కార్పొరేషన్ రిజల్ట్ ఓరియెంటెడ్ గా పని చేస్తుందని, ఒక్క ఏడాది లోగానే ఆ ఫలితాలను చూపిస్తామన్నారు. స్వయం ఉపాధి పథకాలు కోసం అర్హులైన కాపులు అందరికీ రుణాలు ఇప్పిస్తామన్నారు.

ప్రభుత్వం కాపు కార్పొరేషన్ కింద అన్నీ కలుపుకొని రూ. 4,600 కోట్ల బడ్జెట్ కేటాయించిందన్నారు. కాపు భవనాలు 4 చోట్ల తప్ప మిగిలిన చోట కాన్సిల్ చేశారని, రివ్యూ చేసి కాన్సిల్ చేసిన వాటిని పునరుద్ధరిస్తామన్నారు. గృహిణి అనే ఒక కొత్త స్కీమ్ కూడా తేవాలని ప్రభుత్వం యోచిస్తుందని, ఆ పథకం కింద మొత్తం కార్పొరేషన్ ద్వారా మహిళలకు ఆర్థికంగా చిన్న, చిన్న వ్యాపారాలు చేసుకునేలా చేయూత అందిస్తామన్నారు. కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వడంలో ఇబ్బందులు ఉండవని, కూటమి ప్రభుత్వంపై బ్యాంకర్లకు ఎంతో నమ్మకం ఉందన్నారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్.టీ.రామారావు జయంతి సందర్భంగా కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కేకు కట్ చేసి, నివాళులు అర్పించారు.. కార్యక్రమంలో కాపు కార్పొరేష్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. కృష?మూర్తి, ఉద్యోగులు, తదితరలు పాల్గొన్నారు. జారీ చేసినవారు: సంచాలకులు, సమాచార పౌరసంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్

## విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డా: నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు..



పల్లె వెలుగు దినపత్రిక గడివేముల నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలను మండల టిడిపి కన్వీనర్ దేశం సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఈనాటికీ తెలుగుదేశం ఉజ్వలంగా ప్రకాశిస్తుదంటే అది ఎన్టీఆర్ ఆశీర్వాదబలమే తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు 102వ జయంతి సందరరేగా ఘన నివాళి అర్పిస్తున్నా తెలుగుజాతి ఆత్మగౌర్య వాళ్ళని నిలిపిన మన అన్న ఎన్టీఆర్ తారక రామారావు, ఆ మహనీయుడు చేసిన సేవలు పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అనే మూడు అవసరాలను తీర్చడమే తన జీవితాశయంగా భావించిన ధీరోదాత్తుడు అన్న ఎన్టీఆర్, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన దార్శనికుడు ఆయన ఆ మహనీయుడి సంకల్పాన్ని నెరవేర్చేందుకు అహర్నిశలూ కష్టపడుతు పేదల ఆకలి తీర్చేందుకు కిలో రెండు రూపాయల బియ్యాన్ని పథకాన్ని ప్రవేశపెట్టిన మహనీయుడు మన ఎన్టీఆర్ రామారావు గారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేశం నరేంద్రనాథ్ రెడ్డి, గడివేముల శ్రీ మూల పెద్దమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ దేశం రమణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్, ఆలీ భాష, షఫీ, టిడిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు కార్యక్రమం నిరంతర ప్రక్రియ

**జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా**

కర్నూలు పల్లె వెలుగు ...ఓటరు నమోదు కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని, అర్హులైన వారు ఓటర్ గా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు..బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు..ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి పోలింగ్ స్టేషన్ కు బిఎల్ఓ ప్రభుత్వం తరఫున ఉంటారని మరియు రాజకీయ పార్టీల తరఫున బిఎల్ఎ ద్వారా అర్హులైన వారితో దరఖాస్తు చేయించి ఓటర్ గా నమోదు ను చేయించాలని తెలిపారు. ఆన్ లైన్ ద్వారా ఎప్పుడైనా ఓటర్ నమోదు చేయించుకోవచ్చని ప్రతినిధులకు తెలియజేశారు. ఆన్ లైన్ ఓటర్ నమోదు కు సంబంధిత ఓటర్ ఫోన్ నెంబర్ కు వన్ టైం పాస్వర్డ్ వస్తుందని, దాని ద్వారా ఓటర్ నమోదు జరుగుతుందని తెలియజేశారు.బి ఎల్ ఓ ల ద్వారా 15 రోజులకు ఒకసారి పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటరు నమోదు ప్రత్యేక కార్యక్రమం కూడా చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఈ ఆర్ ఓ లు ప్రతి కాలేజీకి వెళ్లి 18 సంవత్సరాలు నిండిన యువత నుండి అప్లికేషన్లు తీసుకొని వారిని ఓటర్లుగా నమోదు చేసే ప్రక్రియ చేపడతామని తెలిపారు. ఒక కుటుంబంలోని ఓటర్ లు అందరూ ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలాగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఒకవేళ ఆ విధంగా లేనిచో సంబంధిత ఫార్మ్ ద్వారా వారిని ఒకే పోలింగ్ స్టేషన్లో చేర్చే చర్యలు తీసుకుంటామని తెలిపారు. హిజ్రాల కు ఓటు హక్కును కల్పించామని, మిగిలిన వారి చిరునామాలు అన్నీ సేకరించుకొని ప్రత్యేక డ్రైవ్ ద్వారా ఓటు హక్కు కల్పించడానికి కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు నమోదు కార్యక్రమం లో పాల్గొని ఓటరుగా నమోదు చేసుకునే విషయాన్ని ప్రభుత్వం ప్రచారం చేస్తుందని, అలాగే రాజకీయ పార్టీలు కూడా ప్రచారం చేయాలని రాజకీయ పార్టీ ప్రతినిధులను కోరారు. సమావేశంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున మాలిక్ బాషా, భారతీయ జనతా పార్టీ తరఫున సాయి ప్రదీప్, బహుజన్ సమాజ్వాది పార్టీ తరఫున అరుణ్ కుమార్, జనసేన పార్టీ తరఫున మంజునాథ్, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా తరపున రామకృష్ణ పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ కీర్తిప్రతిష్టలు అజరామరం



**- బృంద సూర్తితో ఎన్టీఆర్ (జిల్లా) కీర్తిని ఇనుమడింపజేద్దాం**
**- ఎన్టీఆర్ ఆశయాల సూర్తితో పేదలకు సేవలందిద్దాం**
**- స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాల సాధనకు సమష్టిగా కృషిచేద్దాం**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ఎన్టీఆర్ జిల్లా, మే 28, 2025 సాధారణ ఉద్యోగిగా కళామతల్లి ముద్దుబిడ్డగా పేద ప్రజల గుండె చప్పుడుగా క్రమశిక్షణతో జీవితాన్ని కొనసాగిస్తూ స్వర్గీయ నందమూరి తారకరామారావు అందుకున్న కీర్తిప్రతిష్టలు అజరామరమని, ఆయన్ను సూర్తిగా తీసుకొని పేదలకు సేవలందించడం ద్వారా ఎన్టీఆర్ జిల్లాకు మరింత ఖ్యాతిని తీసుకొద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. పూర్వ ముఖ్యమంత్రి కళామతల్లి ముద్దుబిడ్డ స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతిని పురస్కరించుకొని బుధవారం కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తొలుత ఎన్టీఆర్ జీవిత విశేషాలపై జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను కలెక్టర్ ప్రారంభించి అనంతరం కళాక్షేత్ర నాట్య అకాడమీ, భాగవతుల వెంకటరామ శర్మ శిష్యబృంద సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు జాతి గర్వపడే విధంగా స్వర్గీయ నందమూరి తారకరామారావు అమలుచేసి విప్లవాత్మక పరిపాలనా సంస్కరణలు సూర్తిదాయకంగా నిలిచాయన్నారు. పేదలకు పట్టెడన్నం పెట్టాలనే లక్ష్యంతో రూ. 2కే కిలోబియ్యం పథకంతో పాటు మండల విధానం ద్వారా పరిపాలనను ప్రజలకు చేరువచేయాలనే ఉద్దేశంతో సాహసోపేత నిర?యాలను తీసుకున్న మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు.

సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన ఎన్టీఆర్ ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి కళారంగంలో ప్రవేశించారన్నారు. నవరస నటనా చాతుర్యంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ నటనకే వన్నె తెచ్చారన్నారు. దివిసీమ ఉప్పెన రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టినప్పుడు ప్రజలను ఆదుకునేందుకు సామాజిక స్పృహ కలిగిన కళాకారుడిగా జోలు పట్టి విరాళాలు సేకరించి బాధితులకు అండగా నిలిచారన్నారు. రాజకీయ నాయకుడిగా రంగప్రవేశం చేసి అతి తక్కువ సమయంలోనే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రజా కేంద్రీకృత పరిపాలన సాగించారన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లుగా భావించి పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రిగా ఆయన తీసుకున్న నిర?యాలు నేటికీ చిరస్థాయిగా కొనసాగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ చూపిన మార్గంలో పరిపాలన అందిస్తూ స్వరా?ంధ్ర సాధనకు కృషిచేస్తున్నారన్నారు. ఎన్టీఆర్ సూర్తితో ప్రతిఒక్కరూ రాష్ట్రాభివృద్ధికి పునరంకితమై, పేదరికం లేని సమాజం కోసం పాటుపడాల్సిన అవసరముందని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. తెలుగు జాతి ఖ్యాతికి ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చిన మహనీయుడు:

తెలుగుజాతి ఖ్యాతికి ప్రపంచ స్థాయిలో గుర్తించి తెచ్చిన మహనీయుడు స్వర్గీయ ఎన్టీఆర్ అని నాట్యాచార్యులు భాగవతుల వెంకటరామ శర్మ అన్నారు. ఎన్టీఆర్ ఆశయాల సూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి అన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఎన్టీఆర్ జీవితంలోని కీలక ఘట్టాలను వివరించారు. ఈ కార్యక్రంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, పర్యవేక్షకులు ఎం.దుర్గాప్రసాద్, డీఐపీఆర్వో యు.సురేంద్రనాథ్, డీపీఆర్వో ఎస్వీ మోహనారావు, డివిజనల్ పీఆర్వో కె.రవి, మీడియా సమన్వయకర్త వీవీ ప్రసాద్, డీఈవో యూవీ సుబ్బారావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, ఎర్త్ హీరోస్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ భన్సీ, డిప్యూటీ డైరెక్టర్ చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

## యోగా ప్రతిఒక్కరిలో దినచర్య కావాలి

**ఎంపీడీఓ మేరి**



కొత్తపల్లి- పల్లె వెలుగు : ప్రతిఒక్కరిలో యోగా దినచర్యకావాలని ఎంపీడీఓ మేరి సూచించారు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందరరేగా మండల కేంద్రంలోని వెన్నెల గార్డెన్స్ నందు బుధవారం ఆయూష్ డాక్టర్ జమానుల్ల ఆధ్వర్యంలో యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రతి రోజు యోగా చేయడం అలవాటుచేసుకోవాలని సూచించారు. యోగా చేయడం వల్ల ఆరోగ్య కరంగా ఉండవచ్చునన్నారు. కార్యక్రమంలో డీప్యూటీ తహసీల్దార్ పెద్దన్న, ట్రైనర్లు అన్నమ్మ, శైలజ, సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ హాస్పిటల్స్ గుర్తింపు రద్దు చేయాలి.

**300 నుండి 500 టోకెన్ ఫీజు వసూలు చేస్తున్న అవినీతి హాస్పిటల్స్**
**రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ డిమాండ్**

ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మే 28 స్థానిక ప్రొద్దుటూరు పట్టణంలోని ప్రైవేట్ హాస్పిటల్స్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా హాస్పిటల్స్ కు వచ్చే పేషెంట్ దగ్గర నుంచి 300 నుండి 500 వరకు టోకెన్ ఫీజు వసూలు చేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఏ హాస్పిటల్స్ లో గాని పార్కింగ్ ప్లేస్ కానీ పేషెంట్స్ వెయిటింగ్ చేసేదానికి వెయిటింగ్ హాల్ కానీ వాష్రూమ్స్ కూడా కొన్ని హాస్పిటల్స్ లో లేకపోవడం చాలా బాధాకరం అమాయక ప్రజలను మోసం చేయడంలో ప్రొద్దుటూరులోని ప్రైవేట్ హాస్పిటల్ పూర్తిగా నిమగ్నమైనాయని వారు తెలియజేశారు, మరికొన్ని హాస్పిటల్స్ లో ఎవరైనా ఆపదలో ఉన్న మనిషిని లోపలికి తీసుకోవడానికి స్ట్రక్చర్ కూడా లేకపోవడం చాలా బాధాకరం అదేవిధంగా ఫైర్ సేఫ్టీ హాస్పిటల్స్ లో ఎటువంటి బిఎస్సి నర్సింగ్ జి ఎన్ ఎం వంటి అర్హత కలిగిన విద్యార్థులు ఏ ఒక్క ప్రైవేట్ హాస్పిటల్లో లేకపోవడం ప్రైవేట్ హాస్పిటల్స్ కు అవమానం అని వారు విమర్శించారు, క్వాలిఫైడ్ స్టాఫ్ ను పెట్టుకుంటే వారికి ఎక్కువ జీతాలు ఇవ్వాల్సిగా ఉంటుందని ఏమి చదవని ట్రైనింగ్ తీసుకున్న వారిని హాస్పిటల్స్ లో ఉంచుకొని తక్కువ జీతాలతో సరిపెడుతూ నిబంధనలు తుంగలో తొక్కుతూ లక్షల రూపాయలు వారి అకౌంట్లో జమ చేసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా సిటీ స్కానింగ్ సెంటర్లు



ఈరోజు ఎటువంటి నోటీసు బోర్డులో ఫీజులు వివరాలు పెట్టకుండా వారి ఇష్టానుసారంగా 5000 నుండి 10000 రాబడుతూ ప్రజల సొమ్మును దోచుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, కూలి నాలి చేసుకున్న ప్రజలు ఇంత అమౌంట్ కట్టవలసి వస్తే వారు ఏ విధంగా అమౌంట్ చెల్లిస్తారని వారు తెలియజేశారు, ప్రైవేట్ హాస్పిటల్స్ లో క్వాలిఫైడ్ స్టాఫ్ లేకుండా పార్కింగ్ ప్లేస్ లేకుండా ఫైర్ సేఫ్టీ లేకుండా కనీస స్ట్రక్చర్ లేకుండా అపార్ట్మెంట్లలో షాపింగ్ కాంప్లెక్స్ లలో ఇండ్లలో ఆర్ఎంపీ డాక్టర్లు కూడా ఎంబిబిఎస్ డాక్టర్ల మాదిరి వైద్యం నిర్వహిస్తున్న ప్రొద్దుటూర్ పట్టణంలోని హాస్పిటల్స్ పై జిల్లా డిఎంహెచ్ఓ గారు జిల్లా కలెక్టర్ గారు చర్యలు తీసుకొని ఇటువంటి అవినీతి అక్రమాల హాస్పిటల్ ను గుర్తింపు రద్దు చేయాలని ఈ సందరరేగా తెలియజేస్తున్నాం లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని ఈ సందరరేగా తెలియజేస్తున్నాం.......

## యుద్ధం ఆపడానికి ఉక్రెయిన్ కు కండిషన్లు పెట్టిన పుతిన్

గత మూడేళ్లుగా కొనసాగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి తెరదించే దిశగా కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ భీకర పోరును ఆపేందుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తాజాగా అంగీకరించినట్లు తెలుస్తోంది. అయితే, ఇందుకు ఆయన పలు కఠినమైన షరతులు విధించినట్లు రాయిటర్స్ వార్తా సంస్థ తన కథనంలో పేర్కొంది. ఉక్రెయిన్ ఎట్టిపరిస్థితుల్లోనూ నాటో కూటమిలో చేరకూడదన్నది పుతిన్ ప్రధాన డిమాండ్‌గా ఉంది. నాటో విస్తరణను తక్షణమే నిలిపివేయాలని, ఈ మేరకు లిఖితపూర్వక హామీ ఇవ్వాలని ఆయన కోరుతున్నారు. ఉక్రెయిన్‌తో పాటు జార్జియా, మోల్డోవా

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు..

**ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించిన కర్నూల్ డిఎస్పి జె . బాబు ప్రసాద్.**



కర్నూలు పల్లె వెలుగు..తెలుగు ప్రజల కోసం పాలనాపరంగా పలు సామాజిక సంస్కరణలు, అమలు చేసిన ఘనత దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకే దక్కుతుందని, కర్నూల్ డిఎస్పి జె . బాబు ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ చలనచిత్ర నటుడు నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ చిత్రపటానికి కర్నూల్ డిఎస్పి జె . బాబు ప్రసాద్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందరరేగా కర్నూల్ డిఎస్పి జె . బాబు ప్రసాద్.మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అనేక సేవలందించడంతో పాటు చలనచిత్రాల్లో, నిజజీవితంలోనూ తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని, కీర్తిని ప్రపంచ వేదికపై చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు.ఎన్టీఆర్ తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నారాయణ, ఏఆర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు పండించిన పొగాకు ను తక్షణమే కొనుగోలు చేయాలి.

## పొగాకు కంపెనీ లను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య

కర్నూలు పల్లె వెలుగు ......జిల్లాలో రైతులు పండించిన పొగాకు ను తక్షణమే కొనుగోలు చేయాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య పొగాకు కంపెనీ లను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లోని కానారేన్స్ హాల్ లో పొగాకు కొనుగోలు కంపెనీల ప్రతినిధులు, జిల్లా వ్యవసాయాధికారి,వ్యవసాయ శాఖ అధికారులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు.. ఈ సందరరేగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు పండించిన పొగాకును తక్షణమే కొనుగోలు చేయాలని పొగాకు కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు, రైతు పండించిన పొగాకు వర్షాల కారణంగా తడిస్తే పొగాకు క్వాలిటీ తగ్గుతుందని కావున తక్షణమే పొగాకు కొనుగోలు చేసి రైతులకు సహకరించాలని జాయింట్ కలెక్టర్ పొగాకు కంపెనీల ప్రతినిధులకు తెలియజేశారు, (సిరి పొగాకు) కు సంబంధించి కొనుగోలు కేంద్రాన్ని ఎక్కువ పంట పండించిన ప్రాంతాల్లో ఏర్పాటు చేసి పొగాకు కొనుగోలు చేయాలని %౹౼× జశీఎజూఖఅం% ని ఆదేశించారు. బీడి పొగాకు , నాటురకం పొగాకు ను కూడా పూర్తిగా కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు.ఈ విషయం పై పొగాకు కంపెనీ ప్రతినిధులు రైతుల వద్ద నుండి పొగాకును కొనుగోలు చేసిన తక్షణమే రైతు నుండి పొగాకును కంపెనీలకు తరలించుకోవాలని కంపెనీ ప్రతినిధులకు జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా



వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి,సహాయ వ్యవసాయ సంచాలకులు సాలు రెడ్డి, కర్నూలు డివిజన్ మండల వ్యవసాయ అధికారులు, వివిధ పొగాకు కొనుగోలు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు .

# ఉమ్మడి జిల్లా సమస్యలు టీడీపీ మహానాడులో చర్చించాలి

## పిడిఎస్ యు డిమాండ్

కడప పల్లె వెలుగు ప్రతినిధి మే 28 కడప లో జరుగుతున్న టిడిపి మహానాడులో ఉమ్మడి జిల్లాకు సంబంధించిన సమస్యలు ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు పరిష్కరించే దానికి చొరవ చూపి చర్చించాలని పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న డిమాండ్ చేశారు. కడప నగరంలో బుధవారం పిడిఎస్ యు రాయలసీమ ప్రాంతీయ **కార్యాలయంలో సమావేశంలో మాట్లాడుతూ..**

యోగి వేమన విశ్వవిద్యాలయం,ఆర్కిటెక్చర్ విశ్వవిద్యాలయాల్లో గత సంవత్సరం ఎన్నికల నోటిఫికేషన్ చివరి తేదీ వరకు కూడా అక్రమంగా మాజీ సియం జగన్మోహన్ రెడ్డి బామ్మర్ది ఈ.సి. సురేంద్రనాథ్ రెడ్డి,ఆర్కి టెక్చర్ రిజిస్ట్రార్ గా వుంటూ తన రాజకీయ బలంతో అక్రమంగా 250 మందిని బోధనేతర సిబ్బందిగా ఎలాంటి నోటిఫికేషన్



లేకుండా,ఎటువంటి రిజర్వేషన్ లేకుండా అడ్డగోలుగా కోట్లాది రూపాయలు తీసుకొని అక్రమ పద్ధతిలో నియామకాలు చేపట్టారని,ఇప్పటికి ఆయా వర్సిటీల అకౌంట్ ల నుండి వారికి నిబంధనలకు విరుద్ధంగా జీతాలు వారికీ ఇస్తున్నారు, ప్రస్తుతం ఉన్న ఇంచార్జ్ వీసీలు,రిజిస్ట్రార్ లుకు తెలిసినా కూడా ప్రభుత్వానికి తెలపకుండా ప్రేక్షక పాత్ర వహిస్తున్నారన్నారు .

అదే విధంగా కడప,అన్నమయ్య జిల్లా ప్రజల చిరకాల కల కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం పూర్తి చేసి, ఇక్కడ ఇంజనీరింగ్, డిగ్రీ, పోలిటెక్నిక్ చదివిన విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం.వేల ఎకరాల్లో వున్న కొప్పర్తి పారిశ్రామికవాడలో పరిశ్రమలు ఏర్పాటి చేయాలి. ఇక్కడా ఇప్పటికే అన్ని మౌలిక వసతులు వున్నాయిని, ఎయిర్పోర్ట్, రైల్వే, రోడ్ అన్ని వస్తాలు ఉన్నాయన్నారు. అదే విదంగా అన్నమయ్య జిల్లా రాయచోటి జిల్లా కేంద్రంగా మాత్రమే పేరుకే వుంది, కానీ కావాల్సినంత భూమి, నీరు అన్ని మౌలిక వసతులు వున్నాయిని, అక్కడ పారిశ్రామికంగా అభివృద్ధికి ప్రణాళికలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కడప,అన్నమయ్య జిల్లా పిడిఎస్ యు జిల్లా నాయకులు అఖిల్ నాయుడు, రాజా, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బుడగజాంగల పిల్లలను చదువనిద్దాం





## -పిల్లలను బిక్షాటన చైయనియవద్దు ప్రభుత్వం చదివిస్తుంది

## -బుడగజాంగల జిల్లా అధ్యక్షులు శిరసాల జంబన్న

నంద్యాల ప్రతినిధి. మే 28 .పల్లె వెలుగు ):నంద్యాల జిల్లాలో ఎక్కడైనా బుడగజాంగల పిల్లలు కనబడితే వారిని చదివించుటకు ప్రభుత్వము ఎంతో సహాయము చేయుచున్నది. చదువు కొనే వారికీ ఉచితముగా మంచి భోజనము, సబ్బులు,బట్టలు కంప్యూటర్, టైలరింగ్, మినరల్ వాటర్, స్నానానికి వేడినీళ్లు మొదలగు సౌకర్యలు హాస్టల్ నిర్వాహకులు ఏర్పాటు చేసివున్నారు .నంద్యాల పట్టణం వైయస్ నగర్ బుడగ జంగాల హాస్టల్ ఏర్పాటు చేశారు.ఈ యొక్క హాస్టల్ ను మన బుడగజాంగల తల్లి దండ్రులు తమ పిల్లలను చేర్పించండి.మగ పిల్లలకు, ఆడపిల్లలకు వేరువేరుగా వసతులు ఏర్పాటు చేశారు అని జంబన్న తెలిపారు. మన పిల్లలను బిక్షాటన చేయానియొద్దని మనకు ప్రభుత్వం త్వరలో క్యాస్ట్ కూడా వస్తుందని, మన పిల్లలకు ప్రత్యేక హాస్టల్ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు మంజూరు చేసారని మనము సద్వినియోగము చేసుకొని బాగా చదివించాలని బుధవారం నంద్యాల, ఆళ్లగడ్డ, కోవెలకుంట్ల, బనగానపల్లె, బేతంచెర్ల బుడగ జంగాల కాలనీలను తిరిగి ప్రచారము చేశారు. ఈ కార్యక్రమములో జిల్లా కార్యదర్శి శిరసాల సుంకమ్మ, స్టార్ సొసైటీ సిబ్బంది రాజేశ్వరమ్మ, నాగలక్ష్మి, సుబ్బరాయుడు పాల్గొన్నారు.



# మొక్కలు నాటండి.. పర్యావరణాన్ని కాపాడండి..





బద్వేల్ మే 28 పల్లె వెలుగు : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో సిపిఐ పట్టణ మహాసభలు జరుగుతున్న నేపథ్యంలో బద్వేల్ పట్టణంలో ఉన్నటువంటి పార్టీ సభ్యులు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని రాష్ట్ర జిల్లా పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా బద్వేల్ పట్టణంలో దాదాపు 1000 మొక్కలు నాటాలని లక్ష్యంతో ఈరోజు మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ వీరశేఖర్ పాల్గొని చెట్లను కాపాడండి పర్యావరణాన్ని పరిరక్షించండి అని సిపిఐ పార్టీ చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రతి ఒక్క పార్టీ సభ్యుడు మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు బద్వేల్ పట్టణంలో ఉన్నటువంటి మొక్కలన్ని మాయమైపోతున్నాయని దానికి కారణం దగ్గర్లో ఉన్న సెంచరీ ఫ్యాక్టరీ సమస్యగా మారిందని ఫ్యాక్టరీలోకి అనుమతిలేని చెట్ల మొక్కలను తీసుకోవడం తద్వారా బద్వేల్ నియోజకవర్గం లో చెట్టు అనేది లేకుండా పోతుందని దీని అరికట్టడంలో అధికారులు విఫలమయ్యారని సెంచరీ ఫ్యాక్టరీకి అనుమతి ఉన్నటువంటి మొక్కలనే తీసుకోవాలని మిగతా మొక్కలను తీసుకోకుండా ఉండటం వలన కనీసం మొక్కలైన మిగులుతాయని ఆయన అన్నారు ఇప్పటికైనా సెంచరీ ఫ్యాక్టరీ లోకి వెళుతున్న మొక్కలపై అధికారులు దృష్టి పెట్టి అక్కడ జరిగే అక్రమ మొక్కల రవాణాను అరికట్టాలని ఆయన అధికారులకు సూచన చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బాలు నాగరాజు పార్టీ సభ్యులు రామసుబ్బారెడ్డి ఓబుళపతి నరసయ్య భాష పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు


# జోహార్ ఎన్టీఆర్..

మద్రిపాడు మే 28 పల్లె వెలుగు : తెలుగువారి ఆరాధ్య దైవాలైన శ్రీరాముడుగా శ్రీక ృష?డుగా ప్రజల హ ృదయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానం పొందిన తెలుగు జాతి గర్వించదగిన మహానటుడు, పేద ప్రజల కోసం కిలో రెండు రూపాయలు బియ్యం పథకం ప్రవేశపెట్టి అన్నదాత గా, పరిపాలనా సౌలభ్యం కోసం మండల వ్యవస్థను అమలుపరిచి తెలుగు భాషకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చి ప్రఖ్యాతిగాంచిన నందమూరి తారక రామారావు చిరస్మరణీయుడని మద్రిపాడు ఇంచార్జ్ గ్రంథ భాండాగారి డి నారాయణరావు పేర్కొన్నారు వేసవిజ్ఞాన తరగతుల 31వ రోజైన బుధవారం నాడు మద్రిపాడు గ్రంథాలయంలో రామారావు గారి 102 వ జయంతి సందరరేగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది కార్యక్రమంలో విద్యార్థులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు



# ప్రారంభమైన కాశీవిశ్వేశర స్వామి విగ్రహ ప్రతిష్ట





కొత్తపల్లి- పల్లె వెలుగు : మండలంలోని పెద్ద గుమ్మడాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన కాశీ విశ్వేశ్వర స్వామివార్ల ఆలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు బుధవారం ప్రారంభం అయ్యాయి. మొదటిరోజు ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, రుత్విక్ వరుణపూజ, మాత ృకాపూజనం, నాంది పూజ, రక్షా సూత్రధారణం, పంచగవ్య మేళన, ప్రోక్షణ, ప్రాశనం. ప్రధాన కలశ స్థాపన, నవగ్రహ, వాస్తు మండలారాధన, యంత్రాభిషేకం, మహా మంగళహారతి వంటి విశేష పూజలను వేధ పండితులు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే సాయంకాలం యాగశాల ప్రవేశం, అంకురార్పణ, గ్రామోత్సవం, అగ్ని ప్రతిష్టాపన, దీక్ష హోమం, జలాధివాసం, మంత్రపుష్పం, మంగళ హారతి పూజల అనంతరం తీర్థ ప్రసాదం, ఆశీర్వచనం పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# ప్రజారోగ్యానికి ఎటువంటి భంగం కలగకుండా పందుల పెంపకానికి పెంచేలా చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



ఏలూరు, చీఫ్ బ్యూరో మే, 28:పల్లె వెలుగు ప్రజారోగ్యాన్ని ద ృష్టిలో ఉంచుకుని జనావాసాలలో పందులు విచ్చలవిడిగా సంచరించకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం పందుల బెడద నియంత్రణ జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది . ఈ సందరరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ హై కోర్ట్ ఆదేశాలు, ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా ప్రజారోగ్యానికి ఎటువంటి భంగం కలగకుండా పందుల పెంపకాన్ని జనావాసాల నుండి ఊరి చివర మార్పు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పందుల పెంపకంనకు ఊరి చివర పశువుల షెడ్లు ఏర్పాటుచేయాలని, పెంపకందార్ల పునరావాసానికి కు ప్రభుత్వ పథకాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పందుల పెంపకందార్లతో సమావేశం ఏర్పాటుచేసి పారిశుద్ధ్యం, ప్రజారోగ్యాన్ని ద ృష్టిలో ఉంచుకుని జనావాసాలలో పందుల సంచారం లేకుండా ఊరిచివర పందుల పెంపకం చేపట్టేలా వారికి అవగాహన కలిగించాలని, వారి సమస్యలు తెలుసుకుని, నిబంధనల మేరకు వారి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ భానుప్రతాప్ మాట్లాడుతూ ఏలూరు నగరంలోని పోణంగి కంపోస్ట్ యార్డు వద్ద పందుల పెంపకంనకు కొంత స్థలమును గుర్తించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. మాలిని, ఎస్సీ కార్పొరేషన్ ఈడి ఎం. ముక్కంటి, ఏలూరు తహసీల్దార్ శేషగిరిరావు, ఏలూరు జిలాల్లోని పురపాలక సంఘాల కమిషనర్లు, పశుసంవర్ధక శాఖ

# నాలుగు పర్యాటక కేంద్రాల్లో యోగాపై అవగాహన..

## ఈనెల 29న ద్వారకాతిరుమల లో యోగాసనాలపై అవగాహన కార్యక్రమం.. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..



ఏలూరుచీఫ్ బ్యూరో,మే,28: పల్లె వెలుగు యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా పర్యాటకశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నాలుగు ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో యోగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు మెరుగైన జీవన విధానం, ఆరోగ్య ప్రయోజనాల కోసం యోగా ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరికి వివరించి యోగాసనాలపట్ల ఆసక్తి కల్పించేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఈనెల 29వ తేదీ గురువారం ద్వారకాతిరుమల పుణ్యక్షేత్రంలో హరిత హోటల్ వద్ద, జూన్ 5వ తేదీన పోలవరం మండలం పట్టిసీమ రివర్ ఇన్ రిసార్ట్ వద్ద, జూన్ 11వ తేదీన జంగారెడ్డిగూడెం గురవాయిగూడెంలోని మద్ది ఆంజనేయస్వామి దేవాలయం వద్ద, జూన్ 18వ తేదీన కామవరపుకోట మండలం జీలకర్రగూడెం, గుంటుపల్లి బౌద్ధరామాల వద్ద ఆయా తేదీల్లో ఉదయం 7 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు యోగాసనాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి పర్యాటక కేంద్రంలో పెద్దసంఖ్యలో ప్రజలు యోగా కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ప్రజా ప్రతినిధులు, స్వఛరేధ సంస్థ ప్రతినిధులు, స్థానిక ప్రజలందరిని ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసేలా అన్ని శాఖల అధికారులందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# తెలుగు వారి ఖ్యాతిని ఖండంతరాలు వ్యాపింపజేసిన గొప్ప మహనీయుడు ఎన్టీఆర్

## ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



మహానంది మే 28 పల్లె వెలుగు:- తెలుగు వారి ఖ్యాతిని ఖండంతరాలు వ్యాపింపజేసిన గొప్ప మహనీయుడు ఎన్టీఆర్ అని మహబూబ్ దౌల పేర్కొన్నారు.మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని ఎంపీడీవో కార్యాలయంలో మొదటిసారిగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించారు.ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి ఎంపీడీవో పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశానుసారం ఎన్టీఆర్ జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించామన్నారు.ఎన్టీఆర్ గొప్ప నటుడిగా,ఎన్నో చిత్రాల్లో నటించారని ఇప్పటికీ ఆ చిత్రాలు అందరి మనస్సుల్లో చిరస్థాయిగా గుర్తు ఉండిపోయాన్నారు.ముఖ్యంగా ఎన్టీఆర్ నుండి సమయపాలన,మంచితనం, ఇచ్చిన మాటను తప్పకపోవడం లాంటి సుగుణాలు వారిలో ఎన్నో ఉన్నాయని,వాటిని యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.ప్రజల శ్రేయస్సు కోసం పార్టీని స్థాపించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి విశిష్ట సేవలు అందించారని కొనియాడారు.సంక్షేమ పాలకుడిగా అనేక సంస్కరణలకు స్వీకారం చుట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు.ఈ కార్యక్రమంలో ఈవోఆర్డి నాగేంద్రుడు,ఏవో శ్రీనివాస్ రెడ్డి,ఏపీవో మల్లికార్జున,ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది,పంచాయతీ సెక్రెటరీలు,పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహాపురుషుడు.



## సంక్షేమానికి, సినీరంగానికి కొత్తబాటలు వేసిన సంఘసంస్కర్త స్వర్గీయ నందమూరి తారక రామారావు జీవితం స్ఫూర్తిదాయకం.
## జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి

**భీమవరం చీఫ్ బ్యూరో మే 28 పల్లె వెలుగు** బుధవారం జిల్లా కలెక్టరేటు పిజిఆర్ యస్ సమావేశం మందిరంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు ఘనంగా పండుకు వాతావరణం లో నిర్వహించడం జరిగింది. తొలుత యన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి, తదితరులు ఘననివాళులు అర్పించారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఏటా మే 28వ తేదీన మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని రాష్ట్ర వేడుకగా నిర్వహించుకోవాలని పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసిందన్నారు. యన్టీఆర్ అసాధారణ జీవితం, దూరద ృష్టితో కూడిన ఆయన నాయకత్వంతో ఆంధ్రప్రదేశ్‌పై తిరుగులేని ముద్రవేశారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు అని, ఈ రోజు అందరూ యన్టీఆర్ ను స్మరించుకుంటారన్నారు. భారతదేశ రాజకీయాలలో చెరగని శాశ్వత ముద్రవేశారని, తమిళనాడులో యంజిఆర్, ఆంధ్రప్రదేశ్ లో యన్టీఆర్ రాజకీయాలలో కొత్త బాటలు వేసి బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి, అభివ ృద్ధికి తనదైన ముద్ర వేశారని అన్నారు. బడుగు, బలహీనవర్గాల ఇబ్బందులు తొలగించేందుకు కరణాల వ్యవస్థను రద్దుచేసి విఆర్వో వ్యవస్థ తీసుకువచ్చారని అన్నారు. మండలాలు, మండల ప్రజా పరిషత్తు, జిల్లా ప్రజా పరిషత్తులు ద్వారా సంక్షేమం, అభివ ృద్ధి ప్రజల చెంతకు తీసుకువచ్చి, ప్రజలు మెచ్చుకునే స్థాయిలో సేవలు అందించారన్నారు. కిలో రూ.2 బియ్యం, నిరుపేదలకు ఇంటి నిర్మాణాలు, అతి చౌకగా జనతా వస్త్రాలు, పింఛన్లు, పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో నిరుపేద వర్గాల ప్రజలకు మంచి లబ్ధిని చేకూర్చారన్నారు. రాష్ట్రం అభివ ృద్ధి చెందాలంటే మహిళల అభివ ృద్ధి చెందాలని ఆడవారికి రిజర్వేషన్లు కల్పించి రాజకీయాలు, విద్య, ఉపాధి, ఉద్యోగ, స్థానిక సంస్థలు, చట్టసభలలో సముచిత స్థానాలు కల్పించారని అన్నారు. మహిళలకు ప్రత్యేకంగా తిరుపతిలో పద్మావతి మహిళా యూనివర్సిటీ స్థాపించి మహిళలు విద్యకు పెద్దపీట వేశారని అన్నారు. మహిళలకు ఆస్తిలో 50 శాతం వాటా ఇవ్వాలని చట్టం చేసి పగడ్బందీగా అమలు చేశారని అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ రైతు కుటుంబంలో జన్మించి అంచెల అంచెలుగా ఎదిగిన వ్యక్తి అన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్టీఆర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. తెలుగు ప్రజల హ ృదయాలలో ఎన్టీఆర్ స్థిరస్థాయిగా నిలిచిపోయరని చెప్పారు. ఎన్టీ రామారావు పేద ప్రజల కోసం రెండు రూపాయలకే కిలో బియ్యం ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ రాజకీయంగా ప్రవేశం తరవాత పేద ప్రజలు ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ప్రజలలో ధైర్యం నింపారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు. యన్టీఆర్, జయప్రకాష్ నారాయణ, తదితర నాయకులు జీవిత విశేషాలు యూట్యూబ్లో డౌన్లోడు చేసుకుని యువత అధ్యయనం చేస్తే సివిల్స్, ఉన్నత చదువులకు, ఉద్యోగాలు పొందుటకు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. అలాగే దేశానికి, రాష్ట్రానికి, పుట్టిన గ్రామానికి సేవలు అందించుటకు మంచి స్ఫూర్తి కలుగుతుందని జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. యన్టీఆర్ జయంతి సందరరేగా జిల్లా కలెక్టరేటు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ ఫోటో ఎగ్జిబిషన్ ను జిల్లా కలెక్టర్, జాయింటు కలెక్టరు, అధికారులు తిలకించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి



యం.వెంకటేశ్వర్లు, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, మాజీ పురపాలక సంఘం ఛైర్పర్సన్ మెరగాని నారాయణమ్మ, టిడిపి నాయకులు మరపట్ల శ్యాంబాబు, యండి.షభీనా, మాదాసి కనకదుర్గ, మద్దుల రాము, దొంగ వెంకటేశ్వర రావు, విద్యార్థిని, విద్యార్థులు, యన్టీఆర్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# నిత్యం యోగా చేయడం ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు



**మహానంది మే 28 పల్లె వెలుగు ):-** నిత్యం యోగా చేయడం ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని ఎంపీడీవో మహబూబ్ దౌలా పేర్కొన్నారు.మహానంది మండల కేంద్రం తిమ్మాపురం,మహానంది,గాజులపల్లి గ్రామాల్లో యోగా శిక్షకులు పంచాయతీ సెక్రెటరీలు,సచివాలయ సిబ్బందికి యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.ప్రతి ఒక్కరు యోగాను దైవనందిన జీవితంలో ఒక భాగం చేసుకోవాలన్నారు.యోగంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు యోగ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పొలం పనుల్లో.. రైతులు బిజీ బిజీ
## వానలు రాకతో రైతుల్లో ఆనందం



**పాములపాడు, మే 28, పల్లె వెలుగు :-** నంద్యాల జిల్లా పాములపాడు మండలంలో రైతులు ఖరీఫ్ సాగుకు సన్నద్ధమవుతున్నారు. వ్యవసాయ పనులకు అవసరమైన పనిముట్లు సమకూర్చుకోవడంలో బిజీగా కనిపిస్తున్నారు. ఈ ఏడాది తొలకరి వర్షాలు విస్తారంగా కురిశాయి. దీంతో ఆదివాసీ రైతులు వేసవి దుక్కులు చేసుకుని నాట్లు వేసేందుకు సిద్ధపడుతున్నారు. ఖరీఫ్‌లో ఆదివాసీ రైతులు ప్రధానంగా వరి, రాగి, సామ, కొర్ర, వేరుశనగ, మొక్కజొన్న నాట్లు వేస్తారు. ఖరీఫ్ సాగుకు సమయం దగ్గరపడుతుండడంతో రైతులు దుక్కి చేసుకునేందుకు పాత నాగళ్లతో పాటు కొత్త నాగళ్లను సిద్ధం చేసుకుంటున్నారు. అలాగే వారపు సంతల్లో వ్యవసాయ పనిముట్లు ,నాగళ్లకు అవసరమైన ఇనుప కడ్డీలు, కత్తులు, గడ్డపారలు, పారలు కొనుగోలు చేస్తున్నారు. మరికొంత మంది రైతులు గత ఏడాది ఉపయోగించిన పనిముట్లను వారపు సంతకు తీసుకొచ్చి సానా పట్టించుకుంటున్నారు. దీంతో సంతల్లో వ్యవసాయ పనిముట్లుకు మంచి డిమాండ్ నెలకొంది. కాగా కొంత మంది రైతులు సంతల్లో దుక్కిటెద్దు కొనుగోలు చేస్తూ కనిపిస్తున్నారు. గత సంవత్సరం రైతులు జూన్ నెల మొదలుకొని జూలై వరకు భూమిలో అర్జును బట్టి విత్తనాలు నాటారు. ఈ ఏడాది నెలరోజులు ముందుగానే వర్షాలు పలకరించాయి. ఇప్పటికే ఖరీఫ్ పంట పొలాలను సిద్ధం చేసుకొని విత్తనాలు వేసేందుకు సిద్ధంగా ఉన్నారు. రబీ సీజన్లో సాగు చేసిన పొలంలో మిగిలిపోయిన వ్యర్నాలను ఇప్పటికీ తొలగించారు. పొలాల్లో పంటల దిగుబడి కోసం పశువుల పేడను వదులు కోవడం వాటిని చల్లుకోవడం వంటి పనులు చేపట్టారు. మరీ కొంతమంది రైతులు ఏకంగా వ్యవసాయ పొలాల్లోనే ఆవులకు ఆపుతున్నారు. రైతన్నలు ముందస్తు వర్షాలు కురుస్తుండడంతో గ్రామాలో రచ్చ కట్టలపై రైతులు గుంపులు గుంపులుగా కుడి పలు విషయాలపై చర్చించుకుంటున్నారు. ఇక వాటికి పంటలు వేసేందుకు స ృష్టి పలికారు. ఈ ఇప్పటికి రెండు మూడు వర్షాలు పడడంతో రైతులు ఖరీధి పంటల సాగుకు పంటలు వేసేందుకు, పంట పొలాలు సిద్ధం చేసే పనిలో రైతులు బిజీ బిజీగా మారారు. ఈ సంవత్సరంలో మాత్రం మొదటి నుండి వర్షాలు పడుతుండడంతో రైతన్నలు పలు రకాల విత్తనాల షాపుల వద్ద క్యూ కట్టి విత్తనాలు తెర్చుకొని మరొకసారి వర్షం పడితే వేసేందుకు సిద్ధమయ్యారు. మండలంలోనీ పలు గ్రామాలలో రైతులు ఆరుతడి పంటలు మొక్కజొన్న, పత్తి, మిరప, కంది వంటి పంటలపై రైతుల ద ృష్టిపెట్టారు.



# నగరపాలక సంస్థ పనితీరు భేష్.

## యంత్రాలతో మరింత మెరుగ్గా పారిశుద్ధ్య పనులు చేపట్టండి. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ సంపత్ కుమార్

**తిరుపతి చీఫ్ బ్యూరో మే 28 పల్లె వెలుగు** తిరుపతి నగరపాలక సంస్థ పనితీరు భేషుగ్గా ఉందని, యంత్రాలతో మరింత మెరుగ్గా పారిశుద్ధ్య పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివ ృద్ధి సంస్థ కమిషనర్ అండ్ డైరెక్టర్ సంపత్ కుమార్ అన్నారు. బుధవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ ఎన్.మౌర్య అధ్యక్షతన ఆర్.డి, విశ్వనాథ్ తో కలసి వివిధ విభాగాల అధిపతులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరపాలక సంస్థ పరిధి, విభాగాలు,



విధులు, తదితర విషయాలను కమిషనర్ ఎన్.మౌర్య వివరించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ తిరుపతి నగరంలో అన్ని విభాగాల పనితీరును అభినందించారు. మరింత మెరుగ్గా ఫలితాలు వచ్చేలా పనిచేయాలని అన్నారు. నగరంలో వందశాతం ఇంటింటి చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ప్రతి ఇంటి వద్ద నుండి చెత్త వేరు చేసి ఇచ్చేలా అవగాహన కల్పించాలని అన్నారు. నగరంలో దోమలు పెరగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. పన్నుల వసూళ్లలో మరింత వేగం పెంచాలని అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో విద్యుత్ ఛార్జీలు తగ్గేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వాహనాల మరమ్మత్తులు, డీజిల్ వినియోగం తగ్గేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నైట్ షెల్టర్ నిర్వహణ బాగా ఉండేలా చూడాలి. టౌన్ ప్లానింగ్ విభాగం పక్కా ప్రణాళికతో పనిచేయాలని అన్నారు. ఇంజనీరింగ్ అధికారులు అభివ ృద్ధి పనులపై ద ృష్టి సారించి వేగంగా పూర్తి చేయాలని అన్నారు. నగరపాలక సంస్థ కు ఆదాయం వచ్చే అన్ని మార్గాలను అన్వేషించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డీసీపీ మహాపాత్ర, మేనేజర్ హాసీమ్, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర రెడ్డి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డి. ఈ.లు, ఏసిపి లు, ఉన్నారు.

# యోగాతో మానసిక ఉల్లాసం.. ఎంపీడీవో గోపికృష్ణ



**జూపాడుబంగ్లా మే 28 (పల్లె వెలుగు )** మనిషి దైనందిన జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని యోగా చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు మనిషిగా ఉల్లాసం లభిస్తుందని ఎంపీడీవో గోపిక ృష? తెలిపారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ యోగ శారీరిక మానసిక ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతిరోజు యోగా చేయడం వలన మనసుకు ప్రశాంతత సంపూర? ఆరోగ్యము సిద్ధిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను నిత్య జీవితంలో ఒక భాగం చేసుకోవాలని సూచించారు. మన దేశానికి పరిమితమైన యోగాన్ని 2014లో ప్రధాని మోదీ ప్రపంచానికి పరిచయం చేశారన్నారు. ప్రతి ఒక్కరు యోగా ప్రయోజనాలు పొందాలని సత్యం కల్పంతో ప్రభుత్వం యోగాంధ్రకు శ్రీకారం చుట్టిందన్నారు. యోగ శరీరాన్ని మనసును సమన్వయం చేయడం ద్వారా మంచి జీవనం అలవాడేలా చేస్తుందన్నారు. మే 21 తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు వేయయోగాతో మానసిక ఉల్లాసం.. ఎంపీడీవో గోపిక ృష? జూపాడుబంగ్లా మే 28 (నంది పత్రిక) మనిషి దైనందిన జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని యోగా చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు మనిషిగా ఉల్లాసం లభిస్తుందని ఎంపీడీవో గోపిక ృష? తెలిపారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ యోగ శారీరిక మానసిక ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతిరోజు యోగా చేయడం వలన మనసుకు ప్రశాంతత సంపూర? ఆరోగ్యము సిద్ధిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను నిత్య జీవితంలో ఒక భాగం చేసుకోవాలని సూచించారు. మన దేశానికి పరిమితమైన యోగాన్ని 2014లో ప్రధాని మోదీ ప్రపంచానికి పరిచయం చేశారన్నారు. ప్రతి ఒక్కరు యోగా ప్రయోజనాలు పొందాలని సత్సం కల్పంతో ప్రభుత్వం యోగాంధ్రకు శ్రీకారం చుట్టిందన్నారు. యోగ శరీరాన్ని మనసును సమన్వయం చేయడం ద్వారా మంచి జీవనం అలవాడేలా చేస్తుందన్నారు. మే 21 తేదీ నుండి జూన్ 21వ



తేదీ వరకు వేగేంద్ర 2025 క్యాంపియన్ ను నెల రోజులపాటు యోగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన అధికారులు తో యోగాసనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.యోగాంధ్ర 2025 క్యాంపియన్ ను నెల రోజులపాటు యోగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన అధికారులు తో యోగాసనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**పాములపాడు మే 28 (పల్లె వెలుగు –:** మండల కేంద్రమైన పాములపాడు లో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ గారి 102 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు సందరరేగా పాములపాడు మండల కేంద్రంలో అయన చిత్రపటానికి మరియు ఎంపిడిఓ కార్యాలయంలో పూలమాల వేసి నివాళులు అర్పించిన డివిఎంసి మెంబర్ లింగాల నాగరాజు అలియాస్ స్వాములు తెలుగుదేశం పార్టీ నాయకులు కరీం భాషా గోవిందు తదితరులు పాల్గొన్నారు

# ఏపీ లిక్కర్ స్కామ్... బాలాజీ గోవిందప్పకు కోర్టులో భారీ ఉపశమనం

మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి జైలులో ఉన్న బాలాజీ గోవిందప్పకు ఏసీబీ కోర్టు ఊరట కల్పించింది. అనారోగ్య కారణాల రీత్యా తనకు జైలులో ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని ఆయన చేసిన విన్నపాన్ని కోర్టు అంగీకరించింది. వైద్యులు సమర్పించిన నివేదికను పరిశీలించిన అనంతరం, ఇనుప మంచం, ఫోమ్ బెడ్, కుషన్ పిల్లో, కుర్చీ వంటివి ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి ఇచ్చింది. దీంతో ఆయన కుటుంబ సభ్యులు ఈ వస్తువులను జైలులో అందజేశారు. మరోవైపు, ఇదే కేసుకు సంబంధించి నిందితులను సిట్ కస్టడీకి అప్పగించడంపై ఏసీబీ కోర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్‌పై తీర్పును రేపటికి వాయిదా వేస్తున్నట్లు న్యాయస్థానం ప్రకటించింది. సోమవారం ఈ పిటిషన్‌పై ప్రభుత్వం, సిట్ తరఫు న్యాయవాదులతో పాటు నిందితుల తరఫు న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. వాదనలు ముగిసిన అనంతరం కోర్టు తీర్పును రిజర్వ్ చేసి, మే 29న వెలువరిస్తామని స్పష్టం చేసింది.




# దోస్తులో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి :డాక్టర్ డి శ్రీ వాణి



**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) మే 28 :** తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం 2025- 26 విద్యా సంవత్సరానికి దరఖాస్తులు ఆహ్వానం ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు మీ మా మన టిజిటిడబ్ల్యుఆర్ డి సి ఏటూర్ నాగారం ములుగు కాలేజీలో అడ్మిషన్లు పొందగలరు. డిగ్రీ కాలేజ్ లో అడ్మిషన్లను పొందాలంటే ముందుగా దోస్తులో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. దోస్త్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం వల్ల మా టీజీటీ డబ్ల్యూ ఆర్ డిసి తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల డిగ్రీ కళాశాలలో సులభంగా అడ్మిషన్లు పొందవచ్చును. దోస్త్ లో ఫస్ట్ ఫేజ్ రిజిస్ట్రేషన్ ఈనెల 24న ముగిసింది. దోస్తులో సెకండ్ ఫేజ్ రిజిస్ట్రేషన్ ఈనెల 30 నుండి జూన్ 6 వ తారీకు వరకు అవకాశం ఉంది. ఇప్పటి వరకు దోస్త్ రిజిస్ట్రేషన్ చేసుకొని వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మా కళాశాల ప్రధానచార్యులు డాక్టర్ డి. శ్రీ వాణి ఒక ప్రకటనలో తెలిపారు. మిగతా సమాచారం కోసం మా కళాశాల సిబ్బంది యొక్క ఈ కింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

ప్రిన్సిపాల్ : 8332864686 వైస్ ప్రిన్సిపాల్ : 9515960845 ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ : 9866242712

# ఘనంగా ఎన్టీఆర్ 102 వ జయంతి వేడుకలు,



**ఆత్మకూరు మే 28 పల్లె వెలుగు** వేల ఎకరాల బీడు భూములకు తెలుగు గంగ ద్వారా సాగునీరు అందించి అన్నదాతగా అనేక సంక్షేమ పథకాలతో పేదలకు కూడు, గూడు కల్పించి తెలుగు ప్రజల గుండె చప్పుడయ్యాడని డి.ఎస్.పి రామంజి నాయక్,కమిషనర్ రమేష్ బాబు , సీఐ సురేష్ కుమార్ రెడ్డి, ఎస్సై నారాయణరెడ్డి, టిడిపి పట్టణ, మండల, అధ్యక్షులు వేణుగోపాల్, రవీంద్ర బాబు, సీనియర్ నాయకులు శివప్రసాద్ రెడ్డి, అబ్దుల్లాపురం భాష, గిరిరాజు, వి ఆర్ ఎస్ పి, చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి లు అన్నారు, బుధవారం దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు102వ, జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని గౌడు సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు, అధికారులు నాయకులు కార్యకర్తలు అభిమానులంతా కలిసి విగ్రహం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు, ఈ సందరరేగా వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలుగువారి ఆత్మగౌరవం, రైతుల పాలిట అన్నదాత ఎన్టీరామారావు అని అన్నారు, పేదల కష్టనష్టాలు వారి దినస్థితిని చూసి పార్టీని తెలుగుదేశం పార్టీని అనేక సంక్షేమ పథకాలతో అభివ ృద్ధి అంటే ఏమిటో చూపించి తెలుగువారి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మహనీయుడు ఎన్టీఆర్ అని అన్నారు, తెలుగు గంగ ద్వారా వేలాది ఎకరాలకు సాగునీరు అందించి రైతు కుటుంబాల్లో ఆనందాన్ని నింపి రైతు గుండెల్లో అన్నదాతగా ముద్ర వేసుకున్న చిరస్మరణీయుడు ఎన్టీఆర్ అని అన్నారు, ఎన్టీఆర్ చూపించిన దారిలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమ అభివ ృద్ధికి క ృషి చేస్తున్నారని అన్నారు, ఆత్మకూరు ప్రాంత రైతుల చిరకాల వంచ సిద్దాపురం ఎత్తిపోతుల పథకాన్ని పట్టువిడని విక్రమార్కుడిలా పోరాడిన చంద్రబాబు నాయుడు సహకారంతో పూర్తిచేసి రైతుల కుటుంబాల్లో వెలుగులు నింపినజనహ ృదయనేత శ్రీశైలం నియోజకవర్గ శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి అని అన్నారు, శ్రీశైలం నియోజకవర్గం ప్రజల



రైతుల కష్టనష్టాలు దగ్గరుండి చూసిన బుడ్డ వెంగళరెడ్డి సిద్దాపురం ఎత్తిపోతల పథకాన్ని శ్రీకారం చుడితే తండ్రికి దగ్గ కుమారుడిగా ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి సిద్దాపురం ఎత్తిపోతలను పూర్తి సాగునీరు అందించి నియోజకవర్గ ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న మహానేత బుడ్డా అని అన్నారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు,

## వెలుగోడు లోఘనంగా నటసార్వభౌముడికి 102 వ జయంతి వేడుకలు..



**పల్లె వెలుగు వెలుగోడు:** శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాల మేరకు, ఈరోజు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, నట సార్వభౌములు, కీర్తిశేషులు నందమూరి తారక రామారావు 102 , జయంతి సందరరేగా వెలుగోడు పట్టణంలోని తెలుగు గంగ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించి , చెలిమిళ్ళ సూర్యనారాయణ , సీనియర్ నాయకులు అమీర్ హంజ గారీ ఆధ్వర్యంలో , టెంకాయలు కొట్టి, కేసరి స్పీడ్ ప్రసాదంగా పంచిపెట్టి , నందమూరి తారకరామారావు చేసిన సేవలు గురించి కొనియాడారు, అదేవిధంగా, వెలుగోడు పార్టీ ఆఫీస్ నందు, మోమిన్ రసూల్ గారి ఆధ్వర్యంలో, కేక్ కటింగ్ నిర్వహించారు, అదేవిధంగా , సీట్ల శీను ఆధ్వర్యంలో , తన షాపు వద్ద , కేక్ కటింగ్ నిర్వహించి ప్రజలకు పంచిపెట్టడం జరిగింది.ఈ కార్యక్రమం లో తెలుగు తమ్ముళ్లు మండల అధ్యక్షులు,ఎం ఏ కలాం గారు,క్లస్టర్ ఇంచార్జ్ ఖలీల్ ఖాన్,క్లస్టర్ ఇంచార్జ్ అబ్దుల్లాపురం రఘు స్వామి రెడ్డి,హిదాయత్ అలీ ఖాన్ గారు , ఎల్లాల క ృష?డు,మల్ల శంకర్ రెడ్డి, డా.జాకీర్ హుస్సేన్, టైలర్ సయ్యద్, భాష, కాజా, తెలుగు రమణ, మజీద్ ఖాన్, దర్గా వలి,, బలుసరాము, సంజీవయ్య, బోయరేవుల రాజు, అమీర్ అలీ ఖాన్, లింగమయ్య గౌడు, అబ్దుల్లాపురం క ృషా?రెడ్డి, మాధవరం సుధాకర్ రెడ్డి, మోత్కూర్ రామానాయుడు, నల్ల కాలువ వలి, భాష, రాజా ఆచారి, ధూపం నాగరాజు, అబ్దుల్లాపురం సర్పంచ్, సుబ్బారెడ్డి, బోయ రేవుల కులయప్ప, జనసేన నాయకులు షాలు బాషా, జన సైనికులు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక ఎన్టీఆర్.

### ఘనంగా నివాళులు అర్పించిన టిడిపి నేతలు సూర రామ,ఉల్లి వెంకటసుబ్బయ్య

**శిరివెళ్ల** యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగు వారి ఆరాధ్య దైవం, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడని టిడిపి నేతలు సూర రామ స్టేట్ వారియర్ నేత సుబ్బయ్య పేర్కొన్నారు ఎన్టీఆర్ జయంతి సందరరేగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందరరేగా. సూర రామ ఉల్లి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ, సంక్షేమానికి కొత్త బాట చూపిన సంఘ సంస్కర్త, 'అన్న' నందమూరి తారక రామారావు 102వ జయంతి సందరరేగా ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు ఘన నివాళి అర్పించినట్లు తెలిపారు.. పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అనే మూడు అవసరాలను తీర్చడమే తన జీవితాశయంగా భావించిన ధీరోదాత్తుడు అన్న ఎన్టీఆర్. 'సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు' అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన దార్శనికుడు అని కొనియాడారు. అన్నగా ఆడబిడ్డలకు ఆస్తి హక్కు ఇచ్చినా, మండల వ్యవస్థతో పాలనారంగాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లినా, పక్కా ఇళ్ల నిర్మాణంతో పేదలకు అండగా నిలిచినా, కిలో రెండు రూపాయలకే బియ్యాన్ని అందించి పేదల ఆకలి తీర్చిన అన్నదాతగా కొనియాడారు. తెలుగు జాతి సగౌరవంగా తలెత్తుకు నిలబడాలి" అనే సంకల్పమే. చరిత్రలో స్థానం సంపాదించుకోవడం కాదు%ా% చరిత్రనే స ృష్టించిన చిరస్మరణీయుడు అన్న ఎన్టీఆర్. ఈనాటికీ తెలుగుదేశం ఉజ్వలంగా ప్రకాశిస్తున్నదంటే అది ఆయన ఆశీర్వాదబలమే. ఆని సూర రామ ఉల్లి వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. ఆ మహనీయుడి సంకల్పాన్ని నెరవేర్చేందుకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి సారథ్యంలో అహర్నిశలూ కష్టపడుతూనే ఉన్నాం అన్నారు.. అనితరసాధ్యమైన ఎన్నో పనులు చేసిన అన్న నందమూరి తారకరామారావుకు మరొక్కమారు ఘన నివాళి అర్పిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కొత్తపేట జి క్రియ కొత్తపేట కొత్తపేట ఆరిఫ్ భాష అల్లా బకాష్ ఉల్లి ప్రసాద్ ఉల్లి మోహన్ ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు, భూమా అభిమానులు పాల్గొన్నారు.







## కొలిమిగుండ్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**కొలిమిగుండ్ల పల్లె వెలుగు ప్రతినిధి :-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశం మేరకు మంత్రివర్యులు బీ.సీ. జనార్దన్ రెడ్డి సూచన మేరకు ఈరోజు అనగా బుధవారం నాడు కొలిమిగుండ్ల మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నేత నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడమైనది, బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన క ృషిని కొనియాడుతూ, ఆ మహనీయుడి కి ఘనంగా నివాళులర్పించడమైనది, ఎన్టీఆర్ జయంతి సందరరేగా ఎన్టీఆర్ చేసినటువంటి రాష్ట్ర అభివ ృద్ధి కార్యక్రమాలను గుర్తుకు చేసుకుంటూ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి వేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎం.వి. శివరామిరెడ్డి, సాయినాథ్ రెడ్డి, సురేష్ నాయుడు, డిష్ గోపాల్, నాగ కుళాయి, మంగలి శేఖర్, నరసయ్య, మద్దిలేటి, నాగేశ్వరరావు పుల్లయ్య, కంభం రామయ్య, సురేష్, శ్రీ ను, భాష,రామ్మోహన్ ఆఫీస్ గోపాల్, వడ్డే వెంకటయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

# చెరువు కట్టపై పడిన చెట్లు.. తీసే పట్టింపు లేదు.



**కేసముద్రం, మే 28(పల్లె వెలుగు):** ఇటీవల వచ్చిన ఈదురు గాలులకు కల్వల గ్రామ పెద్ద చెరువు కట్టపై చెట్లు కూలిపడ్డాయి. దీంతో కట్టపై నుండి రాకపోకలకు గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చెట్లు కూలి నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు వాటిని తొలగించే ప్రయత్నం మాత్రం జరగలేదు. ప్రస్తుతం వానాకాలం సీజన్ ప్రారంభం కానుండడంతో వ్యవసాయ దారులకు కొద్దిపాటి దూరం వెళ్ళడానికి చుట్టూ తిరిగి రావాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కట్టపై చెట్లను తీయాలని ప్రజలు కోరుతున్నారు.

## పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామ రావు 102 వ జయంతి వేడుకలు

**మల్కాజిగిరి పల్లె వెలుగు 28:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామ రావు గారి 102 వ జయంతి సందరరేగా మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్లు వగ్గు చంద్రశేఖర్ రావు కరణం గోపి గార్ల ఆధ్వర్యంలో మల్కాజిగిరి అసెంబ్లీ పరిధిలోని సఫిల్ గూడ చౌరస్తా మరియు మౌలాలీ గాంధీ నగర్ లలో తెలుగుదేశం జెండాలు ఎగురవేసి ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి , కేకు కట్, పండ్లు పంపిణీ చేసి ఘనంగ నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో పిట్ల రామ క ృష?, బిగుళ్ల శ్రీనివాస్, భిక్షపతి గౌడ్, భీమ్ రాజ్, రమేష్, రాజు గౌడ్, నర్సమ్మ, నాగమణి, లలితా చౌదరి, విశాల, విజయ లక్ష్మి, కీసర రవీందర్, సుమన్, సుధాకర్, శంకర్ రావు, భాస్కరా చారి, లక్ష్మణ్, ఈశ్వర్, యాప్రాల్ క ృష?, రాజు, రాజయ్య, సుందర్, దర్శన్, లింగరాజు, శ్రీనివాస్ ఎలీలీషి, వెంకటేష్, సైదులు మరియు రాష్ట్ర నాయకులు డివిజన్ కమిటీ నాయకులు మహిళ నాయకురాళ్లు ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.



## ఖాళీ అవుతున్న మల్లూరు ప్రాజెక్టు నీరు

### అధికారుల నిర్లక్ష్యం.... వరద నీరు గోదావరి పాలు

### పట్టించుకోని ఐబి అధికారులు..... ఆందోళనలో ఆయకట్టు రైతులు



**ములుగు జిల్లా బ్యూరో :( పల్లె వెలుగు ) మే 28** మంగపేట మండలం ఐబీ అధికారుల నిర్లక్ష్యంతో మండలంలోని మల్లూరు వాగు మద్యతరహా ప్రాజెక్టులోకి చేరుతున్న వరద నీరు తూముల షట్టర్ల లీకేజీల ద్వార గోదావరి పాలవుతున్నాయి. మే నెల మొదటి వారం నుండి మండలంలో తుఫాన్, రుతుపవనాల ప్రభావంతో భారీ, మోస్తరు వర్షాలు పడుతుండడంతో ప్రాజెక్టులోకి ఎగువన ఉన్న గుట్టల నుంచి భారీగా వరద నీరు చేరుతుంది. నీటిని పోకుండా సంరక్షించాల్సిన ఐబీ అధికారులు, సిబ్బంది ప్రాజెక్ వైపు చూడకపోవడంతో ఆ వరద నీరు తూముల షట్టర్ల లీకేజీలతో గోదావరి పాలవుతుండడంతో ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని రైతులకు సాగునీరందించాలనే లక్ష్యంతో 4 దశాబ్ధాల క్రితం నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి జలగం వెంగళరావు మండలంలోని నర్సింహాసాగర్ పంచాయతీ పరిధిలోని మల్లూరు మద్యతరహా( నర్సింహాసాగర్) ప్రాజెక్టు 367 టీఎంసీ సామర్థ్యంతో ప్రాజెక్టుని నిర్మించారు. మండలంలోని నర్సింహాసాగర్, పూరెడుపల్లి, నడింగూడెం, రాజుపేట, రమణక్కపేట, చుంచుపల్లి, మల్లూరు వరకు కుడి కాలువ ద్వార తిమ్మంపేట, చెరుపల్లి, బాలన్నగూడెం, బుచ్చంపేట, మంగపేట, నర్సాపురం బోరు పంచాయతీల రైతులకు ఎడమ కాలువ ద్వార సుమారు 7500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించాలనే లక్ష్యంతో ప్రాజెక్టును నిర్మించారు. ఐబీ అధికారులు ప్రాజెక్టు మెయింటెనెన్స్, సాగునీటి పారకం, కాల్వల మరమ్మత్తులు, షట్టర్ల లీకేజీలు, కాల్వల పూడిక, కాల్వల్లోని చెట్ల తొలగింపు వంటి పనులు ప్రతి యేటా నిర్వహించాల్సి ఉండగా అవేమీ పట్టించుకోకపోవడంతో ప్రాజెక్టు సాగునీరు చివరి రైతులకు చేరకపోవడంతో చాలా మంది రైతుల పంట పొలాలు ఎండిపోతున్న పరిస్థితి ఉంది. ప్రాజెక్టు మెయింటెనెన్స్ కింద ప్రభుత్వం ప్రతి యేటా లక్షల్లో నిధులు కేటాయిస్తున్నా ప్రాజెక్టులో ఎలాంటి మెయింటెనెన్స్ పనులు చేపట్టకపోవడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఐబీ అధికారులు స్పందించి ప్రాజెక్టును సందర్శించి తూముల షట్టర్ల లీకేజీలను పూడ్చి వరద నీరు గోదావరిలోకి వ ృధాగా పోకుండా చర్యలు తీసుకోవాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

## జైహింద్ ర్యాలీ సభను విజయవంతం చేయాలి

**మల్కాజిగిరి పల్లె వెలుగు 28** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం రోజు ఘనంగా నిర్వహించబోయే జైహింద్ ర్యాలీ అనంతరం బాచుపల్లి రోడ్డులో సభను విజయవంతం చేయాలని మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పిలుపునిచ్చారు. ఈ సందరరేగా ఆర్కే నగర్ లో మాజీ ఎమ్మెల్యే నాయకులను, కార్యకర్తలను కలుసుకొని గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు వివిఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుండి కేజిఆర్ కన్వెన్షన్ వరకు జరగబోయే జైహింద్ ర్యాలీ అనంతరం బాచుపల్లి కోలన్ గోపాల్ రెడ్డి కన్వెన్షన్ లో ఏర్పాటుచేసిన భారీ సభను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డివిజన్ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ మద్దులేటీ స్వామిఅమ్మ వార్ల హుండీల లెక్కింపు.



**బేతంచెర్ల మే 28( పల్లె వెలుగు ).** శ్రీ మద్దులేటీ నరసింహ స్వామి దేవస్థానం నందు శ్రీ స్వామి అమ్మవార్లకు భక్తులు సమర్పించిన ముడుపులు కానుకల హుండీల లెక్కింపు బుధవారం నిర్వహించడమైనది. ఉపకమిషనర్ కార్యనిర్వహణ అధికారి ఎం రామాంజనేయులు, దేవాదాయ అధికారి వి. జనార్ధన్ ఆధ్వర్యంలో దేవస్థానం సిబ్బంది హుండీల లెక్కింపులో పాల్గొన్నారు. బుధవారం జరిగిన శ్రీ స్వామి అమ్మవార్ల హుండీల లెక్కింపు ద్వారా 62 రోజులకు 67 లక్షల 9 వేల 930 రూపాయలు నగదు, 40 గ్రాముల 60 మిల్లి గ్రాముల బంగారు, 1 కెజి 900 గ్రాముల వెండి వచ్చినది. ఈ హుండీ లెక్కింపు నందు బేతంచెర్ల పట్టణానికి చెందిన బాలాజీ సేవా సంస్థ సభ్యులు మరియు డోన్ పట్టణానికి చెందిన శ్రీ మద్దులేటీ స్వామి సేవా సంస్థ సభ్యులు, వాసవీ సేవా సంస్థ సభ్యులు మరియు అమ్మ వారిశాల సేవాసమితి సభ్యులు పోలీసులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ డివిజన్ లో పర్యటన



**మల్కాజిగిరి పల్లె వెలుగు 28:** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని కళ్యాణ్ నగర్ సిఫీల్ కాలని రోడ్డు నిమిత్తం 95 లక్షలు సాంక్షన్ కావడం జరిగింది. టెండర్ లో ఉంది రోడ్డు సమస్యను పరిష్కరించాలని స్థానికులు కార్పొరేటర్ ద ృష్టికి తీసుకెళ్లడం జరిగింది కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ సంబంధిత అధికారులతో కలిసి రోడ్డు ను పరిశీలించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం ఈ ఈ లక్ష్మణ్, డీ ఈ లౌక్యా, నాయకులు బాబు సత్యనారాయణ, సంపత్ రావు కిషోర్ కాలని వాసులు శ్రీమన్నారాయణ, భాస్కర్ రావు, గిరి ప్రసాద్, గుండప్ప, లలిత, తదితరులు పాల్గొన్నారు.

# లాభసాటి వ్యాపార గ్రౌండింగ్ కు పటిష్ట కార్యాచరణ అమలు.



## డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క. లబ్ధిదారులకు వ్యాపార నైపుణ్యాల పై సంపూర? శిక్షణ. జూన్ 2 నాడు యువ వికాసం లబ్ధిదారులకు పోసిడింగ్స్ పంపిణీ. రాజీవ్ యువ వికాసం అమలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షించిన డిప్యూటీ సీఎం.

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) మే 28 :** రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లాభసాటి వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం రాజీవ్ యువ వికాసం అమలు పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృషా?రావు హైదరాబాద్ లోని సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కానారేన్స్ లో జిల్లా కలెక్టరేట్ వీడియో కానారేన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలసి పాల్గొన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు సంబంధించి చేపట్టిన చర్యలను అధికారులు వివరించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వాలు కార్పొరేషన్ ద్వారా మొక్కుబడిగా పథకాలు అమలు చేశాయని, తమ ప్రభుత్వం లక్షలాది మంది యువతకు స్వయం ఉపాధి కల్పించాలని చిత్తశుద్ధితో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని అన్నారు. యువ వికాసం పథకం క్రింద వచ్చే సహాయంతో యువత వ్యాపారం చేసి లబ్ధి పోందాలని, 8 వేల కోట్ల రూపాయలతో దాదాపు 5 లక్షల మంది యువతకు ఉపాధి మార్గాలు చూపుతామని అన్నారు. ప్రభుత్వం పెట్టే ప్రతి పైసా పెట్టుబడి ఎలా పనిచేస్తుందో కలెక్టర్లు రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, రాష్ట్ర జీడిపి వృద్ధి లో ఈ పథకం భాగస్వామ్యం కావాలని అన్నారు. మనం మంజూరు చేసిన యూనిట్ల గ్రౌండింగ్ చేసిన తర్వాత వాటి పని తీరు పర్యవేక్షించేందుకు జిల్లాలో కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. మే 29, 30 తేదీలలో జరిగే ఇంచార్జి మంత్రి వర్యుల సమావేశాలలో రాజీవ్ యువ వికాసం పై చర్చించి తుది జాబితా ఆమోదం చేయాలని అన్నారు. జూన్ 2 నాడు రాష్ట్ర అవతరణ దినోత్సవ నాడు యువ వికాసం లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. బీసీ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, లబ్ధిదారుల ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసే



లబ్ధిదారులకు పూర్తి అవగాహన కల్పించిన తర్వాత యూనిట్ గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రభుత్వం చేసే ఖర్చు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని, ఒకే రకమైన యూనిట్లు గ్రౌండ్ కాకుండా చూడాలని అన్నారు. వాహనాలు, ట్రాలీలు, కిరాణా షాపు వంటి యూనిట్లు తక్కువగా గ్రౌండ్ చేయాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృషా?రావు మాట్లాడుతూ, 6250 కోట్ల సబ్సిడీ, 1667 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు మొత్తం దాదాపు 8 వేల కోట్ల రూపాయలతో 5 లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ అందించే సహాయంతో యువత స్వయం ఉపాధి పోందాలని, రాజీవ్ వివో వికాసం ద్వారా ఆర్థిక ప్రగతి జరగాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు యూనిట్ వారీగా గ్రౌండింగ్ చేయాలని సీఎస్ సూచించారు. ఒకే రకమైన యూనిట్ల మంజూరు కాకుండా జాగ్రత్తలు వహించాలని, మనం మంజూరు చేసే యూనిట్ క్షేత్రస్థాయిలో విజయవంతం కావాలని అన్నారు. ఈ వీడియో కానారేన్స్ లో ఎస్ సి కార్పొరేషన్ ఈ డి తుల రవి, బి సి, మైనార్టీ వెలేరే ఆఫీసర్ రవీందర్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జూన్ నెలలో 50 వేల నుండి లక్ష వరకు గల దరఖాస్తులకు, లక్ష నుండి 2 లక్షల వరకు జూలై మాసంలో, 2 లక్షల నుండి 4 లక్షల వరకు గల దరఖాస్తులను ఆగస్టు, సెప్టెంబరు మాసాలలో మంజూరీ ఉత్తర్మలు




**మల్కాజిగిరి పల్లె వెలుగు 28:** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి వారి కాళ్లపై వారు నిలబడి, వారి కుటుంబాన్ని చక్కగా పోషించుకుని ఆర్థికంగా బలోపేతం కావాలనే మంచి ఉద్దేశ్యంతో రాజీవ్ యువ వికాసం పథకం ప్రవేశపెట్టడం ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం సచివాలయం నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రోడ్డు రవాణ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష?రావు అన్ని జిల్లా కలెక్టర్లందరితో వీడియో కానారేన్సు నిర్వహించినారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ నిరుద్యోగయువతను ఆర్థికంగా బలోపేతం చేయడమే ముఖ్యఉద్దేశ్యమని అన్నారు. జూన్ నెలలో 50 వేల నుండి లక్ష వరకు గల దరఖాస్తులకు, లక్ష నుండి 2 లక్షల వరకు జూలై మాసంలో, 2 లక్షల నుండి 4 లక్షల వరకు గల దరఖాస్తులను ఆగస్టు, సెప్టెంబరు మాసాలలో మంజూరీ ఉత్తర్మలు, గ్రౌండింగ్ చేయడం వంటి ప్రక్రియ జరుగుతుందన్నారు. జూన్ నెలలో అందించే 50 వేలు, లక్ష లోపు దరఖాస్తుదారుల జాబితాలను పరిశీలించి తమ తమ జిల్లా ఇంఛార్జి మంత్రులకు కలెక్టర్లు అందజేయాలని సూచించినారు. చిన్న చిన్న గ్రామాలలో ఒకేరకమైన యునిట్లను గ్రౌండింగ్ చేయకుండా, భవిష్యత్తులో కూడా కొనసాగించే విధంగా యూనిట్లను ఎంచుకునేలా అభ్యర్థులకు అవసరమైన కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. యువతకు వారి సామర్థ్యం పై నమ్మకంతో ఇన్వెస్ట్ చేసుకునేలా వారు వ్యాపారం చేసి లాభం పొందేలావారికి అవగాహన కల్పించాలన్నారు. భవిష్యత్తులో కూడా ప్రత్యేక అధికారులను నియమించి వారికి



ఏవైన సమస్యలు ఎదురైతే అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ వీడియో కానారేన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టరు గౌతం, అదనపు కలెక్టర్ రాధికాగుప్తా, డిఆర్డిఓ సాంబశివరావు, బిసి వెల్ఫేర్ అధికారిరుణూస్రీలక్ష్మి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి వినోద్ కుమార్, ఎల్డిఎం, ఎస్సీ కార్పొరేషన్ఈడి బాబు మోసిస్, మైనార్టీ సంక్షేమ శాఖాధికారి కాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల గొప్ప ఉదారత - పాఠశాల అభివృద్ధికి 60 వేలు విరాళం

**రుద్రవరం ప్రతినిధి మే 28 (పల్లె వెలుగు** కన్యకాపరమేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రుద్రవరం %--% పాఠశాలలో చదువుకుని జీవితాన్ని మలిచుకున్న 2002-2007 బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమ బుద్ధి బలంతోనే కాదు, మమకారంతోనూ మైలురాళ్లుగా నిలుస్తున్నారు. తాజాగా, ఈ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులందరూ కలసి ?60,000 విరాళాన్ని హెడ్మాస్టర్ సుబ్బారాయుడు కి బుధవారం అందజేశారు. ఈ మొత్తాన్ని పాఠశాల ప్రార్థన స్థలంలో బండ పరుపు ఏర్పాటుకు వినియోగించనున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “ఈ పాఠశాల మాకు పునాది వేసింది. ఇప్పుడు మేము మా పునాదికి చిన్న తోడుగా నిలవగలిగినందుకు సంతోషంగా ఉంది” అన్నారు. హెడ్మాస్టర్ సుబ్బారాయుడు మాట్లాడుతూ, “పాఠశాల అభివృద్ధి కోసం ముందుకు వస్తున్న 2002-2007 బ్యాచ్ విద్యార్థులు అభినందనీయులు. ఇది మిగిలిన బ్యాచ్‌లకు కూడా ప్రేరణ కలిగించాలి” అన్నారు. అలాగే, ఇతర పూర్వ విద్యార్థులు కూడా తమ వంతు పాత్రలో పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు.



# ప్రొద్దుటూరు మాజీ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ జివి ప్రవీణ్ కుమార్ రెడ్డి ప్రెస్ మీట్ ...




**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మే 28** మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి సవాల్... నిన్న రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వైసీపీ జెండాలు తెలుగుదేశం పార్టీ నాయకుల ఇళ్లకు , కార్యకర్తల ఇళ్లకు కడతానని చెప్పిన విషయంపై సవాల్ తెలుగుదేశం పార్టీ జెండా నేను ఒక్కడినే వచ్చి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఇంటి గేటుకు కడతా... సమయం తేదీ రాచమల్లే నిర?యించాలి... ఎక్కడైనా సభలు సమావేశాలు ఏ పార్టీ అయినా జరిగితే ఆ పార్టీ జెండాలు తోరణాలు చాలా ప్రాంతాల్లో కట్టడం ఆనవాయితీ... మహానాడు సందర్భంగా కడపలో అన్ని ప్రాంతాల్లో తోరణాలు కట్టారు ... నీకు ఒక తోక పదవి ఇచ్చారని , అవాకులు చవాకులు మాట్లాడితే ఊరుకునేది లేదు... నీ మాదిరిగా పోలీసులను , రౌడీ షీటర్లను అడ్డుపెట్టుకొని , అర్ధరాత్రి , అపరాత్రి ఇళ్లపైకి వచ్చి దాడులు చేసే సంస్కృతి మాది కాదు... పట్ట పగలు గాంధీ పార్క్ వద్ద నుంచి ఒక్కడినే తెలుగుదేశం పార్టీ జెండాను సంకలో పెట్టుకుని మీ ఇంటి గేటుక కడతా... మా లోకేష్ బాబు యువగలం పాదయాత్ర సమయంలో కక్షపూరితంగా ఊరంతా ఫ్లెక్సీలు కట్టింది నువ్వు కాదా రాచమల్లు... అధికారంలో ఉన్నప్పుడే మా చిటికెన వేలు వెంట్రుక పీకలేకపోయావు... ఇప్పుడు అధికారంలో ఉన్నది మా పార్టీ... అలా అని మేము చట్టాన్ని ఉల్లంఘించే పని చేయం... ప్రొద్దుటూరులో నేనుండగా తెలుగుదేశం పార్టీ నాయకుల కు కానీ , కార్యకర్తల ఇళ్లకు కానీ వైసీపీ జెండా కట్టనీయన్ రాచమల్లు అని హెచ్చరించారు...నేను బ్రతికుండగా తెలుగుదేశం పార్టీ జెండాను ప్రొద్దుటూరులో ఎగరనీయనని ప్రజల్పాలు పలికిన రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఇప్పుడు ఏం సమాధానం చెబుతాడు...

# పోలీస్ స్టేషన్ కు భారికేడ్ల వితరణ

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 28** ఎమ్మిగనూరు పట్టణంలోని పట్టణ పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్ లకు భారతి సిమెంట్ కంపెనీకి చెందిన 20 బారికేడ్లను వితరణగా అందించారు. బుధవారం ఎమ్మిగనూరు పట్టణం లోని శ్రీ సాయి రాఘవేంద్ర ట్రేడర్స్ ఆధ్వర్యంలో భారతి సిమెంట్ కంపెనీ రాయలసీమ డిప్యూటీ మేనేజర్ ప్రతాప్ రెడ్డి, టెక్నికల్ హెడ్ ఓబుల్ రెడ్డి, కరణం దేవేంద్ర రెడ్డి, కర్నూలు జిల్లా అసిస్టెంట్ మేనేజర్ ఇక్బాల్, టెక్నికల్ ఆఫీసర్ ఉదయ్ కిరణ్ ,పట్టణ సీఐ శ్రీనివాసులు, రూరల్ ఎస్సై శ్రీనివాసులు కలసి బరికేడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా భారతి సిమెంట్ కంపెనీ రాయలసీమ డిప్యూటీ మేనేజర్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా భారతి సిమెంట్ తరఫున రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ప్రతి ఏడాది ఏదో ఒక




రూపంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈ ఏడాది ట్రాఫిక్ రూల్స్ గురించి ప్రజలలో అవగాహన కల్పించి ప్రమాదాల నివారించే చర్యలో భాగంగా బారికేడ్లను వితరణగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మిగనూరు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 15 భారీ బారికేడ్లను రూరల్ పోలీస్ స్టేషన్ పరిధికి 5 భారికేడ్లను వితరణగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణకు బారికేడ్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు .ఈ బార్కెట్ల వల్ల ట్రాఫిక్ నియంత్రణ రోడ్డు ప్రమాదాలు నివారణకు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు రఘునాథ్, శివప్రసాద్, భారతి సిమెంట్ కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం

### జాతీయ టిడిపి అధ్యక్షుడు సీఎంచంద్రబాబు నాయుడు



**కడప చీఫ్ బ్యూరో మే 28 పల్లె వెలుగు** రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం రాయలసీమకు పెద్ద ఎత్తున పరిశ్రమలు రావాలి

10 రోజుల్లో కడప స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభం

3 వేల మందికి ఉపాధి లభిస్తుందని చంద్రబాబు తెలిపారు

లేపాక్షి ఏరోస్పేస్ ఇండస్ట్రీస్‌కు అనువైన ప్రాంతం

ఇదే విషయమై కేంద్రంతో చర్చించామన్నారు

బెంగళూరులో ఉండే హెచ్ ఏ ఎల్ ను అనంతపురానికి తరలించాలని..

కేంద్రాన్ని కోరుతున్నట్టు కర్నాటక నేతలు అంటున్నారు

నేనెప్పుడూ అలాంటి పనులు చెయ్యనని చంద్రబాబు నాయుడు తెలిపారు.

ఇతర రాష్ట్రాల్లోని ప్రాజెక్టులను..

తరలించుకుపోవాలని నేను అనుకోను అన్నారు.

గండికోటను టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం

100 అడుగుల శ్రీకృష?దేవరాయల విగ్రహం పెడతామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. నదుల అనుసంధానముతో తెలంగాణ కూడా లాభమే అన్నారు. బి ఆర్ఎస్ చేస్తున్న ప్రచారంలో నిజం లేదన్నారు. నదీ జలాల వినియోగంలో ఏపీ చివరి రాష్ట్రం కాలేశ్వరం ప్రాజెక్టుకు నేను ఎప్పుడూ అడ్డు చెప్ప లేదన్నారు ఏపీ తెలంగాణ నాకు రెండు కళ్ళు హైదరాబాదును అభివృద్ధి చేసింది నేనే అని చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీలోని ప్రతి ఎకరాకు నీరు ఇవ్వడమే నా లక్ష్యమని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.

# ఘనంగా జనసేన నేత ఇరిగెల రాంపుల్లారెడ్డి జన్మదిన వేడుకలు




**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 28 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం స్థానిక జనసేన కార్యాలయం లో కార్యకర్తలు అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన తాలూకా అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మా సోదరుడు ఇరిగెల రాంపుల్లారెడ్డి కొత్తగా రాజకీయాల్లో కి వస్తున్న నేటి తరం యువతకు ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాబు హుసేన్, నాగేంద్ర, అభిమానులు, జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్డిటి (ఎఫ్సిఆర్ఎ)వెంటనే పునరుద్ధరించాలి:

### వైకాపా నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పర్లపల్లి శివన్న డిమాండ్




**అమరాపురం పల్లె వెలుగు మే 28:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో నిరుపేదలకు అండగా ఉంటూ కూడు, గూడు, గుడ్డ ను అందిస్తూ ముందుకు సాగుతున్న ఆర్డిటి సంస్థ ఫారిన్ కాంట్రిబ్యూషన్ యాక్ట్ (ఎఫ్ సి ఆర్ ఏ) అనుమతులు వెంటనే పునరుద్ధరించాలని మడకశిర నియోజకవర్గ వైకాపా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న డిమాండ్ చేశారు. ఆర్డిటి సంస్థకు (ఎఫ్ సి ఆర్ ఏ) అనుమతులు లేకుండా చేయడం వలన మా మండలంలోని 32 గ్రామంలోని కొన్ని లక్షలమంది బడుగు బలహీన వారు అభివృద్ధికి సంక్షేమానికి నోచుకోకుండా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో నిరుపేద కుటుంబీకుల విద్యార్థులు 500 మార్కు దాటి ఉన్న వారు ఉన్నత విద్యను అభ్యసించుటకు దిక్కుతోచని స్థితిలో ప్రైవేటు విద్యాసంస్థలకు పోయి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంగతి కళ్ళేదుట కనిపిస్తున్నదని ఏదిఏమైనాప్పటికీ పేదల అభివృద్ధికి పాటుపడిన ఆడిటింగ్ కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ఈ విషయంపై త్వరతగిన కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి (ఎఫ్ సి ఆర్ ఏ) అనుమతులు ఇవ్వవలసిన విధంగా ఒత్తిడి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

# నర్సాపురం, ముత్తలూరు గ్రామాలలో ఎంపీడీవో భాగ్యలక్ష్మి ఆకస్మిక తనిఖీలు

**రుద్రవరం ప్రతినిధి మే 28 (పల్లె వెలుగు ):** బుధవారం ఎంపీడీవో భాగ్యలక్ష్మి రుద్రవరం మండలం నర్సాపురం మరియు ముత్తలూరు గ్రామాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామాలలో శానిటేషన్ పరిస్థితులను పరిశీలించి తగిన సూచనలు అందించారు. అలాగే, యోగా రిజిస్ట్రేషన్, వివిధ ప్రభుత్వ పథకాలపై సర్వేలు మరియు సంబంధిత రికార్డుల పరిశీలన నిర్వహించారు. అన్ని కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించి, సిబ్బందికి అవసరమైన మార్గదర్శకాలు ఇచ్చారు.



# శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



శ్రీశైలం మే 28 ( పల్లె వెలుగు )లోక కల్యాణం కోసం దేవస్థానం (28.05.2025) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర?మిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

# ముస్లిం అధికారిపై నేత అనుచిత వ్యాఖ్యలు



బెంగుళూరు మే 28 పల్లె వెలుగు ప్రతినిధి కేసు నమోదు చేసిన కరా?టక పోలీసులు బెంగళూరు కరా?టకలోని కలబురగి జిల్లా డిప్యూటీ కమిషనర్, జిల్లా మెజిస్ట్రేట్ ఫౌజియా తరనమ్‌పై బిజెపి నాయకుడు, ఎమ్మెల్సీ ఎన్.రవికుమార్ నోరు పారేసుకున్నారు. శాసనమండలిలో ప్రతిపక్షాల చీఫ్ విప్‌గా కూడా వ్యవహరిస్తున్న రవికుమార్ ఆ ముస్లిం అధికారిని ఉద్దేశించి 'ఆమె పాకిస్తాన్ నుండి వచ్చి ఉండవచ్చు' అంటూ అనుచిత వ్యాఖ్య చేశారు. ఈ నేపథ్యంలో రవికుమార్‌పై కలబురగిలో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బిజెపి నేత వ్యాఖ్యలను కర్నాటక ఐఏఎస్ అధికారుల సంఘం తీవ్రంగా ఖండించింది. 'ఐఎఎస్ అధికారి ఫౌజియా తరనమ్ ప్రజలకు, రాష్ట్రానికి ఎన్నో సేవలు అందిస్తున్నారు. ఆమెపై రవికుమార్ చేసిన వ్యాఖ్యలు నిరాధారమైనవి. అవి న్యాయసమ్మతం కావు. ఇలాంటి వ్యాఖ్యలు ఐఎఎస్ అధికారుల మనోస్థైర్యాన్ని దెబ్బతీస్తాయి. వారికి మానసిక ఆందోళన కలిగిస్తాయి. ఈ వ్యాఖ్యలు చేయడమంటే విధి నిర్వహణలో ఉన్న అధికారులను వేధించడమే అవుతుంది' అని ఆ సంఘం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేసింది. బాధ్యతారాహిత్యమైన, అంగీకారయోగ్యం కాని వ్యాఖ్యలు చేసినందుకు రవికుమార్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని అధికారుల సంఘం డిమాండ్ చేసింది. జిల్లా మెజిస్ట్రేట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న అధికారిపై ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేసినందుకు ఆయనపై కేసు నమోదు చేయాలని పట్టుపట్టింది. ఈ వివాదంపై తరునమ్ ఇంకా స్పందించలేదు. ఎన్నికల నిర్వహణలో అత్యుత్తమ పనితీరు కనబరచినందుకు ఆమెకు గతంలో అవార్డు కూడా వచ్చింది. మధ్యప్రదేశ్ మంత్రి విజరు షా ఇటీవలే ఆపరేషన్ సిందూర్‌లో భాగస్వామి అయిన కల్నల్ సోఫియా ఖురేషీపై అభ్యంతరకర మైన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఆమెను ఉగ్రవాదుల సోదరిగా ఆయన అభివరి?ంచారు. దీనిపై మండిపడిన సుప్రీంకోర్టు ఆయన క్షమాపణలను తోసిపుచ్చింది. అయినప్పటికీ మధ్యప్రదేశ్‌లోని బిజెపి ప్రభుత్వం ఆయనపై ఎలాంటి చర్య తీసుకోలేదు.

# చిన్నారులను దీవించిన ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య

మహబూబాద్ రూరల్( పల్లె వెలుగు) మే 28

కురవి (మహబూబాద్ జిల్లా): మండలంలోని అయ్యగారిపల్లి కందికొండ శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గంట హరీష్- మమతల ముద్దుల కూతురు చిరంజీవ నిహారిక నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ మరియు కుమారుడు చిరంజీవి భార్గవ్ దోతికట్టు కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ఆదినారాయణ, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, కురవి మండల అధ్యక్షులు మహేందర్ యాదవ్, నర్సింగ్ నరేష్, బుర్ర అయిలయ్య, మానుకోట జిల్లా నాయకులు తదితరులు పాల్గొని చిన్నారులను దీవించారు.

**కురవి వీరన్న దేవస్థానంలో ప్రత్యేక పూజలు** ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్ ప్రఖ్యాత ప్రసిద్ధ కురవి వీరన్న దేవస్థానాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్ హెచ్ ఆర్ సి. కురవి మండల అధ్యక్షులు తాడబోయిన మహేందర్ యాదవ్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో



రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# నిలబడి నీళ్లు తాగే వారికి మోకాళ్ళ నొప్పులు వస్తాయి.

మంత్రాలయం మే28 పల్లె వెలుగు ప్రతినిధి) నిలబడి నీళ్లు తాగే వారి మోకాలు నొప్పిని ప్రపంచంలో ఏవైద్యుడు బాగు చేయలేడు. కాబట్టి కూర్చొని నీళ్లు తాగండి. వేగంగా తిరిగే ఫ్యాను గాలి కింద లేదా ఏసీలో పడుకుంటే శరీరం పెరిగి లావైపోతారు. అధిక బరువు వలన రక్తపోటు చక్కెర వ్యాధి వస్తాయి. 70 శాతం నొప్పులకు ఒక గ్లాసు వేడి నీళ్లు చేసే మేలు నొప్పి తగ్గించే మాత్రలు ఏవి కూడా అంతగా పని చేయు. ఒక గ్లాసు నులివెచ్చని నీళ్లు తాగి చూడండి. కుక్కర్లో పప్పు మెదుగు తుంది, ఉడకదు. అందుకే గ్యాస్ మరియు ఎసిడిటీ వస్తుంది. ఆధునిక సదుపాయాలన్నీ శరీరానికి ప్రాణాంతకంగా మారుతూ ఉన్నాయి. అల్యూమినియం పాత్రలు ప్రయోగం బ్రిటిష్ వాళ్ళు భారతీయ దేశభక్తులైన ఖైదీలను అనారోగ్యం పాలు చేయడానికి వాడేవారు. కొబ్బరినీళ్లు ఉదయం 11:00 గంటల లోపు త్రాగితే అమృతం వలె పనిచేస్తాయి. పక్షవాతం వచ్చిన వెంటనే రోగి ముక్కులో ఆవు నెయ్యి వేస్తే కొంత ఉపశమనం కలుగు తుంది. వారానికి కనీసం నాలుగు సార్లు ఒక అరగంట చొప్పున నడక అలవాటు చేసుకోవాలి. ప్రతిరోజు కనీసం మూడు లీటర్ల నీళ్లు తాగాలి. రోజుకి కనీసం ఆరు గంటలు తగ్గకుండా నిద్రపోవాలి. ప్రతి సమస్యకి ఏదో ఒక పరిష్కారం దొరుకుతుంది కానీ మనం తొందరపడకూడదు. అతిగా ఆవేశపడి అనర్థాన్ని అనారోగ్యాన్ని కొన్ని తెలుసుకుంటాం. ఆహారంలో ఉప్పు కారం తగ్గించాలి.

బరువు పెరుగుతుందని ఆహారాన్ని మందుల వలె తింటే భవిష్యత్తులో మందుల్ని ఆహారంగా తీసుకోవాల్సి వస్తుంది. ముఖ్యంగా యువతులు గమనించాలి. సామాజిక మాధ్యమాలలో తక్కువ సమయం కేటాయించాలి. ప్రస్తుతం ఇదొక గొప్ప వ్యసనంగా మారింది పిల్లలకు పెద్దలకు. ఇది ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించిన గొప్ప వ్యాపకం మరియు శాపం. అతిగా ఆశపడే స్వభావము వ్యసనం స్వార్థం. వీటి నుంచి ఎంత దూరంగా ఉంటే మనం అంత ఆరోగ్యంగా ఉంటాం. నాలాగా సలహాలు చెప్పేవాడు కోట్ల మంది ఉన్నారు కానీ పాటించటం చాలా కష్టం.

# అత్తింటి ఆరళ్ళకు మహిళబలి

మంత్రాలయం మే28 పల్లె వెలుగు (ప్రతినిధి) సమాజంలో మనుషులు ఎంత చదువుకున్నా. ఎంతో ఉన్నత ఉద్యోగం చేస్తున్నా వారి బుద్ధులు మాత్రం రాతియుగం కాలాన్ని దాటి రాలేదని అనిపిస్తున్నది ఈఘటన చూస్తే. భార్య డాక్టర్ కోర్సు చదువుకుంది. భర్త ఉన్నత విద్యావంతుడే. అయినప్పటికీ ఆమె మాత్రం అత్తింటి ఆరళ్లకు బలైపోయింది. అదీ కూడా కిరాతకంగా వృద్ధులైన అత్త, మామ చేతుల్లో ఇంతకీ ఆమె చేసిన తప్పేమిటో తెలుసా? పిల్లల్ని కనకపోవడమే. అయితే ఇలా కనకపోవడానికి తమ కొడుకులో లోపం ఉండవచ్చు కదా అని ఆ తల్లిదండ్రులు ఆలోచించలేదు. పిల్లలు కలగకపోవడానికి నెపం కోడలిదేనని ఏకగ్రీవంగా తీర్మానించేసుకుని ఆమెను కిరాతకంగా సినిమా ఫక్కీలో హత్య చేశారు. ఇక అసలు ఘటనలోకి వెళ్దాం. కరా?టకలోని బెళగావి జిల్లాలో 34 ఏళ్ల రేణుక సంతోష్ హొనకాండేను ఆమె అత్తమామలు మే 24న దారుణంగా హత్య చేశారు.

అత్త జయంతి హొనకాండే, మామ కమన్నా హొనకాండేలు కోడలిపని బైకుపై తమ వెంట సమీపంలోని మాల్బడి గ్రామానికి తీసుకెళ్లారు. తొలుత వారు బైకుపై నుంచి రేణుకను కిందకు తోసేసారు. ఆమె కింద పడగా, తలపై రాయితో కొట్టారు. చీరతో గొంతు నులిమారు. అంతటితో ఆగలేదు ఆవృద్ధ దంపతులు. బైకు వెనుక చక్రానికి రేణుక చీరతో కట్టి, సుమారు 120 అడుగుల వరకు ఆమెను లాక్కెళ్లారు. దీన్ని రోడ్డు ప్రమాదంలా చిత్రీకరించడానికి ప్రయత్నించారు. పోలీసులు కూడా తొలుత దానిని రోడ్డు ప్రమాదంగానే భావించారు. తర్వాత అది ప్రమాదం కాదు.. హత్య అని నిర్ధారించారు. ఈకేసులో భర్త ప్రమేయాన్ని పోలీసులు ఆరా తీస్తున్నారు. అతగాడి ప్రమేయం లేకుండా ఇది జరగదని గట్టిగా అనుమానిస్తున్నారు. ఎందుకంటే భార్య ఉండగానే అతగాడు ఇంకో అమ్మాయిని పెండ్లి చేసుకున్నాడు. పైగా రేణుకను అదనంగా రు 5లక్షలు కట్నం తెమ్మని డిమాండ్ చేయడంలో ఆమె తల్లిదండ్రులు అతడికి రూ.50 వేలు కూడా ఇచ్చారు. ప్రస్తుతం ఈకేసులో రేణుక భర్త, అత్తమామల్ని పోలీసులు అరెస్ట్ చేశారు. మీకోడలిని ఎందుకు చంపారు? అని ప్రశ్నించగా పిల్లలు లేక పోవడంతో కోడలిని హత్య చేసినట్లు ఒప్పుకున్నారని ఎస్పీ వెల్లడించారు. ఇంత దారుణానికి దిగిన రేణుక అత్తామామల వయసు ఎంతో తెలుసా? 62, 64 ఏళ్లు. వరకట్న వేధింపుల కేసులు పెరుగుతున్నాయి. కానీ, శిక్షల రేటు మాత్రం 3 శాతం కంటే తక్కువే ఉంటున్నది. ఇలాంటి వారిని ఏం చేయాలంటారు?

## 99 మంది చిన్నారులపై అత్యాచారాలు... ఫ్రాన్స్ వైద్యుడికి 20 ఏళ్ల జైలు శిక్ష

ఫ్రాన్స్‌లో వైద్య వృత్తికే తలవంపులు తెచ్చిన దారుణ ఘటన ఇది. వైద్యుడి ముసుగులో ఓ కామాంధుడు దాదాపు రెండున్నర దశాబ్దాల పాటు సాగించిన అరాచకాలు ఆలస్యంగా వెలుగుచూశాయి. వందలాది మంది చిన్నారులు అతడి బాధితులు కావడం గమనార్హం. వారిపై లైంగిక దాడులకు పాల్పడిన 74 ఏళ్ల మాజీ సర్జన్ జోయెల్ లె స్కార్నెక్‌కు స్థానిక న్యాయస్థానం 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. తన నేరాలన్నింటినీ అంగీకరించిన ఈ దుర్మార్గుడు, ఇప్పటికే మరో కేసులో 15 ఏళ్ల జైలు శిక్ష అనుభవిస్తున్నాడు. 1989 నుంచి 2014 మధ్య కాలంలో లె స్కార్నెక్ ఈ ఘోరాలకు పాల్పడినట్లు తేలింది. తన పైశాచిక కృత్యాలన్నింటినీ ఓ డైరీలో వివరంగా రాసుకోవడమే కాకుండా, బాధితుల పేర్లను కూడా నమోదు చేయడం విచారణలో కీలక సాక్ష్యంగా మారింది. 2017లో ఓ పొరుగింటి ఆరేళ్ల బాలికపై అసభ్యంగా ప్రవర్తించాడన్న ఫిర్యాదుతో ఈ పాపాల పుట్ట పగిలింది. అధికారులు జరిపిన సోదాల్లో లక్షలాది అసభ్యకర ఫోటోలు, వీడియోలు, నేరాల చిట్టా ఉన్న నోట్‌బుక్స్ లభించాయి. సుమారు 299 మంది బాధితులను గుర్తించగా, వారిలో 158 మంది బాలురు, 141 మంది బాలికలు ఉన్నారు. వైద్యం పేరుతో చిన్నారులను ఒంటరిగా ఉన్నప్పుడు లేదా వైద్యం తర్వాత స్పృహలో లేనప్పుడు లక్ష్యంగా చేసుకునేవాడని తేలింది. విచారణ సమయంలో లె స్కార్నెక్ ఎలాంటి పశ్చాత్తాపం లేకుండా, నిర్వికారంగా కనిపించడం గమనార్హం. "నేను వారిని వ్యక్తులుగా చూడలేదు. వారు నా లైంగిక వాంఛలకు (ఫాంటసీలకు) లక్ష్యాలు మాత్రమే" అని కోర్టుకు చెప్పడం అతని వికృత మనస్తత్వానికి అద్దం పడుతుంది. తన మనవరాలిపై, ఐదేళ్ల మేనకోడలిపై కూడా అత్యాచారం చేసినట్లు ఈ నీచుడు అంగీకరించాడు. ఈ కేసు ఫ్రాన్స్ అధికార యంత్రాంగం వైఫల్యాన్ని కూడా ఎత్తిచూపింది. 2005లోనే చైల్డ్ పోర్నోగ్రఫీ కేసులో దోషిగా తేలినప్పటికీ, లె స్కార్నెక్ వైద్య వృత్తిని కొనసాగించడంపై ప్రాసిక్యూటర్ స్టెఫాన్ కెల్లెన్‌బెర్గర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆళ్లగడ్డ నియోజకవర్గం అభివృద్ధిపై(విజన్ డెవలప్మెంట్ ప్లాన్)



ఆళ్లగడ్డ ప్రతినిధి మే 28 పల్లె వెలుగు నంద్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి విశ్వనాథ్ బుధవారం సమీక్ష నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల తహసిల్దారులు, ఎంపీడీవోలు , మండల స్థాయి అధికారులు, పంచాయతీ సెక్రటరీలో, వీఆర్వోలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో విశ్వనాథ్ మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని ఆరు మండలాలలో ఉన్న సమస్యలు అభివృద్ధి గురించి కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం ఒక ప్రత్యేక విజన్ తో ముందుకు వెళుతున్నదని తెలిపారు. ఈ సమావేశంలో ఆళ్లగడ్డ ఎంపీడీవో మహబూబ్ ఖాన్, తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



శ్రీశైలం మే 28 ( పల్లె వెలుగు ) శ్రీశైలం మండలం సుండిపెంట గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఉండవల్లి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సుండిపెంట బస్టాండ్ సర్కిల్లో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం, పూలమాలలు వేసి నివాళులర్పించారు. "జోహార్ ఎన్టీఆర్" నినాదంతో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. తన ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందని శ్రీనివాసరెడ్డి. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ హంపి విద్యారణ్య పీఠాధిపతుల ఆశీస్సులు అందుకున్న మాజీ ఎమ్మెల్యే గంగుల నాని, ఎస్వి జగన్మోహన్ రెడ్డి భూమా కిషోర్ రెడ్డి



ఆళ్లగడ్డ ప్రతినిధి మే 28 పల్లె వెలుగు ఆళ్లగడ్డ మండలంలోని చిన్న కందుకూరు గ్రామంలో వెలసిన శ్రీ కాలభైరవ స్వామి కి పునః ప్రాణప్రతిష్ట మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్తర కార్యక్రమానికి హంపి పీఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతి స్వామి స్వయంగా పాల్గొని చతుర్వేద మంత్రయాగ సహిత సహితంగా శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు హోమము పూర?హుతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి విజయ మిల్క్ డైరీ చైర్మన్ ఎస్ వి జగన్మోహన్ రెడ్డి, వైకాపా సీనియర్ నాయకుడు భూమా కిషోర్ రెడ్డి, ఆళ్లగడ్డ వ్యవసాయమ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, మాజీ పుట్లాలమ్మ రామతీర్థ క్షేత్ర చైర్మన్ అంబటి మహేశ్వర్ రెడ్డి, గంగుల రామిరెడ్డి,,సింగం వెంకటేశ్వర్ రెడ్డి,నాగిరెడ్డి పల్లె శంకర్ రెడ్డి, న్యాయవాది అశ్వర్థ రెడ్డి,నాసారీ వెంకటేశ్వర్లు, వైకాపా నాయకులు తదితరులు భైరవ స్వామి ఆలయ జీర్ణోద్ధారణ పుష్కర కుంభాభిషేకం మహోత్సవం" కార్యక్రమంలో పాల్గొని "శ్రీ శ్రీ హంపి విద్యారణ్య పీఠాధిపతుల" యొక్క దివ్యాశీస్సులు పొందారు. భైరవ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు వారికి అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంగుల నాని మాట్లాడుతూ శ్రీ శ్రీ హంపి విద్యారణ్య పీఠాధిపతుల స్వామివారిని దర్శించుకోవడం వారి ఆశీస్సులు పొందడం ఆనందంగా ఉందన్నారు

# గడివేముల తాసిల్దార్ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు..



పల్లె వెలుగు గడివేముల నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలం తాసిల్దార్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ కార్యాలయంలో నిర్వహించాలని విడుదల జీవో చేసిన సందర్భంగా 102వ జయంతి వేడుకలను గడివేముల తాసిల్దార్ వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు..

# 5 సబ్జెక్టుల్లో 100కు 90కి పైగా మార్కులు.. సోషల్ ఫెయిల్.. రేవాల్యుయేషన్ లో మాత్రం



బాపట్ల మే 28 పల్లె వెలుగు ప్రతినిధి బాపట్ల జిల్లా కొల్లూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదివిన తేజస్విని అనే విద్యార్థిని పదో తరగతి ఫలితాల్లో ఆశ్చర్యకర పరిణామాన్ని ఎదుర్కొంది. ఐదు సబ్జెక్టుల్లో 90కి పైగా మార్కులు సాధించిన ఆమె, సోషల్లో ఫెయిల్ అయినట్లు ఫలితాలు వచ్చాయి. అన్నింటిలో 90 కి పైగా మార్కులు వచ్చి సోషల్ లో కేవలం 23 మార్కులతో ఫెయిల్ కావడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందారు. టీచర్స్ సహా అందరూ రివాల్యుయేషన్కు అప్లై చేయాలని సూచించారు. దీంతో పునఃమూల్యాంకనంకు అప్లై చేసింది ఆ విద్యార్థిని. రివాల్యుయేషన్లో ఆ విద్యార్థిని ప్రతిభ వెలుగులోకి వచ్చింది. ఆమెకు అదే సోషల్ సబ్జెక్టులో 96 మార్కులు లభించాయి. ఫలితంగా ఆమె మొత్తం మార్కులు 575కి చేరాయి.

**ట్రిపుల్ ఐటీకి చేజారిన అవకాశం** అధికారుల నిర్లక్ష్యంతో మొదట ఫెయిల్ మార్కులు వేయడం, ఆ తర్వాత మళ్లీ రివాల్యుయేషన్లో 96 మార్కులు వచ్చాయి. ఈలోగా ట్రిపుల్ ఐటీకి దరఖాస్తు చేసుకునే గడువు ముగిసిపోయిందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్కులతో ఆమెకు సీటు వచ్చే అవకాశం ఉందని భావించి, దరఖాస్తు చేసుకునే ప్రత్యేక అవకాశం ఇవ్వాలంటూ ఉపాధ్యాయులు.. అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.

**తండ్రి కూలీ ఎమ**తేజస్వినిని తండ్రి కూలి. తమ బిడ్డ భవిష్యత్ బాగుండాలని కష్టాలకోర్చి.. తినీతినక ఆమెను చదివిస్తున్నారు. ఆమెకు ట్రిపుల్ ఐటీలో సీట్ లభిస్తే ఆ కుటుంబానికి కొద్దిగా ఊరట లభిస్తుంది. ఇలాంటి నిజమైన ప్రతిభ గల చదువుల తల్లికి మెరుగైన విద్య లభించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు

# టెన్త్ 560 మార్కులు.. తండ్రి మందలించాడని విద్యార్థిని సూసైడ్



పట్టాభిపురం గుంటూరు జిల్లా మే 28 పల్లె వెలుగు ప్రతినిధి గుంటూరు పట్టాభిపురంలో విషాద ఘటన చోటు చేసుకుంది. టెన్త్ ఫలితాల్లో 560 మార్కులు సాధించిన ఓ విద్యార్థిని తండ్రి మందలించడంతో ఆత్మహత్య చేసుకుంది. కాలేజీలో చేర్పించే క్రమంలో మార్కులు తక్కువ వచ్చాయని సదరు విద్యార్థినిని తండ్రి మందలించాడు. దీంతో మనస్తాపానికి గురైన బాలిక సూసైడ్ చేసుకుంది. ఈ విషయాన్ని తల్లి ఆలస్యంగా గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆరు శాసనాలు తెలుగువారి చరిత్ర తిరగరాయబోతున్నాయ్







**2047 నాటికి తెలుగుజాతిని ప్రపంచంలోనే నెంబర్ వన్ చేయాలన్నదే సంకల్పం**

**రాబోయే 40 ఏళ్లకు రోడ్ మ్యాప్ సిద్ధం చేసుకున్నాం**

**మళ్లీ జన్మంటూ ఉంటే తెలుగు జాతి కోసం ఇదే గడ్డపై పుడతా**

**కార్యకర్తే పార్టీకి అధినేత..సుప్రీం..వారి సంక్షేమం నా బాధ్యత**

**నేరస్థులతో రాజకీయం చేస్తున్నాం..అనుక్షణం అప్రమత్తంగా ఉండాల్సిందే**

**మహిళల జోలికొస్తే ఖబడ్దార్ ...అదే వారికి చివరి రోజవుతుంది**

**మహానాడు 2వ రోజు ఆరు శాసనాలపై ప్రసంగంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు**

**కడప, చీఫ్ బ్యూరో మే 28: పల్లె వెలుగు** ఆరు శాసనాలు తెలుగువారి చరిత్ర తిరగరాయబోతున్నాయని , నా తెలుగు కుటుంబం కోసమే శాసనాలు చేసుకున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. 2047 నాటికి తెలుగుజాతిని ప్రపంచంలోనే నెంబర్ వన్ చేయాలన్నదే సంకల్పం అని,రాబోయే 40 ఏళ్లకు రోడ్ మ్యాప్ సిద్ధం చేసుకున్నామని తెలిపారు. మళ్లీ జన్మంటూ ఉంటే తెలుగు జాతి కోసం ఇదే గడ్డపై పుట్టి రుణం తీర్చుకుంటానన్నారు. కార్యకర్తే పార్టీకి అధినేత, సుప్రీం అని, వారి సంక్షేమం బాధ్యత తనదని అన్నారు.. నేరస్థులతో మనం రాజకీయం చేస్తున్నామని, కనుక అనుక్షణం అప్రమత్తంగా ఉండాల్సిందేనన్నారు. ఎవరైనా మహిళల జోలికొస్తే అదే వారికి చివరిరోజు అవుతుందని స్పష్టం చేశారు. మహానాడు 2వ రోజు ఆరు శాసనాలపై సీఎం చంద్రబాబు ప్రసంగించారు.

**నా తెలుగు కుటుంబం** నందమూరి తారక రామారావు గారు “సమాజమే దేవాలయం..ప్రజలే దేవుళ్లు” అనే నినాదంతో పార్టీ పెట్టారు. ఆ మూల సిద్ధాంతం నుంచి సూర్తితో మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో, పాలనా విధానాల్లో నూతనత్వం కోసం 6 శాసనాలను మహానాడు సభలో చర్చించుకుంటున్నాం. పాత తరం విలువలు...కొత్త తరం ఆలోచనలు,అవసరాలకు కలిపి నా తెలుగు కుటుంబం పేరుతో 6 శాసనాలను ప్రతిపాదించాం. తెలుగు జాతిని ప్రపంచంలో నెంబర్ 1 చేయడానికి రోడ్ మ్యాపే ఈ ఆరు శాసనాలు “నాలెడ్జ్, టెక్నాలజీ, డాటాతో ఎంటర్ ప్రెన్యువర్ షిప్ కలిగిన యువత ప్రపంచ విజయాలను సాధిస్తుందనేది నా నమ్మకం. దీనికి అవసరమైన గ్రౌండ్ ప్రిపేర్ చేస్తాం. నా తెలుగు కుటుంబం నెంబర్ 1 చేస్తా” ఇది నా సంకల్పం..ఇదే నా లక్ష్యం. ఇందులో భాగంగా 6 శాసనాలపై మనం ఈ రోజు కొన్ని విషయాలు మాట్లాడుకుందాం.

**కార్యకర్తే అధినేత** రాజకీయ, పాలనా అంశాల్లో స్టేట్ ఫస్ట్. పార్టీ విషయంలో కార్యకర్తే ఫస్ట్. కార్యకర్తే అధినేత. నాకు మీరే హైకమాండ్. మీరే సుప్రీం. ఇదు నా సిద్ధాంతం. ఒక ప్రాంతీయ పార్టీగా పుట్టిన టీడీపీ లో సభ్యత్వాల సంఖ్య నేడు కోటికి చేరింది. ఇదీ మన బలం. తొలి సారి అసెంబ్లీకి వచ్చిన వాళ్లు మన పార్టీ నుంచి 61( 65 మందికి టిక్కెట్లు) మంది ఉన్నారు. యువతకు అవకాశం ఇచ్చాం. నూతన నాయకత్వాన్ని తెచ్చాం. ఎమ్మెల్యేలుగా, ఎంపిలుగా, మంత్రులుగా కొత్తవాళ్లకు అవకాశం ఇచ్చాం.40 ఏళ్లు మళ్లీ తిరుగులేని శక్తిగా తెలుగువారికి సేవ చేయడానికి కొత్త నాయకత్వాన్ని తెచ్చాం. రామ్మోహన్ నాయుడును కేంద్ర మంత్రి పదవి ఇచ్చాం. మురళీ అనే జర్నలిస్టుకు, వెంటక రాజు అనే విద్యావంతుడికి, అప్పల నాయుడు వంటి కార్యకర్తలకు సీట్లు ఇచ్చి గెలిపించాం. ఈ పార్టీకి నేను ధర్మకర్తను మాత్రమే...ఎన్టీఆర్ ఇచ్చిన వారసత్వాన్ని కాపాడి..మళ్లీ భవిష్యత్ నాయకత్వాన్ని సిద్ధం చేస్తున్నాను. పార్టీ చిరస్థాయిగా ఉండాలి...తెలుగు కుటుంబం నెంబర్ 1 కావాలి. అది జరగాలంటే లోకేష్ ప్రతిపాదించిన 6 శాసనాల్లో కార్యకర్తే అధినేత అనేది చాలా కీలక అంశం. మన పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టడానికి ప్రత్యర్థి పార్టీ అనేక పన్నాగాలు పన్నుతోంది. తెలుగుదేశం ముసుగేసుకుని తప్పులు చేస్తే ముసుగుతొలగిస్తాం. ఏం చేయాలో అది చేస్తాం. వీరయ్య చౌదరి హత్య విషయంలో గాని, పల్నాడు హత్యల విషయంలో గాని ఇవే కుట్రలు బయటపడ్డాయి. వారి కుట్ర పాలిటిక్స్ కు వివేకా హత్య పెద్ద ఉదాహరణ. గుర్తుపెట్టుకోండి. వలస పక్షులు వస్తాయి....పోతాయి...అయితే అవకాశ వాదుల విషయంలో పార్టీ లీడర్లే కాదు.. కార్యకర్తలు కూడా అలెర్టుగా ఉండాలి. ఎన్నికల తరువాత వచ్చే వారిని ప్రోత్సహించవద్దు. మన కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని పార్టీలోకి తీసుకోవద్దు. మహానాడు వేదికగా నాయకులకు ఇదే నా గట్టి సూచన. కూటమిగా ఐక్యంగా ఉందాం. 2029లో ఇప్పటికంటే అదుతేమైన విజయం సాధిద్దాం.

**పేదల సేవలో....సోషల్ రీయింజనీరింగ్:** టీడీపీ ఆవిరాహేనికి ముందు బడుగులు, బలహీన వర్గాల వారు కేవలం ఓటు బ్యాంకు మాత్రమే.కానీ టీడీపీ బడుగులకు ప్రత్యేక గుర్తింపు తెచ్చింది.. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వారి జీవితాల్లో చారిత్రాత్మక మార్పులు తెచ్చింది తెలుగుదేశం మాత్రమే అని నేను బలంగా చెప్పగలను. బడుగు, బలహీన వర్గాలే మన పార్టీలో విధానాలు నిర?యించే స్థాయిలో ఉంటాయి. బడుగులను గడప అవతల పెట్టే అలవాటు మనది కాదు..వారిని గుండెల్లో పెట్టకున్నాం. సమాజంలో దురాచారాన్ని రూపు మాపే రెండు గ్లాసుల విధానాన్ని రద్దు చేసింది టీడీపీనే. జస్టిస్ పున్నయ్య కమిషన్ వేసి అమలు చేశాం. బాలయోగి గారిని లోక్ సభకు తొలి దళిత స్పీకర్ గా, ప్రతిభా భారతి గారిని స్పీకర్ గా చేశాం. ఎర్రన్నాయుడు, ప్రతిభా భారతి, యనమల, కళా, కేఈ, అయ్యన్న పాత్రడు, కాలువ, నక్కా ఆనంద్ బాబు వంటి నేతలు బుడుగు, బలహీన వర్గాల నుంచి ఉన్నత స్థాయికి వెళ్లారు. బడుగుల్లోనూ సామాజిక న్యాయం కోసం ఎస్సీ వర్గీకరణపై మాట నిలబెట్టుకున్నాం. అట్టడుగు వర్గాలకు న్యాయం చేసేందుకే నేడు సోషల్ రీయింజనీరింగ్ ప్రతిపాదిస్తున్నాం. కులగణన ద్వారానే ఇది సాధ్యం. కేంద్రం కూడా క్యాస్ట్ సెన్సెస్ చేపట్టాలని నిర?యించింది. ఈ సందరరేగా ప్రధాని మోదీ గారికి మహానాడు వేదికగా ధన్యవాదాలు తెలుపుతున్నా. కుల గణన డాటాతో దామాషా ప్రకారం ఆయా వర్గాలను రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా పైకి తెచ్చే వీలుంటుంది. పీ4 వంటి విధానాలతో అట్టడుగువర్గాలను ఆదుకుంటున్నాం. పేదల పట్ల ఇది వరం. మన దేశానికి జనాభా భారం కాదు...మనకు జనాభానే అతిపెద్ద ఆస్తి. దీన్ని సద్వినియోగం చేసుకోవాలి. అందుకే జనాభా నియంత్రణ కాదు...జనాభా సమతుల్యత కు పాలసీలు తెస్తున్నాం.

**స్త్రీ శక్తి:** స్త్రీ శక్తి గేమ్ ఛేంజర్. ఆడబిడ్డలను గుర్తించి గౌరవించింది ఎన్టీఆర్. వారికి సాధికారత కల్పించి బలోపేతం చేసింద నేను . ఆకాశంలో సగమైన వారికి అవకాశాల్లో సగ భాగం ఇవ్వాలని అనేక పథకాలు అమలు చేశాం. ఆడబిడ్డ పుడితే భారం అని భావించే రోజుల నుంచి ఆడపిల్ల పుడితే మహలక్ష్మి పుట్టిందనే భావన కల్పించేలా సమాజంలో మార్పులు తెచ్చాం. దీనికి మన విధానాలే కారణం. గత ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదు. గంజాయి, డ్రగ్స్ వంటి అమ్మకాలతో రాష్ట్రంలో మహిళలపై దాడులు, హింస పెరిగాయి.అందుకే ఏడాదిలో కఠిన చర్యలతో పూర్తిగా కంట్రోల్ చేశాం. మహిళలపై అనుచితంగా వ్యాఖ్యలుచేసే వారిని వదిలేది లేదు. రాజకీయ, సోషల్ మీడియా ముసుగులో మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిస్తే వదిలేది లేదు. చాలా కఠిన చర్యలు ఉంటాయి. ఖబడ్దార్ ...నేరస్థులారా. లక్ష మంది డ్వాక్రా మహిళలను ఎంట్రప్రెన్యూర్లుగా తీర్చిదిద్దుతున్నాం. సర్క్యులర్ ఎకానమీలో వేస్ట్ టు వెల్త్ కార్యక్రమం కింద మహిళా గ్రూపులను భాగస్వాములుగా చేస్తాం. ప్రసూతి సెలవులపై పరిమితి ఎత్తివేశాం. మహిళా శిశు ఆరోగ్యానికి బాసటగా ఉంటున్నాం. 2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీలో 22 మందికి సీట్లు ఇస్తే 20 మంది గెలిచారు. ఎక్కువ ఎంపీ సీట్లు మహిళలకే ఇస్తే అవీ గెలుస్తారని నాకు నమ్మకం ఉంది. దీన్నీ ప్రారంభిస్తాం. ఇక్కడే కడప ఎమ్మెల్యే మాధవీ రెడ్డి ఉన్నారు.ఆమెను తక్కువ అంచనా వేశారు....రిజల్ట్ వాళ్లే చూశారు. ఇది మహిళా శక్తి. ఇంకా చెప్పాలంటే తెలుగు మహిళా శక్తి. జూన్ 12న తల్లికి వందనం కింద రూ.15 వేలు చొప్పున ఇస్తాం. ఆగస్ట్ 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. చెప్పిన అన్ని హామీలు అమలు చేస్తాం. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా మగవారితో సమానంగా మహిళలు ఉండాలన్నదే నా సంకల్పం.

**అన్నదాతకు అండగా:** పార్టీ మూల సిద్ధాంతంలోనే రైతు సంక్షేమం అనేది ఉంది. 50 రూపాయలకే హార్సపవర్ విద్యుత్ అందించిన నాటి ఎన్టీఆరే. రైతుకు అవసరమైన సాగునీటి ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చాం. యాంత్రీకరణ, రుణాలు, సబ్సిడీలు, మట్టి పరీక్షల ద్వారా రైతుకు సాయంగా నిలిచాం. ఎన్టీఆర్ హయాంలోనే రాష్ట్రానికి పామాయిల్ సాగును తీసుకొచ్చారు. 30 ఏళ్ల క్రితమే ఇజ్రాయిల్ నుంచి డ్రిప్, తుంపర సేద్య పద్దతులను రాష్ట్రానికి తీసుకొచ్చాం. ఈ రోజు సీమలో డ్రిప్ లేని ప్రాంతం ఉందా?జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఆహార అలవాట్లు మారుతున్నాయి....దీనికి అనుగుణంగా పంటలు మారాలి...సాగు పద్దతులు మారాలి. పంటల సర్టిఫికేషన్, ట్రేసబులిటీ అనేది సాధిస్తే ప్రపంచ స్థాయి మర్కెట్ లో మనమే రారాజు. తెలుగు రైతుకు గుర్తింపు తెచ్చేలా..అగ్రిటెక్ పాలసీని అమలు చేస్తాం. ఉత్తరాంధ్రలో, ఏజెన్సీలో గిరిజన ఉత్పత్తులు, కాఫీ, కోస్తాలో ఆక్వా, రాయలసీమలో హార్టికల్చర్ తో రైతుల జీవితాలు మారుస్తాం. ఉత్తరాంధ్ర ప్రాజెక్టులు, పోలవరం పూర్తిచేస్తాం. సీమలో ప్రతి ఉన్నవి పూర్తిచేయడమే కాదు...పోలవరం బనకచర్ల మొదలు పెట్టి...కొత్తచరిత్రకు నాంది పలుకుతాం. ప్రక ృతి సేద్యంపై భారీ లక్ష్యాలు పెట్టుకున్నాం. వీటిని చేరుకుంటే తిరుగుండదు. జూన్ 12న ప్రతి రైతుకు అన్నదాత పథకం ఏడాదికి రూ.20 వేలు అందించబోతున్నాం.

**యువగళం** యువశక్తి మనబలం. వారికి అవకాశాలు కల్పిస్తే అదుతేలు స ృష్టిస్తారు. దీనికి అనుగుణంగానే యువశక్తికి ప్రాధాన్యమిస్తూ....యువగళం దశ దిశలా మార్మోగేలా చేయాలనేది టీడీపీ సంకల్పం తీసుకుంది. గత ప్రభుత్వం యువత ఉద్యోగాలు అడిగితే..వాళ్లు గంజాయి, డ్రగ్స్ ఇచ్చారు. వాళ్ల జీవితాలను నాశనం చేసి భవిష్యత్ లేకుండా చేశారు. యువత మత్తులో జోగుతూ ఉంటే.. ఉపాధి అడగరు.. ఉద్యోగం అడగరు.. మత్తులో అలా ఉండిపోతారని కుయుక్తితో వ్యవహరించారు గత పాలకులు. యువతను నిర్వీర్యం చేశారు. క్రిమినల్ పాలిటిక్స్ చేసే పార్టీలు యువతను పెడదోవ పట్టిస్తాయి. తమ పార్టీలోని యువతతో, కార్యకర్తలతో ప్రత్యర్థి పార్టీ కార్యాలయాలపై రాళ్లేయించే రౌడీలను తయారు చేశారు. కానీ మనది పాజిటివ్ పాలిటిక్స్ చేసే పార్టీ. దూసుకెళ్లే యువతరానికి మార్గనిర్దేశం చేసి.. వారి ద్వారానే భవిష్యత్తులో మంచి సమాజాన్ని నిర్మించాలనేది నా ఆలోచన. నా కల. నన్ను అక్రమంగా అరెస్ట్ చేసి జైలుకు పంపినప్పుడు.. 70 విదేశాల్లో ర్యాలీలు చేశారు. వీరంతా నేను ప్రారంభించిన ఐటీ ఉద్యమంతో ఫలితాలు పొందిన వాళ్లు. ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటింగ్, డాటా, టెక్నాలజీ...వంటి గ్లోబల్ నాలెడ్జ అందుబాటులో ఉంది. వీటి ద్వారా ఆకాశమే హద్దు. హార్ట్ వర్క్ అవసరం లేదు. స్మార్ట్ వర్క్ చేయవచ్చు. ఆఫ్ లైన్ ఆన్ లైన్ వచ్చింది.....ఫిజికల్ గా లేదా వర్చువల్ గా పనిచేయాలి. థింక్ గ్లోబల్లీ..యాక్ట్ గ్లోబల్లీ. నాలెడ్జ్ ఎకానమీలో ఏపీని గ్లోబల్ సర్వీసెస్ కు హబ్ గా మారుస్తాం. క్రియేటివ్ ఎకానమీకి రెండు సీటీలను ఎంపిక చేస్తే ఒకటి అమరావతి, రెండోది ముంబై. 20 లక్షల మంది యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాం. ఇప్పటికే రూ.4.95 లక్షల కోట్లపెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నాం. మరోవైపు టూరిజాన్ని కూడా అభివ ృద్ధి చేస్తాం. డొమెస్టిక్ పెట్టుబడుల్లో టాప్ లో ఉన్నాం. మెగా డీఎస్సీ ద్వారా టీచర్ ఉద్యోగాలను భర్తీ చేస్తున్నాం.

**ప్రపంచంలో తెలుగుజాతి నెంబర్ వన్ గా నిలవాలి** మరో జన్మ ఉంటే తెలుగువాడిగానే పుడతాను. ఈ ఆరు శాసనాల ద్వారా తెలుగు జాతిని 2047 నాటికి ప్రపంచంలో నెంబర్ 1 చేయాలనే ఏకైక సంకల్పంతో ముందుకెళ్తున్నాం. నాలెడ్జ్, టెక్నాలజీ, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ కలిగిన యువత నా తెలుగు కుటుంబాన్ని నెంబర్ వన్ చేస్తారనే నమ్మకం నాకుంది. ఇది సీబీఎన్ కోర్టు అని ఈ సందరరేగా చెబుతున్నాను. రాబోయే 40 ఏళ్లకు ఒక రోడ్ మ్యాప్ రూపకల్పన చేసుకున్నాం. అలాగే నూతన నాయకత్వాన్ని తీసుకొస్తున్నాం.

**నారా లోకేష్ కు అభినందనలు** ఆరు శాసనాలు ప్రవేశపెట్టిన మంత్రి లోకేష్ గారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. సాధారణంగా జరిగే మహానాడును నూతనంగా ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన శాసనాలు ప్రవేశపెట్టారు. లోకేష్ బాగా చదువుకున్నారు. టెక్నాలజీని ఉపయోగిస్తూ నూతన విధానానికి శ్రీకారం చుట్టారు. మరోవైపు సాధారణ కార్యకర్త పార్టీకి ఎప్పటికీ సుప్రీంగా ఉంటాడని స్పష్టం చేస్తున్నాను. 45 రోజుల్లో కోటి మందికి పైగా సభ్యత్వాలు ఒక్క టీడీపీకే సాధ్యమైంది. తొలిసారిగా 65 మంది అసెంబ్లీకి పోటీ చేసే అవకాశం ఇచ్చాం. 61 మంది గెలిచారు. నూతన నాయకత్వాన్ని తీసుకొచ్చాం.

**పార్టీలో కొత్త తరహా పాలన** టీడీపీలో కొత్త తరహా అడ్మినిస్ట్రేషన్ కు శ్రీకారం చుట్టాం. ఒకప్పుడు గ్రామశాఖ, మండలశాఖ, జిల్లా, రాష్ట్ర శాఖ ఉంటే ఎన్నికల్లో ప్రాధాన్యత ఇవ్వడానికి క్లస్టర్, యూనిట్ , బూత్ స్థాయి తీసుకొచ్చాం. ఎప్పటికప్పుడు ప్రజాభిప్రాయాలు తీసుకుంటున్నాం. కార్యకర్తలు, ప్రజలు ఎవరిని మెచ్చితే అలాంటి నేతలకే పదవులు అప్పగిస్తున్నాం. నేను ఈ మహానాడులో అందరికీ విన్నవించుకునేది ఒకటే. 43 ఏళ్లుగా టీడీపీ జెండా రెపరెపలాడుతోందంటే దానికి కారణం త్యాగాలు చేసిన కార్యకర్తలే . కార్యకర్తల సంక్షేమం కోసం పనిచేస్తాం. పార్టీ మీకు అండగా ఉంటుంది. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా న్యూట్రిఫుల్ యాప్ తెచ్చాం. బ్లడ్ డొనేషన్ క్యాంపులు తెచ్చాం. వాటిని సద్వినియోగం చేసుకోండి. కార్యకర్తలు చనిపోతే రూ. 5 లక్షలు,వారి పిల్లల ఆరోగ్యం, చదువుల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నాం. కార్యకర్తలను ఆర్థికంగా ముందుకు తెచ్చేందుకు వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్ లో మనవారికీ ప్రాధ్యాన్యత ఇచ్చేందుకు ఆలోచిస్తున్నాను.

**క్షేత్రస్థాయిలో సమర్థవంతమైన పనితీరు** ఏ నాయకుడు అయితే ప్రజల్లో నిత్యం పనిచేస్తూ ,ఎప్పుడూ ఎన్నికలు పెట్టినా పార్టీని గెలిపించాలి. రాష్ట్రమంతటా పనిచేస్తున్నా కొన్ని నియోజకవర్గాల్లోనే మెజారిటీ వస్తోందంటే అందుకు అక్కడి నాయకత్వం కారణం. మనం రాష్ట్రాన్ని మార్చాలనుకుంటున్నాం. ప్రజలకు మెచ్చే రాజకీయ పాలన అందించాలి. ఏ కష్టం వచ్చినా ప్రజలకు అండగా, తోడుగా ఉండాలి. కడప గడ్డపై చెబుతున్నాను.

**నేరస్థులతో రాజకీయం చేస్తున్నాం** నేను ఎప్పుడూ జాగ్రత్తగా ఉంటాను. వివేకా హత్య అంశంలో నా లాంటి నాయకుణే? మోసం చేశారు. తెల్లారితే ఒక అసాక్షి పేపర్ , టీవీలో గుండెపోటు అని ప్రచారం చేశారు. అందరితోపాటు నేనూ నమ్మాను. సాయంత్రానికి మలుపులే మలుపులు. ఏమీ జరగనట్టు కథ అల్లారు. రెండో రోజున నారాసుర రక్త చరిత్ర అంటూ నాపై నెపం వేశారు. కరుడు కట్టిన నేరస్థులతో రాజకీయం చేస్తున్నాం. వీరయ్య చౌదరిని పొట్టన పెట్టుకున్నారు. పల్నాడు, సంతనతలపాడులో హత్యల నేపథ్యంలో నాకు అనుమానం వచ్చింది. ఇప్పుడు నేను ఎవర్నీ నమ్మడం లేదు. ప్రతి ఒక్క విషయంపై సందేహం పెట్టుకుని ఆలోచిస్తున్నాను . కొందరు మన దగ్గర ఉండి వారికి కోవర్టులుగా పనిచేస్తూ వారి ప్రోత్సాహంతో హత్యారాజకీయాలు చేస్తున్నారు. మన వేలితో మన కన్ను పొడుస్తున్నారు. ఇది నేరస్థులు చేసే మాయ. మన కార్యకర్తలు కూడా తప్పుడు పనులు చేస్తే ఉపేక్షించను. నేరస్థులు ఖబడ్దార్. కోవర్టులను పంపి మీ అజెండా నెరవేర్చుకోవాలంటే సాధ్యం కాదు...వలస పక్షులు వస్తాయ్ పోతాయ్ . నిజమైన కార్యకర్త నిలిచి ఉంటాడు. కోవర్టుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. కూటమిగా ఐక్యంగా ఉందాం. 2029లో ఇప్పటికంటే అదుతేమైన విజయం సాధిద్దామని సీఎం చంద్రబాబు అన్నారు



## 1984లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఒక కీలక రాజకీయ నిర్ణయం.



**మంత్రాలయం మే28 (పల్లె వెలుగు ప్రతినిధి)** ఎన్టీ రామారావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా మునసబులు గ్రామ అధిపతుల వ్యవస్థలను తొలగించడమైంది. ఇది ఒక సామాజికంగా, రాజకీయంగా, పరిపాలనా ద ృష్టికోణంలో చాలా గంభీరమైన, సాహసో పేతమైన చర్య. మరి నిజంగా ఎన్టీఆర్ గారు ఈ వ్యవస్థలను ఎందుకు తొలగించారు? సామాజిక సమానత్వం లక్ష్యంగా కరణాలు, మునసబులు చాలావరకు ఎన్నో తరాలుగా గ్రామాల్లో అధికారం, ప్రభావం కలిగి ఉండే పదవుల్లో ఉండేవారు. ఈవ్యవస్థలో తక్కువ జాతులకు, పేదలకు, అణగారిన వర్గాలకు ప్రాతినిధ్యం దక్కకుండా ఉండేది. ఎన్టీఆర్ గారు సమానత్వం అనే సిద్ధాంతాన్ని నమ్మేవారు. ఆయన ప్రజలందరికి పాలనలో సమవకాశాలు కల్పించాలనుకున్నారు. ఫ్యూడల్ వ్యవస్థను కూల్చేందుకు కరణం, మునసబు వ్యవస్థలు కొన్ని గ్రామాల్లో ఫ్యూడల్ (సామంతశాహీ) శేషాలుగా మిగిలిపోయాయి. వారు ప్రభుత్వానికి నివేదికలు, పన్నుల సేకరణ మొదలైన పనులు చేసే స్థానిక అధికారుల్లా ఉండేవారు. కానీ వారు ప్రజలపై అధికారం చలాయించేవారు, దానివల్ల స్థానిక ప్రజాస్వామ్యం దెబ్బతినేది. ప్రజాప్రతినిధులకు అధికారం కేంద్రీకరించడానికి. ఎన్టీ రామారావు గ్రామస్థాయి పరిపాలనలో నూతన నాయకత్వానికి అవకాశం ఇవ్వాలనుకున్నారు. పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా ప్రజలే తమ ప్రతినిధులను ఎన్నుకోవాలని, కరణాలు, మునసబుల జమానా ముగించాలని నిశ్చయించారు. తన తెలుగుదేశం పార్టీకి సామాజిక మద్దతు పెంచేందుకు ఎన్టీఆర్ గారు ప్రజలలోకి వచ్చిన హీరో ఆయనకు దళితులు, మధ్య తరగతి ప్రజలు, వెనుకబడిన వర్గాలు అనేకంగా మద్దతిచ్చారు. ఈవ్యవస్థ తొలగింపు ద్వారా ఆవర్గాల్లో ఆయన పైత్తనాన్ని బలపరిచారు. చట్టపరంగా ఏం చేశారు? 1984లో ఎన్టీఆర్ ప్రభుత్వం కరణాల మరియు మునసబుల పదవులను అధికారికంగా రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వీరి అధికారాలు స్థానిక పంచాయతీలకు బదిలీ చేయబడ్డాయి.సారాంశంగా:- ఎన్టీఆర్ గారి నిర?యం రాజకీయంగా, సామాజికంగా, పరిపాలనా ద ృష్టికోణంలో శక్తివంతమైనది. అది ఒక పాత పద్ధతిని కూల్చి, కొత్త ప్రజాస్వామ్య ఆవరణను నిలబెట్టే ప్రయత్నం. పాలకులు నియమించే ప్రజల కన్నా, ప్రజలు ఎన్నుకునే పాలకులు ఉండాలి అన్నది ఎన్టీఆర్ గారి ధ్యేయం.










printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com